ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74803
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★★

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

వరికోత్త స్టాక్ ఇప్పుడేవచ్చింది
* వుల్స్ * పెరిలిన్ * రేయాన్
సూటింగ్స్
* ఆకర్షణీయమైన రంగులు * అందమైన డిజైన్లు
ఒకసారి వచ్చిచూడండి
అక్బర్ బ్రదర్స్
"పెర్సోరియం"
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్, ఫోన్ : 85418
(B.A.P.)

అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి
శంకర్స్ రెయిన్‌బో రీడరు బుక్
మూడవ తరగతి
ప్రభుత్వ నెలబసు ప్రకారముగా తయారు చేయబడినది
పేజీలు 64 బొమ్మలు 20 ధర 0 75
కొండా శంకరయ్య బుక్ సెల్లరు
సికిందరాబాద్ హైదరాబాద్ వరంగల్
(B.A.P.)

సంపుటి:3 సంచిక 251 * సికిందరాబాద్ 15-6-1963 శనివారం * 6 పేజీలు: 7 నయా పైసలు

# "భాషా సామ్రాజ్యవాదం" గురించిన భయాలు నిర్హేతుకం

## మద్రాసుసభలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

మద్రాసు జూన్ 14 (పి టి ఐ.)

**దేశంలో ఏ ఒక్కభాష ఇతర భాషలపై పెత్తనం చలాయిస్తుందన్న భావం లేదా "భాషా సామ్రాజ్య వాద" అన్నది "పూర్తిగా వాస్తవ విరుద్ధమైనదని" ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు**

మద్రాసు కార్పొరేషన్‌లో ఈ రోజు ఉదయం స్వర్గీయ ఎస్. సత్యమూర్తి నిలుపెత్తుకాన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రధాని తమకు స్వాగతం చెబుతూ మద్రాసు మేయర్ వెలిబుచ్చిన ఒక అభిప్రాయాన్ని పురస్కరించుకొని మరొకసారి భాషా సమస్యనుగురించి ప్రస్తావించారు.

తమిళులకు తమభాష గర్వకారణమని అంటూ మేయర్ "భాషా సామ్రాజ్య వాద"స్థాపనకు జరిగే ప్రయత్నాన్నైనా ప్రధాని అణచివేయగలరని తమ దృఢవిశ్వాసమని అన్నారు.

**అన్నిరకాల సామ్రాజ్యవాదానికి వ్యతిరేకత**

తమ ప్రసంగంలో ప్రధాని "భాషా సామ్రాజ్య వాదాన్ని కలుపుకొని అన్నిరకాల సామ్రాజ్య వాదానికి వ్యతిరేకించడంలో తాము మేయర్‌తో పాటే ధ్వనిస్తున్నామని అన్నారు. నిజానికి కొందరు బుద్ధిహీనులు ఆవిధంగా ఆలోచించడం జరిగినప్పటికి ఈ ఆధునికయుగంలో అవి సాధ్యమైన విషయం అలా చేయడం సాధ్యంకాదు. పైగా అలా ఎవరైనా ఆలోచిస్తున్నారనికూడా నేను అనుకోను" అన్నారు. ప్రధాని.

తాము వాడే భాషపై ఎవరికైనా ప్రత్యేకాభిమానం ఉంటుంది. దానికోసం తమ శక్తినంతా వినియోగించడానికే సిద్ధపడతారు. ఇది దురదృష్టకరం దానివల్ల ఇతరులకు పొడిచినట్టవుతుంది. అయినప్పటికీ దేశంలోని ఏ ప్రాంతంలోనే కాని పైపెచ్చు దక్షిణదేశంలో సంస్కృతంతో సమకాలికమైన తమిళ భాష ప్రచారంలో ఉన్నదేశంలో ఈ పద్ధతి ద్వారా ఎవరేకాని తమ భాష ప్రాబల్యాన్ని నిలబెట్ట బూనడం పిలుపడే విషయంకాదని ప్రధాని అన్నారు. తమిళానికి సంపన్నమైన సాహిత్యం

(మిగతా 3వ పేజీలో)

## నగరంలో బిక్షాటనం నివారణ

**వచ్చే అక్టోబర్ 1నుండి అమలు**

హైదరాబాద్, జూన్ 14 (పి.టి.ఐ.)

ఈ సంవత్సరం అక్టోబరు ఒకటవ తేదీనుండి జంటనగరాలలో హైదరాబాదులిక్షాటన నిరోధక చట్టాన్ని అమలు జరపటానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

ఈ చట్టాన్ని చాలా సంవత్సరాల క్రితమే ఆమోదించినప్పటికీ భిక్షుకులకు పునరావాసం కల్పించటంలో ఉన్న కొన్ని ఇబ్బందుల కారణంగా ఇంతవరకు అమలు జరపటం జరగలేదు.

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ నికింద్రాబాదులోని లాలాగుడా ప్రాంతంలో ఒక భిక్షకగృహం నెలకొల్పాలని సంకల్పించింది. ఈ గృహంలో 200 మంది భిక్షుకులకు వసతి ఉంటుంది.

భిక్షాటన నిరోధక చట్టం అమలు ఫలితంగా ఏర్పడిన అదనపు అవసరాలను తట్టుకోగలయటకు ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రెండు భిక్షక గృహాలను కూడా కార్పొరేషన్‌కు అప్పగించటం జరుగుతుంది.

## రేపే బి. ఇ. యం.యస్.సి. ఫలితాలు

హైదరాబాద్, జూన్ 14

1963 సంవత్సరం మార్చి మాసంలో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ బి.యి. మూడవ సంవత్సరం, అయిదవ సంవత్సరం, యం. యస్. సి. కెమిస్ట్రీ ప్రీవియస్, ఫైనల్, యం. యస్. సి అస్ట్రానమి ఫైనల్, యం. ఏ. కన్నడ ప్రీవియస్, ఫైనల్ పరీక్షల ఫలితాలు ఆదివారం జూన్ 16వ తేదీనాటి పత్రికలలో వెలువడతాయి.

## నెహ్రూకుకాశ్మీర్‌లో ఘన స్వాగతానికి సన్నాహాలు

శ్రీనగర్ జూన్ 14 (పి. టి ఐ.)

ప్రధాని శ్రీ నెహ్రూ యినెల 18వ తేదీనాడు యిక్కడికి వచ్చినపుడు జాతీయ సమావేశం కార్యకర్తలు బ్రహ్మాండమైన స్వాగతం యివ్వటానికి సన్నాహం చేస్తున్నారు.

శ్రీ నెహ్రూలకుపూర్వం సన్నాహాలు జరగటం సామాన్య విషయం కాని యీ సంవత్సరం "జనవాయకుని పట్లగల గౌరవప్రేమలను వ్యక్తీకరించాలి. భారతదేశంలో కాశ్మీర్ కుగల సన్నంధాలను భంగపరచ దలచుకున్నవారికి, లోనత్యం దృగ్గోచం కావాలి" అని శ్రీ బక్షి గులాం మొహమ్మద్ జాతీయ సమావేశ కార్యకర్తలతో ప్రసంగిస్తూ అన్నారు.

## సమితిలో ఏటా అగ్రరాజ్యాల శిఖరాగ్ర సమావేశం

**విల్సన్ సూచనకు కృశ్చేవ్ సుముఖత**

మాస్కో, జూన్ 14 (రాయిటర్)

నాలుగు అగ్రరాజ్యాల అధినేతల శిఖరాగ్ర సమావేశం ప్రతి సంవత్సరం ఐక్యరాజ్యసమితిలో జరగాలని బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు హెరాల్డ్ విల్సన్ చేసిన ప్రతిపాదనపట్ల "సానుభూతిని" రష్యా ప్రధాని కృశ్చేవ్ వ్యక్తం చేశారు.

కృశ్చేవ్‌తో రెండవ పర్యాయం సంభాషణలు జరిపిన అనంతరం విల్సన్ విలేఖరుల గోష్ఠిలో ఈ విషయాలు ప్రకటించారు.

పోలెండ్ ప్రధాని గోములాకాతో చర్చలు జరిపేనిమిత్తం విల్సన్ రేపు ఇక్కడినుండి వార్సాకు విమానంలో వెడతారు.

## ఎ.ఐ.సి.సి. ప్రత్యేక సమావేశానికి 50మంది సభ్యుల రిక్విజిషన్

న్యూఢిల్లీ, జూన్ 14 (పి. టి. ఐ)

ఇటీవలి ఉప ఎన్నికలలోకభక్షకు సంభవించిన పరాజయాలను గురించి చర్చించడానికి ఎ ఐ సి సి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షునికోరుతూ కొందరు మంత్రులతో సహా 50 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు లేఖ వ్రాసినట్టు నేడిక్కడ తెలిసినది.

ఎ. ఐ.. సి. సి. నిబంధనలలోని 14-బి (డి) ఆర్టికల్ ననుసరించి యీ రిక్విజిషన్ పంపడం జరిగినది. ఆర్టికల్ 14 బి (డి) ఎ ఐ సి సి వర్కింగ్ కమిటీకోరిన ప్రకారం లేదా 50 మందికి తగ్గకుండా సభ్యులు సంయుక్తంగా రిక్విజిషన్ పంపినపుడల్లా సమావేశంజరుపుతుందని విదితమవుతున్నది.

సంయుక్త రిక్విజిషన్‌లో ఈ సభ్యులు ఇటీవలి ఉపఎన్నికల ఫలితాల ధోరణి, పరిశీలించడానికి, వాటిలో బయటపడిన పార్టీ మౌలిక బలహీనతలను నివారించే చర్యలను సిఫార్సు చేయడానికి గాను వదకొండు మంది సభ్యుల కమిటీని నియమించడానికి ఏఐసిసి సమావేశ మవాలని కోరారు

"ఆకమిటీ తన నివేదికను ఎ ఐ సి సి వచ్చే సమావేశంలో సమర్పించాలని కూడా కోరుతున్నది"

ఈ సంయుక్త రిక్విజిషన్‌పై ఆంధ్రప్రదేశ్ నుండి కాంగ్రెస్ అధ్యక్షుడు తిరిగి రాగానే నిర్ణయం గైకోడం జరుగుతుంది.

**నిబంధనలు**

నిబంధనల ప్రకారం ఈ విధంగా రిక్విజిషన్ చేసినప్పుడు దానిని అందుకొన్న రెండు నెలలలోగా వర్కింగ్ కమిటీ ఎ ఐ సి సి సమావేశాన్ని ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

ఈ రిక్విజిషన్ పంపడంలో ముందుకు వచ్చిన మాజీ ఉపమంత్రి శ్రీ ఎస్.ఎన్. మిశ్రా సభ్యులకు పంపిన ఒక సర్క్యులర్‌లో గత ఇవరల్ ఎన్నికలలో కొన్ని రాష్ట్రాలలో పార్టీ బలం చాలా తగ్గిపోయినదనిఅయినప్పటికీ వ్యవహారాన్ని చక్కదిద్దడానికి ఏమిచేయలేదని, ఇటీవల హోరాహోరీ న్యాయస్థానాలతో కూడా ఎ ఐ. సి. సి కమిటీ చర్యలు గైకొనట్టయితే పరిస్థితి దిగజారి పోగలదని గుర్తించినట్టుకూడా లేదని అన్నారు. "మాకు తోచిన రీతిలో ఇటువంటి అలోచనకర ధోరణులకు ప్రత్యేకించి మనకు వ్యతిరేకంగా ఎటువంటి తయారవున్న కూటములను మనం మరవజాలము "అని అయన వ్రాశారు.

ఈ అభ్యర్థనపై సంతకాలు చేసిన రాష్ట్రమంత్రులలో శ్రీ పి. పి. ఉమర్ కోయా (కేరళ), శ్రీ శైలకుమార్ ముఖర్జీ (బెంగాల్) శ్రీ కె.బి. సహాయ్, శ్రీ ఎమ్.పి.సిన్హా (బీహార్) శ్రీ బనార్సీదాస్ (యు.పి.) శ్రీ ఎస్.కె.వాన్‌ఖేడె (మహారాష్ట్ర) కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శులు శ్రీయుతులు రఘునాథ్‌సింగ్, విభూతిమిశ్రా కూడా సంతకాలు చేసినవారిలో ఉన్నారు. ఈ రిక్విజిషన్‌పై సంతకంచేసిన వారిలో మద్రాసు, ఒరిస్సా రాష్ట్రాలవారు తప్ప తక్కిన అన్ని రాష్ట్రాలవారు ఉన్నారు

విజయవంతంగా వోస్తాక్-5 ప్రయోగం

# భూమి కక్ష్యలోకిమరోసోవియట్ రోదసీయాత్రికుని ప్రవేశం

**"దీర్ఘకాల ప్రయాణ"మని టాస్ అభివర్ణన: నేడో రేపో రష్యన్‌మహిళ అంతరిక్షానికి పయనమయ్యే సూచన**

మాస్కో, జూన్ 14 (రాయిటర్)

ఐదవ రష్యన్ రోదసీ యాత్రికుడు "సుదీర్ఘకాలయానానికై" భూమి కక్ష్యలో ప్రవేశించినట్టు టాస్ ప్రకటించింది.

ఈ రోదసీ యాత్రికుని వయస్సు 28 సంవత్సరాలు లెఫ్టినెంట్ కర్నల్ వాలెరి బైకోవ్‌స్కీ క్షేమంగా కక్ష్యలో ప్రవేశించినట్టు భూమికి వర్తమానం పంపారు.

వోస్తాక్-5 రోదసీ నౌకలోని యంత్ర పరికరాలన్నీ సలక్షణంగా పనిచేస్తున్నట్టు టాస్ వివరించింది.

రోదసీ కర్నల్ బైకోవ్‌స్కీ "దీర్ఘకాలిక యానం" జరపనున్నట్టు టాస్ ప్రకటించింది.

మధ్యాసియా సోవియట్ రిపబ్లిక్ కజక్ స్టాన్‌లోని బైకోనూర్ రోదసీ ప్రయోగకేంద్రంనుండి వోస్తాక్‌ను నేడు ప్రయోగించి ఉండవచ్చు.

మానవ నేపంపై రోదసీయాన ప్రభావాన్ని, దీర్ఘకాల ప్రయాణాలలో పైలటింగ్ పద్ధతులను పరిశీలించడం నేటి ప్రయోగ లక్ష్యమని టాస్ వివరించింది.

అనిచిన్నంగా రోదసీనౌకతో భూమి మీదికి సంబంధాలుంటాయి.

ఈ ప్రయోగ వార్త అధికారికంగా ప్రకటన జరగకముందే మరో రోదసీ ప్రయోగంగురించినవదంతులు మాస్కోలో వినవచ్చాయి. అయితే ఈసారి మహిళని పంపిఉండవచ్చని ఆ వదంతులవల్ల ప్రచారమైనది.

గ్రీనిచ్ కాలమానం ప్రకారం నేడు మధ్యాహ్నం 12గంటలకు ఈ ప్రయోగం జరిగింది.

88 నిముషాల 4 సెకండ్ల కొక పర్యాయము వంతున వోస్తాక్ 5 భూప్రదక్షిణాలు చేస్తున్నట్టు మాస్కో రేడియో పేర్కొన్నది.

అధికార ప్రకటనకు 10 నిముషాల ముందుగా ప్రధాని కృశ్చేవ్ స్వయంగా బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు విల్సన్‌కు ఆయన వెంట వచ్చిన బ్రిటిష్ పత్రికా విలేఖరులకు ప్రయోగవిషయం తెలిపారు

ఒక విలేఖరి ప్రశ్నకు సమాధానం చెబుతూ వోస్తాక్ 5తో రోదసిలోకి వెళ్ళాడని కృశ్చేవ్ అన్నారు.

కృశ్చేవ్ చేతులు తిప్పుతూ అమితానందంతో తాను నేడు రాత్రి రోదసీ యాత్రికునితో ఫోన్ ద్వారా మాట్లాడనున్నట్టు పేర్కొన్నారు.

కృశ్చేవ్‌ను విల్సన్ అభినందించారు. కృశ్చేవ్ అక్కడివారందరితో కరచాలనం చేసారు.

**నేపోమాపో మహిళను రోదసిలోకి పంపే సూచన**

నేపో మాపో రష్యాలో మహిళా రోదసీ యాత్రికు రాలిని అంతరిక్షంలో పంపిడం సంభవమని మాస్కోలో అధికార వర్గాలవారు తెలుపుతున్నారు.

ఈ మహిళ పేరు లూడ్మిలా వయసు 25 సంవత్సరాలు అంతగత్తె అని చెప్పవచ్చు రోదసీయాత్రానికిసంసిద్ధం అమెయెసెంట్రల్ సబీరియా ప్రయోగ కేంద్రంలో ఉన్నట్టు తెలుస్తున్నది.

## అమెరికాకు ఇండియా అమ్ముడుపోయిందట

**రాష్ట్రపతి పర్యటనపై నవచైనా వార్తా సంస్థ వక్రభాష్యం**

పెకింగ్, జూన్ 14 (రాయిటర్)

చైనాకు వ్యతిరేకంగా ఇండియా, అమెరికా ప్రభుత్వాలు కలిసికట్టుగా సాగిస్తున్న కార్యకలాపాలు భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఇటీవలి అమెరికా పర్యటనతో పరాకాష్ఠ నందు కొన్నదని నవచైనా వార్తా సంస్థ నేడు ఆరోపించింది.

అమెరికా విధానాలకు దేశాన్ని కాకట్టు పెట్టి ఆర్థిక సహాయం తెచ్చుకోవడానికి ఇండియా పాలక వర్గం ఈ మధ్య అనేక ప్రతినిధి వర్గాలను పంపినదని రాష్ట్రపతి రాయకారం ఇలాంటి ప్రతినిధివర్గాలలో అత్యున్నత స్థాయికి చెందినదని ఈ వార్తా సంస్థ వ్యాఖ్యానించింది.

రాష్ట్రపతి అమెరికాకు ఇండియా అమ్మకం పత్రంపై సంతకం చేయడంతో తన అమెరికా పర్యటన ముగించారని, ఇండియా ప్రభుత్వాధినేతగా ఆయన ఈ పని పూర్తిచేశారని కూడా ఈ వార్తా సంస్థ ఆరోపించింది.

## ప్రధాని న్యూఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ జూన్ 14 (పి టి ఐ)

దక్షణాదిన మూడురోజులు పర్యటించినఅనంతరం ప్రధానమంత్రి నెహ్రూ నేడు మద్రాసు నుండి విమానంలో ఇక్కడకు తిరిగి వచ్చారు.

## పెకింగ్ పైఖరిపై టిటో సుర్రో చరలు

బెల్గ్రేడ్ జూన్ 14 పి. టి ఐ.

ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్ణో, యుగసావియా అధ్యక్షుడు మార్షల్ టిటో ఉభయదేశాలకు సంబంధించిన సమస్యల పైన అంతరాతియ సమస్యల పైన సమాలోచనలు జరిపారు.

ఉభయదేశాల అధ్యక్షులు బెల్గ్రేడ్ నుండి 25 మైళ్ళ దూరంలో ఉన్న గోర్గాకు డెమ్యూల్ నదిలో ఓడపై గత బుధవారం వాడు ప్రయాణం చేస్తూన్న సందర్భంలో సమాలోచనలు పాల్గొన్నారు. ఆ తరువాత గోర్గాకు చేరుకున్న తరువాత తమ చర్చలను తిరిగికొనసాగించారు

ఈ చర్చల సందర్భంలో యుగస్లావ్ ఉపాధ్యక్షుడు శ్రీ మిజాల్కో టోడొరొవిక్, విదేశాంగ మంత్రి శ్రీ కోచా పాపోవిక్, ఇండోనీషియా డిప్యూటీ ప్రధాన మంత్రి శ్రీ సేనుల్ సాలం బెల్గ్రేడ్‌లో ఇండోనీషియా రాయబారి డాక్టర్ ఆర్. ఏ అస్సాయిన్ కూడా ఉన్నారు:

చర్చల అనంతరం సంయుక్త ప్రకటన ఏదీ జారీ చేయలేదు.

శ్రీ సుకర్ణో ప్రకటన అనధికారికమైనది.

ఇండియా-చైనా సరిహద్దు విషయం పైన కూడా ఉభయ నాయకులు చర్చించినట్టు తెలుస్తున్నది. యుగస్లావియా "రివిజనిజం" పైన దాడిని తీవ్రతరం చేసిన ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీ సైద్ధాంతిక కార్యకలాపాలను గురించి కూడా ఉభయ నాయకులు చర్చించినట్టు తెలుస్తున్నది.

## ప్రజాస్వామిక వ్యవస్థ అనుసరణీయం

ఇండియా పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థనంగీకరించినదని ఈవర్తమాన ప్రభుత్వ వ్యవస్థ విజయవంతమై తీరుతుందని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ తమ ఆశాభావాన్ని ప్రకటించారు.

మదరాస్‌కు కార్పొరేషన్ అవరణలో స్వర్గీయ సత్యమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించిన తరువాత ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు

"ప్రజాస్వామ్యం అనేక రూపాల్లో ప్రచలితమై ఉన్నది. వాటిలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య మొకటి. మంచిలో, చెడులో మంచికనే నా అభిప్రాయం ఈ పద్ధతి వ్యవస్థనే మనం స్వీకరించారు.

పార్లమెంటరీ ప్రజాస్వామిక క్రమశిక్షణను విధులను మనం పాటించినన్నాళ్ళు ఈ వ్యవస్థ మనదేశంలో వేళ్ళు తన్ని కొంటుంది.

ఈ విధులలో చాలా వరకు నిబంధనల రూపంలో అమల్లో ఉన్నప్పటికీ అవి ఎక్కువగా సంప్రదాయసిద్ధంగా రూపొందినవే మెజారిటీలో ఉన్నా, మైనారిటీలో ఉన్నా. ఎవరైనా సరే అందరికీ అభిప్రాయ వ్యక్తీకరణకు అవకాశం లభించడంఆతరవాతనిర్ణయాలకురావడం చేసిన నిర్ణయాలను అంతా పాటించడం జరగాలి.

ప్రజాస్వామ్య మంటే మెజారిటీ పరిపాలన అనే అర్థం కాని పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మెజారిటీ కొన్ని పరిమితులకు లోబడి వ్యవహరిస్తుంది. మైనారిటీ అభిప్రాయాలకు సముచిత గౌరవాన్నిస్తుంది. తుది నిర్ణయం ఒకరకంగా ఉంటుంది.

రాజీమార్గంగా పోవడంజీవితవైచిత్ర్యతనుబట్టి అవసరమవుతోంది. ఇతరులతో, వీళాభిప్రాయం లేనప్పటికి భిన్నాభిప్రాయాల అవగాహన వ్యక్తి జీవితంలో నైనా సక్రమ జీవితంలో నైనా అవసరం.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రధానంగా కావలసింది సహనం. ఓపికతొన్ని సభామర్యాదలను పాటించడం కూడా చాలా అవసరం వాటిని విస్మరిస్తే పార్లమెంటరీ ప్రజాస్వామ్యమైన్నా ఆమాటకొస్తే ఇంకేవిధమైన ప్రభుతమైనా విజయవంతంగా కొనసాగడ, దుస్సాధ్యమై పోతుంది.

అంటే సభామర్యాదలు పాటించ బడవనే భయంతో కాదుసేను మాటలంటున్నది. అభిప్రాయభేదాల మాటెట్లున్నా సామాన్య నైతిక, సుహృద్భావ సూత్రాలను, పార్లమెంటరీ ప్రాజాస్వామ్య ప్రాథమిక సంప్రదాయాలను మొదలంటా సరిగ్గా విధంగా ఒకోసారి అరోపణలు చేయడం జరుగుతూఉంటుంది. అంటే అవిధమైన ప్రవర్తన ఎన్నడో ఒకప్పుడు జరుగుతూ ఉంటుంననుకోండి. అయినా అట్టి ప్రవర్తనవల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికే ముప్పువాటిల్లే ప్రమాదముంది. మెజారిటీ కానీయండి, లేదా మైనారిటీ కానీయండి. ప్రజాస్వామిక సూత్రాల ఉద్దేశాన్ని గుర్తించకుండా ప్రవర్తిస్తే మాత్రం అనలు పునాదులే కదిలి పోయి అనేక అవాంఛనీయమైన పరిణామాలకు దారి తీస్తుంది.

వాస్తవానికి ఏ విధమైన ప్రభుత్వానికైనా ఈ సూత్రం వర్తిస్తుంది. వివిధ అభిప్రాయాలు దృక్పథాల మధ్య సరస్వర అవగాహన అభివృద్ధి చెందినపథంలో ఎటువంటి ప్రభుత్వమైనా ప్రజాబాహుళ్య సహకారంతో సాగడం కష్టమవుతుంది.

స్వర్గీయ సత్యమూర్తి పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థకు పునాదులు నిర్మించిన మహామహులలో ఒకరు. మదరాసు నగరానికి ప్రజ్ఞాత మేయరుగా ఉన్న కాలంలో 1936 సంవత్సరంలో నేను కాంగ్రెస్ అధ్యక్షుని హోదాలో ఆయనతో కలిసి మదరాస్ ప్రెసిడెన్సీలో పర్యటించే మహదవకాశం నాకు లభించింది. స్వర్గీయ సత్యమూర్తి పట్ల నాకు వ్యక్తిగతంగా విశేషమైన అదరభావం ఆనాటికీ ఈనాటికీ కూడా ఉంది. స్వాతంత్ర్య సమరయోధులలో కూడా ఆయన అగ్రగామిగా నడిచారు. తేదీనాడే స్కాట్లెండ్ యార్డ్ కు

## శ్రీగోపాలరెడ్డి రాజీనామా సంకల్పం గురించి ప్రచారమైన వదంతుల ఖండన

విజయవాడ, జూన్ 14 (పి.టి.ఐ.)

అనారోగ్యం కారణంగా కేంద్ర మంత్రివర్గ సభ్యుని బాధ్యతల నుండి తనను తప్పించవలసినదని ప్రధానిని కోరినట్టు ఇటీవల పత్రికలలో వచ్చిన వార్తల పట్ల శ్రీ గోపాలరెడ్డి నేడు ఇక్కడ ఆశ్చర్యం ప్రకటించారు.

నేటి ఉదయం తణుకువెళ్ళే ముందు ఇక్కడ పి.టి.ఐ విలేకరితో మాట్లాడుతూ "ఇది వరకటి కంటె చాలా బాగున్నాను"అని గోపాలరెడ్డి అన్నారు.

ప్రధానిని కానిపిధంగా ఎప్పుడూ కోరనేలేదని ఆయన అన్నారు "ఇటీవలే అస్వస్థుడనైనా పర్యటించి వచ్చాను వాస్తవంగా మరింత ఆరోగ్యంగానే తిరిగి వచ్చాను" అని ఆయన అన్నారు.

## ఆర్. కె. నెహ్రూతో ఆలెన్ సంభాషణలు

న్యూఢిల్లీ, జూన్ 14 (పి. టి. ఐ.)

బ్రిటన్ శాస్త్రీయ హైకమిషనర్ శ్రీ ఎ ఇ. ఆలెన్ భారత విదేశాంగశాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఆర్. కె నెహ్రూ నేడు కలుసుకున్నారు.

కామన్ వెల్త్‌లోని కొన్ని వెనుకబడిన దేశాలకు భారత దేశం సాంకేతిక నిపుణుల్ని పంపే అవకాశాలను గురించినట్టు తెలుస్తున్నది.

## కీలర్ ద్వారా సైనిక రహస్యాలు రాబట్టాలని రష్యన్ల యత్నం

లండన్, జూన్ 14 (రాయిటర్)

నాయకత్వం చేజారిపోకుండా పదిల పరచుకోవాలని ప్రధాని మాక్మిలన్ ఒకవైపు విశ్వప్రయత్నాలు సాగిస్తుండగా ప్రొఫ్యూమో వ్యవహారంలో మరో ప్రధానాంశం నేడు బయలువడ్డది పశ్చిమజర్మనీకి అణ్వాయుధాలు అందే తేదీని ప్రొఫ్యూమో అండతెలుసుకొనితన కు చెప్పవలసిందని సోవియట్ రాయబార కార్యాలయ సైనికాధికారి ఇవనోవ్ తమ ఉభయులకు స్నేహితురాలైన క్రిస్టియన్ కీలర్ కోరినట్టుగా వెల్లడైనది

లండన్ న్యాయవాది మాక్సెల్ విడోస్ ప్రధాని మాక్మిలన్‌కు పంపిన లేఖలో ఈ విషయాన్ని ఆరోపించారు.

ఈ విషయాన్ని గత మార్చి 29వ తేదీనాడు మిస్ కీలర్ తనకు ఫిర్యాదు చేసినట్టు ఎడోస్ తన లేఖలో పేర్కొన్నారు. ఎడోస్ లేఖ నిన్న మాక్మిలన్‌కు అందింది.

హోమ్ మంత్రి బ్రూక్‌ను ప్రొఫ్యూమో ఉదంతంపై దర్యాప్తు జరిపి దేశ భద్రతా సమస్యలు ఉత్పన్నం కాలేదని నివేదించిన లార్డ్ డిలోర్డ్‌ను మాక్మిలన్ రావించి అత్యవసర సమాలోచనలు జరిపారు.

నేడు వెలువడిన ఆరోపణలవల్ల తిరిగి సమగ్ర దర్యాప్తు ఆవశ్యకత ఏర్పడింది.

**ప్రొఫ్యూమో వ్యవహారంలో న్యాయవాది ఆరోపణ**

జూన్ ఎర్ల్‌కాంబే అనే వెస్టిండియన్ తనపై కాల్పులు జరిగిన గత డిసెంబర్ 14వ తేదీనాడు మిస్ కీలర్ తనను పంపప్రదించినట్టు న్యాయవాది విడోస్ ప్రకటించారు.

ఈ కాల్పులు ఉదంతం గూర్చిన సంభాషణలు ముగిసినమీదట తాను ప్రశ్నించగా, ప్రొఫ్యూమోతోను సోవియట్ సైన్యాధికారి ఇవనోవ్‌తోను సంబంధం ఉన్నట్టు కీలర్ ఒప్పుకొన్నదని న్యాయవాది ఎడోస్ వివరించారు.

దీని పర్యవసానాలను ఊహించే "ప్రొఫ్యూమోనుండి రహస్యాలను సేకరించమని ఇవనోవ్ ఎప్పుడైనా నిన్ను అడిగారా? అని కీలర్‌ను ప్రశ్నించినట్టు ఎడోస్ పేర్కొన్నారు.

పశ్చిమ జర్మనీకి అణ్వస్త్రాలను అందజేసే తేదీతెలుసుకోమని ఆయనకోరినట్టు కీలర్ తనకు చెప్పిందని ఎడోస్ అన్నారు.

మరికొన్ని ప్రశ్నలడిగగా "శాసనేమీ రహస్యాలను సేకరించలేదని" కీలర్ సమాధానమిచ్చినట్టు ఆయన పేర్కొన్నారు.

అధికారికంగా మంత్రివర్గ తర్జన భర్జనలను గురించి ఏమీ తెలియడంలేదు. వచ్చే సోమవారం నాడు పార్లమెంటు సచ్చుతెప్పగలగటంపైననే మాక్మిలన్ రాజకీయ భవితవ్యం ఆధారపడిఉన్నది.

ప్రొఫ్యూమో వ్యవహారంలో తన పాత్రలో పరరహితమని కామన్స్‌కు చెప్పేనిమిత్తం తన ప్రసంగానికి మాక్మిలన్ లేవు, ఎట్టుండి తుది మెరుగులు దిద్దుకొంటారు.

విడోస్ ఆరోపణ పూర్తిగా అసత్యమని ఆలర్ నేటి రాత్రి ప్రకటించింది, ఆమె

(మిగతా 8వ పేజీలో)

## డాంగే ప్రకటనపట్ల శ్రీ సంజీవయ్య తీవ్ర అభ్యంతరం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14

**కార్మికులకు సంబంధించినంత మటుకు అత్యవసర పరిస్థితి అమలులో లేనట్లేన. అధికారం వాడు పనిచేసి జాతీయ రక్షణనిధికి విరాళాలివ్వనక్కరలేదని కార్మికులకు ఏ ఐ. టి. యు. సి. ఆదేశించినదట: కమ్యూనిస్ట్ పార్టీ అధ్యక్షుడు శ్రీయస్ ఏ. డాంగే చేసిన ప్రకటనకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీడి సంజీవయ్య నేడు తీవ్ర ఆక్షేపణ తెలియజేశారు.**

ఈ నెల 10వ తేదీన ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మూడవ వార్షిక సభలో ప్రసంగిస్తున్న సందర్భంలో శ్రీ డాంగే పైమాటలన్నారు

శ్రీ సంజీయ్య నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఏకపక్షంగా పోరాట విరమణ ప్రకటన చేసిన చైనా ఇండియాపైన ఏ తుణమైనా తిరిగి దాడి జరిపే ప్రమాదముంది కాబట్టి అత్యవసర పరిస్థితి ఇంకా అమలో ఉందని అందుచేత అత్యవసర పరిస్థితి నిబంధనలను తొలగించాలన్న ప్రతిపాదనతో తాను ఏకీభవించడం లేదని శ్రీ సంజీవయ్య అన్నారు.

జాతీయ రక్షణనిధికి విరాళాలివ్వరాదని కార్మికుల నెవరైనా ప్రోద్బలపరిస్తే ఆ విషయాన్ని చూడడం హోం మంత్రిత్వశాఖ చేయవలసినదని కార్మికులు మాత్రంతట్టించి పని చేసి జాతీ

(మిగతా 8వ పేజీలో)

## రాజీనామాఇవ్వాలని శ్రీ బాసిరెడ్డికి ప్రభుత్వాదేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 14

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పదవికి రాజీనామా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తనను కోరినట్టు శ్రీ బి. బాసిరెడ్డి నేడు ధ్రువపరచారు. అలా కోరడం అకారణం రాజ్యాంగాన్ని రీత్యా పాదికారమైనది కాకపోవడం మూలంగా తాను రాజీనామా ఇవ్వలేదని కూడా తెలిపారు.

నియామకం తేది నుండి తన పదవి

(మిగతా 8వ పేజీలో)

## పంచాంగం

శనివారం

**15-6-1963**

శ్రీ శోభకృతు సంవత్సర జ్యేష్ఠ బహుళ అష్టమి పగలు 1—28 వరకు పూర్వాభాద్ర ఉదయం 8—35 వరకు వర్జ్యం సాయంత్రం 5—38 మొదలు 7 9 వరకు నవమి తిది.

వ్యాపారస్తులకు:— వెండి బంగారాలు తేజి ప్రత్తి నూలు తేజి నూనెలు కొనుటకు మంచిది. పనుపు, పెసలు తేజి.

రైతులకు.— నూతన ప్రారంభములకు మంచిదికాదు

మంచిచెడ్డలు:— గవర్నమెంటులో సంబంధించిన పనులకు, ప్రయాణాలకు, సంఘ కార్యాలకు, డబ్బులావాదేవీలకు, స్థిరాస్తిపరిష్కారాలకు, ఇతరులకు హామీ లుండుటకు మంచిదికాదు. సాయంత్రం రాజీ ప్రయత్నాలకు, కంపెనీషేర్లు కొనుటకు అనుకూలము.

అదృష్టసంఖ్యలు:— 6—8—8.

ఆంధ్రభూమి

శనివారం జూన్ 15-6 3

## అమెరికా నీగోలపై అత్యాచారాలు

అమెరికాలో అలబామా. మిసిసిపీ రాష్ట్రాలలో నీగోలపై దౌర్జన్యకాండలో జాత అధ్యాయం ప్రారంభమైంది మిసిసిపీ రాష్ట్రంలోని జాక్సన్ పట్టణంలో "ఎడ్గార్ ఎవర్స్" అనే నీగో వ్యక్తి "తెల్లవాళ్ళు" ఎవరో వెనుక పాటుగావచ్చి కాల్చి చంపారు. నీగోలు జనాభాలో ఉదేశం చేలరేగి జాత్యహంకార నిరసన సూచనగా ప్రదర్శనలు జరిపితే పోలీసులు జోక్యం చేసుకుని 160మంది నీగోలను అరెస్టు చేశారు! తెల్లవాళ్లను ఏమీ అనలేదు! శాంతిభద్రతలకు భంగం కలుగుతుందనే సాకు మీద అరెస్టు చేశారు.

అలబామాలో పౌరహక్కుల ఉద్యమం మిసిసిపీకన్నా ఎక్కువగా పోకింది. గొడవ తెచ్చిపెట్టింది అలబామా గవర్నర్ జార్జి వాలెస్. అక్కడి యూనివర్శిటీలో ఇద్దరు నీగోవిద్యార్థులకు ప్రవేశం నిరాకరించాడు ఫెడరల్ ప్రభుత్వ అధిపతిగా ప్రెసిడెంట్ కెన్నెడీ కలుగచేసుకోవలసి వచ్చింది! కోరు ఉత్తరువులను, ప్రెసిడెంట్ ఆజ్ఞలను - అన్నింటిని ధిక్కరించిన గవర్నరుచివరకు యూనివర్శిటీ గేటుకు అడ్డంగా నిలబడి ఇద్దరు నీగో విద్యార్థులనూ అటకాయించడానికి ప్రయత్నించాడు! అహంకారానికి లొంగిపోయిన మనిషి సిగ్గూ లజ్జా, ఇంగిత జ్ఞానం - అన్ని పోగొటుకుంటాడు! ఆ ఇద్దరు నీగో విద్యార్థుల కోసం (ఒక యువకుడూ ఒక యువతీ) అలబామాలో 400 మంది ఫెడరల్ పోలీసులను ప్రెసిడెంట్ కెన్నెడీ కాపలా పెట్టి అయిదారికీ యూనివర్శిటీ ఆవరణ లోపలకూడా అంగరక్షకులను నియమించారు. చట్టాన్నీ, నీగోలహక్కులనూ కాపాడడానికి తీసుకోవలసిన చర్యలన్నింటినీ కెన్నెడీ తీసుకున్నారు

అది చూసి భరించలేక జాత్యహంకారులు మిసిసిపీలో దౌర్జన్య కాండకు దిగారు వాళ్లమూర్ఖత్వాన్ని ఏమనడం! సరిగా వంద సంవత్సరాల క్రితం 1863 జనవరి 1వ తేదీన ప్రెసిడెంట్ అబ్రహామ్ లింకన్ నీగోలకు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని, సమాన పౌరహక్కులనూ యిస్తూ చట్టం ప్రకటించాడు నీగోల స్వాతంత్ర్యంకోసం, పౌరహక్కుల కోసం లింకన్ ప్రాణాలికూడా వెనదీయని లింకన్ ఆనాడు తలపెట్టిన భారం పనిని ఇప్పటికీ పూర్తికాలేదు విమోచన చట్టానికి శత వార్షికోత్సవం జరగవలసిన యీ తరుణంలో నీగ్రోలపై హింసాకాండ జరుగుతున్నది! తప్పిదం ఎవరిది? అమెరికన్ ప్రజాస్వామ్యానిది కాదు; ఫెడరల్ ప్రభుత్వానిది కాదు: ఉన్నతన్యాయస్థానాలది కాదు అవన్నీ నిగోలకు అనుకూలంగా ఉన్నాయి. ఉత్తర రాష్ట్రాలలో లేని జాతివివక్షత దక్షిణ రాష్ట్రాలలో అంతటి ప్రబలంగా ఎందుకుంది? చారిత్రకమైన కారణాలు చాలా ఉన్నాయి చట్టాలకు అనుగుణంగా అక్కడి ప్రజల మనస్తత్వం మారలేదు. జాత్యహంకారాన్ని విడనాడలేకపోయారు. నిగోలకు లేకుండా ఉన్నారు. నిగోలకు లేకుండా. రకరకజాతుల వాళ్ళు ఎవరక్కడికి వెళ్ళినా బాధపడవలసి వస్తున్నది క్రిందటి పంచత్సరం అక్కడికి వెళ్ళిన ప్రఖ్యాత భారతీయ నటకి శ్రీమతి ఇందిరా జీ రావుమాన్ పరాభవానికి గురియైనారు

ఇక్కడ మనకొక విషయాన్ని స్పష్టంగా అర్థంచేసుకోవాలి జాతివివక్షతణను అనుసరిస్తున్నది అమెరికన్ ప్రభుత్వం కాదు: దక్షిణ రాష్ట్రాల ప్రజలు. ఇక్కడ మనకున్న హరిజన సమస్యకూ, అక్కడి నీగ్రోసమస్యకూ కొందరు (అమెరికన్లూ భారతీయులూ కూడా సామ్యం తీసుకువస్తారుగాని. నిజానికి రెండిటికీ పోలిక లేదు. నీగ్రోలూ-తెల్లవారూ వేర్వేరు "జాతులు." మన హరిజనులు తక్కినవారికి భిన్నమైన 'జాతి' కాదు. హరిజనులూ హరిజనేతరులూ అందరి "జాతి" ఒక్కటే; ఒకజాతిలోనే అనేక "కులాలు" ఏర్పడ్డాయి. కాబట్టి సవర్ణులకూ హరిజనులకూ కలవడం సులభం అంటరాదనాలూ ఫెడరల్ పోలీసులూ అక్కరలేదు ప్రశాంతంగా కార్యతాయుతంగా జరిగిపోతుంది మానవికంగా కొందరు పద్దులో లేకపోయినా, పైకిచెప్పడానికి సిగ్గుపడతారుగాని అలబామా గవర్నరు వలె పైశాచికంగా ప్రవరించరు; ప్రవరించలేదు. అందువల్ల రెండు పరిస్థితులకూ ఎక్కడా పోలిక లేదు

ఐతే - అమెరికా దక్షిణ రాష్ట్రాలలో కూడా జాత్యహంకారులు చాలా తక్కువ మెజారిటీలో ఉన్నారు కాళ్ళదుర్మార్గాలను అరికట్టడానికి కెన్నెడీ ప్రభుత్వం దీక్షవహించింది ఇంకా తీవ్రచర్యలు తీసుకుని జాతివివక్షతను రూపుమాపాలని కెన్నెడీ నిశ్చయించి కొద్ది రోజులలో అమెరికన్ కాంగ్రెస్ ముందట యీ సమస్యను తీసుకురానున్నాడు చిత్రమైన అమెరికన్ ప్రజాస్వామ్యం యీ కళంకాన్ని త్వరలోనే తొలగించగలదు.

## శ్రీ సంజీవయ్య

### అనంతపూర్ పర్యటన

(ఆంధ్రభూమి విలేఖరి)

అనంతపూరం, జూన్ 14.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ఈ నెల 12వ తేదీన ఈ పట్టణానికి విచ్చేసారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, సాధన సమితి సంపాదకులైన శ్రీయుత పప్పూరు, రామచార్లలను కలుసుకొని, అనంతపురం జిల్లా విషయములను గూర్చి చర్చించారు.

తర్వాత శ్రీ జి. వెంకటరెడ్డి, అడ్వకేట్, మాజీపబ్లిక్ ప్రాసిక్యూటర్ సందర్శించారు.

శ్రీ సంజీవయ్య రాయలసీమ జిల్లాలలో కాంగ్రెస్ అధ్యక్షుని హోదాలో పర్యటనము చేస్తారని వారి స్నేహితుల ద్వారా తెలియుచున్నది.

## పంజాబ్‌లో 9 నెలలలో 14 లక్షల టన్నుల ధాన్యం సేకరణ

చండీగఢ్, జూన్ 14

ధాన్యసేకరణకు కేంద్రం ప్రారంభించిన పథకం క్రింద పంజాబ్ ప్రభుత్వం గత అక్టోబర్ ఒకటవ తేదీనుండి 1,55,000 టన్నుల బియ్యం సేకరించినది.

# రాజకీయ పర్యావలోకనం

## నీఫా ప్రాంతం నాగా కొండలవలె కానున్నదా?

తర్కశాస్త్ర సరిహద్దు ప్రాంతంలో (నీఫాలో) చాప్లా తెగవారు భారత ప్రభుత్వ అధికార బృందంపై యిటీవల ఆకస్మికదాడిచేసి పన్నెండుమందిని చంపివేశారు. హత్యలు జరగడం నిజమే కాని- యీ దాడికి — చైనావారికి సంబంధం లేదు అని భారత ప్రభుత్వ ప్రకటన చైనావారికి సంబంధం లేకుండే పన్నెండుమంది బలిఅయినా — అంత బాధపడనవసరం లేదేమో!

కాని కమ్యూనిస్టు చైనా యుద్ధ విరమణ తర్వాత సరిహద్దుల నుండి వినివిస్తున్న వార్తలను సమన్వయంచేసి పరిశీలిస్తే యుద్ధ విరమణ ఒక విపరీత పరిణామ ప్రకారం జరిగినదేనని క్రమంగా తేటతెల్లమవుతున్నది. కమ్యూనిజం—దాని స్వభావమును సక్రమంగా అర్థం చేసుకొనలేని దురదృష్టానికి చైనా ఆకస్మిక దాడిని అవకతవకగా ఎదుర్కొనవలసి రావడం దాని ఫలితాలు నేటి అత్యవసర పరిస్థితికి దారితియ్యడం అంతా అంగీకరించే విషయమే. కమ్యూనిస్టు ఎత్తుగడలు, సిద్ధాంతం, స్వభావం పరిణామమును ఇప్పటికే మన పరిపాలకులు సరిగా అర్థం చేసుకోలేదు. లేక అర్థంచేసుకొన ఇష్టపడడం లేదని అనుకోవలసి వస్తోంది. చైనాలో కమ్యూనిస్టులు అధికారమునకు వచ్చినవాటి నుండి వారి బహానాను మూచాయకి పరిశీలించినా వారి ఆక్రమణలో నున్న నేఫా, లడక్‌లు ఏమీ కానున్నవో వూహించడం కష్టం కాదు.

1950లో టిబెట్ సరిహద్దులలో పేచి పెట్టారు. తర్వాత సంభాషణలన్నారు. రెండవవైపు తూర్పు టిబెట్‌లో విద్రోహులు సృష్టించుకొని అల్లరులకు దిగారు. ఆక్రమిత ప్రాంతాలు కట్టుకట్టుదేనుకొని దేశంమీదే దాడిచేసిన దలైలామాను పారిపోయేట్టు చెయ్యగలిగారు. అల్లా టిబెట్‌ను యుద్ధస్థావరం చేసుకొని భారత సరిహద్దులలో సవాల్ చేశారు. తర్వాత ఏమి జరిగిందీ ప్రపంచానికంతా తెలుసు.

కొరియా వ్యవహారంతీసుకుందాము. లావోస్ అంతర్యుద్ధం పరిశీలించినా ఇదే తెలుస్తుంది. సంవత్సరాల పర్యంతం కమ్యూనిస్టు ఏజంట్లు అరణ్య ప్రాంతాలలో ప్రవేశించి, కొండజాతులను విద్రోహ చర్యలకు వినియోగించారు. అంతర్యుద్ధం పేరుతో కమ్యూనిస్టు సేనల్ని ప్రవేశం చేయించి లావోస్‌ను రణరంగంగా మార్చడమే కాకుండా అధికారంలో భాగమైన ఇవ్వండి —

## క్రిటిక్

లేకుంటే అంతా కాశేస్తాం అనే స్థితికి వచ్చారు. భారతదేశంపై యుద్ధ విరమణ చేసిన తర్వాత టిబెట్ సరిహద్దు దేశాలయిన నిక్కిం, భూటాన్‌లలో చైనా రహస్య ఏజంట్లు అడవులలో రేడియో కేంద్రాలు పెట్టి విద్రోహ ప్రచారం చేస్తున్నారని విన్నాము. అస్సాములో అనేక ప్రాంతాలలో కొందరికి కరపత్రాలు పోస్టుద్వారానే చేరుతున్నట్లు వార్తలు పశ్చిమబెంగాల్ సరిహద్దు ప్రాంతాలలో చైనావాడికి అనుకూల వాతావరణం ఏర్పరచడానికి తీవ్రప్రయత్నాలు జరుగుతున్నట్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రే ప్రకటించాడు చైనా అనుకూల కమ్యూనిస్టులు బెంగాల్‌లో రహస్య చర్యలకు ఆయత్తమవుతున్నట్లు సమాచారం. దీనికి తోడు చైనా—పాకిస్తాన్ సంధితో నాగా కొండలలో సాయుధ అరాచక చర్యలు సాగిస్తున్న నాగాలకు తూర్పు పాకిస్తాన్ బర్మాకొండలలో చైనా కమ్యూనిస్టులతో సంబంధం కుదిరిందని యీ మధ్య సాగుతున్న క్రొత్త సాయుధ దాడులలో ఉపయోగించే ఆయుధాలు బహునవీనమయినవని తెలుస్తున్నది. ఇప్పుడిక నీఫాలో ఆధునిక ఆయుధాలతో అడవి జాతులు భారత ఉద్యోగులపై దాడి చేసి పన్నెండుమందిని చంపివెయ్యగలిగారంటే- యీ వుదంతమును పైవక్లుప్తంగా వుదహరించిన సంఘటనలతో జోడించి చూస్తే—యుద్ధ విరమణ వెనుక ఒక పథకం లేదంటే నమ్మశక్యమా?

లావోస్ కాకపోయినా, లడక్, నీఫాలను కనీసం వాగావర్తత ప్రాంతాలలో జరుగుతున్న అడవిజాతుల ఆయుధ చర్యల రూపానికి కమూనిస్టు చైనా తెగలదని, దీని రాజకీయ ఉపద్రవం ప పరిణామ రూపం ధరించనుందో గ్రహించడం సులభమేనని నా అభిప్రాయం. ఎవరో అన్నట్లు మనదేశం అంతర్జాతీయ కమ్యూనిస్టు అజండాలో కాకపోయినా, కమ్యూనిస్టు చైనా అజండాలో వున్నదనేది విస్మరించడం ఘోర రాజకీయ తప్పిదం అవుతుంది కమ్యూనిజంతో జయించాలంటే యుద్ధరంగంలో పోరాటంలాలు తెమ్మను కొనడం మరింత అమాయకత్వ మవుతుంది. కావున దానిస్వరూపం. స్వభావం పాలకులు అర్థం చేసుకొంటే గజం పరిష్కారం గోచర మవుతుంది!

## పాథెట్ లావో

### మితవాద పక్ష దళాల మధ్య పోరాటం

**38మంది మృతి**

వియన్‌టైన్, జూన్ 14 (ఎ.ఎఫ్.పి)

కమ్యూనిస్టు అనుకూల పాథెట్ లావోదళాలు, జనరల్ ఫామినోసవాన్ నాయకత్వంలోని మితవాదపక్షం దళాలకు మధ్య దక్షిణ లావోస్‌లో నిన్న సంఘర్షణ ఏర్పడింది.

పాథెట్ లావో, తటస్థవర్గాల మధ్య లావోస్ మధ్య ప్రాంతంలో రెండు నెలల క్రితం సంఘర్షణ చెలరేగిన అనంతరం, మితవాదపక్షం దళాలతో పాథెట్ లావో దళాలు సంఘర్షణ పడడం ఇదే తొలిసారి.

మితవాద పక్ష దళాల అధీనంలో ఉన్న అట్టోపి అనే పట్టణంపై పాథెట్ లావో దళాలు పగలు అంతా ఫిరంగుల వర్షం కురిపించి, జరిపిన దాడిలో కనీసం 38 మంది అయినా మరణించారని తొలి వార్తలు పేర్కొంటున్నాయి.

అట్టోపి స్థావరంలోని దళాలుపాథెట్ లావో దాడులను ప్రతిఘటించి, వారిని తిప్పి కొట్టారని ఇక్కడ జనరల్ ఫామి ప్రధాన కార్యాలయం గత రాత్రి జారీ చేసిన ప్రకటన పేర్కొనింది. అట్టోపి స్థావరానికి చెందిన ఒక అధికారి ప్రత్యర్థి పక్షానికి చెందిన 82 మంది మరణించారని ఆ ప్రకటన పేర్కొనింది.

## జాతి వివక్షతా వాదులకు కెన్యామంత్రి హెచ్చరిక

నైరోబీ, జూన్ 14 (పి. టి. ఐ)

జాతివివక్షత చూపేవ్యాపార సంస్థలను కాని సోషల్ క్లబ్బులను కాని నడపించడం జరగదని కెన్యా వాణిజ్య మంత్రి డాక్టరు జె. జి. కెమాసో నిన్న ఇక్కడ హెచ్చరించారు

"భారత వాణిజ్యమండలి" అని పిలిపించుకోవడం జాతి కారణాలపై లేదు పడడమే కాగలదని ఆయన అన్నారు.

# పాఠకుల లేఖలు

## షెడ్యూల్డు కాస్టు విద్యార్థుల ఫీజు

అయ్యా!

మాధ్యమిక, ఉన్నత తరగతులకు సంబంధించిన షెడ్యూల్డుకాస్టు విద్యార్థుల, విద్యార్థినుల 1961—1962 సం॥ 1962—1963 సం॥ రెండు సంవత్సరాల అడ్మిషను ఫీజు ఇంతవరకు మంజూరు కాకపోవడం శోచనీయమైన విషయం.

గత రెండు సంవత్సరాల అడ్మిషను, ఫీజు మంజూరీ కాకపోవడం వల్ల ఈ ఏడుకూడా మంజూరు అవుతుందో కాదో అనే సందేహం వల్ల క్రొత్తగా ప్రవేశింపబోయే విద్యార్థుల, విద్యార్థినులనుండి అడ్మిషను ఫీజును పాఠశాల అధికారులు ముందే వసూలు చేయడం అనివార్యమైంది.

పైగా కారణంగా, ప్రస్తుతం అడ్మిషను ఫీజు చెల్లించుకోలేని పేద విద్యార్థి శెండరో ఉన్నత విద్యాభ్యాసానికి స్వస్తి చెప్పవలసిన దుస్థితి ఏర్పడినది. పైగా మాధ్యమిక, మాధ్యమిక తరగతులకు సంబంధించిన కొందరు విద్యార్థుల విద్యార్థినుల రెండు సంవత్సరాల స్కాలర్ షిప్‌లు ఇంకా రాలేదు.

షెడ్యూల్డు జాతుల అభివృద్ధిని శాస్త్రవంగా అభిలషించినట్లయితే పై రెండు సంవత్సరముల అడ్మిషన్ ఫీజు, స్కాలర్ షిప్పులను అతిత్వరలో ఉపేక్షచేయకుండ వంపుటకు సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటువారు తగు శ్రద్ధ వహించగలరని నా విజ్ఞప్తి.

ప్రత్యేకముగా ఈ సంవత్సరము అడ్మిషన్ ఫీజు విషయంలో విద్యార్థులను నిర్బంధించకుండునట్లు, విద్యార్థుల తరపునుండి సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటువారు బాధ్యత వహించినట్లు, పాఠశాలలకు వారు ఇప్పుడూ ఒక అధికార పూర్వకమైన ఉత్తరువు జారీచేసి విద్యార్థుల ఇబ్బందిని తొలగించి ఉన్నత విద్య సత్యనించుటకు అవకాశ మిచ్చి ప్రోత్సహించ గలరని నా ప్రార్థన.

నీలిగ్రాబాద్. ఒక శ్రేయోభిలాషి

## హిమాయత్ నగర్ మిడిల్ స్కూల్ ముందుగల బావి

అయ్యా!

హిమాయత్‌నగర్ ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల పేరుతో, నారాయణగూడలో ఉన్న మిడిల్ స్కూల్ ముందు పాడుబడిన పెద్ద మోటబావి ఉన్నది. దీని గోడలు పూర్తిగా పడిపోయిన కారణంగా, అక్కడి విద్యార్థులకు ప్రమాదము వాటిల్లే ప్రమాదం ఉన్నది. ఇటీవలనే ఒక బాలుడు ఈ బావిలో పడి మరణించాడు.

బాల్య తరగతుల నుండి, రెండు మిట్టలలో నడుచుచున్న ఈ పాఠశాల విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నది. పాఠశాల ప్రారంభానికి ముందు ఇంటర్వెల్ సమయాల్లో బాలురు తిరుగాడే అటవీల మధ్యలోనే ఈ బావి వున్నందుజ పిల్లలు ఇళ్లకు తిరిగి వచ్చేవరకు తల్లిదండ్రులు దిగులు పడవలసి వస్తున్నది. కావున మరొక్క ప్రమాదము జరుగక ముందే, ఈ బావిని పూడ్చడానికి గాని, లేదా చుట్టూ ఎత్తైన గోడలు పెట్టడానికిగాని ప్రభుత్వం చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు

పి. వి రామసర్వయ్య

హైదరాబాదు

## సంజీవయ్య ప్రతికాగోష్ఠి

(1వ పేజీ తరువాయి)

చైనా దురాక్రమణ రూపంలో, దేశ మెదుర్కొంటున్న ప్రమాదాన్ని ప్రజలకు తెలియజేసే వారిలో జాగృతికలుగజేయాలన్నదే తన పర్యటన ఉద్దేశమని శ్రీ సంజీవయ్య స్పష్టీకరించారు.

శ్రీ సంజీవయ్య తమ స్వంత పనిమీద జూన్ 10వ తేదీన ఇక్కడికి వచ్చారు. నేడే ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు

శ్రీ పల్లూరి సత్యనారాయణరావు శ్రీ పల్లూరి బసవరాజు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య ప్రభృతులు శ్రీ సంజీవయ్యను ఇక్కడ కలుసుకొని ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం చర్చలో రానున్న కొన్ని క్లిష్టసమస్యల విషయమై తమఅభిప్రాయాలను తెలియజేశారు. శ్రీ సంజీవయ్య ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. బ్రహ్మయ్యను కూడా కలుసుకున్నారు.

యాత్రిక వ్యవస్థకు పటిష్ఠంచేయడంతో తోడ్పడాలని శ్రీ సంజీవయ్య అన్నారు.

చైనాతో మన సంఘర్షణ స్వల్ప వ్యవధిలో ముగిసేదికాదని ప్రధాని నెహ్రూ పదేపదే చేస్తున్న హెచ్చరికను ప్రజలు దృష్టిలో ఉంచుకోవాలివలసిన అవసరం ఇప్పుడు ఇదివరకు.

### కాంగ్రెస్ ప్రభుత్వం రాజీనామాచేసే ప్రసక్తిలేదు

ఇటీవల పార్లమెంటరీ ఉప ఎన్నికలలో పరాజయాలు కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజీనామా చేయవలసిన అవసరం లేదని మరోసారి పత్రికలస్తూ శ్రీ సంజీవయ్య దానివల్ల తెలియనేదేమిటంటే ఆ నియోజకవర్గాలలో పార్టీ బలహీనంగా ఉన్నదనీ ఇంకా అనేక నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించినదనీ అన్నారు.

ఏమైనా కాంగ్రెస్ వాదులు తమ పార్టీని శక్తివంతం చేసుకోవడానికి గట్టి కృషి సలుపవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.

వచ్చే ఏ.ఐ.సి.సి. సమావేశం జనవరి మాసంలో ఒరిస్సాలో జరుగుతుందని శ్రీ సంజీవయ్య తెలిపారు.

### శ్రీ సంజీవయ్య భవిష్యత్కార్యక్రమం

"మీ భవిష్యత్కార్యక్రమమేమిటని" ప్రశ్నించగా కాంగ్రెస్ పెద్దల నిర్ణయం పైన ఆధారపడి ఉందని లోగడ కాబోవు రాష్ట్ర అసెంబ్లీ కాంగ్రెసు పార్టీవాయ కళ్యానికి పోటీ చేయదలచినప్పుడు వారి సంపోపైనే విరమించుకొన్నానని ఆయన అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ వివిధ కమిటీలకు సెప్టెంబరు 15 వరకు ఎన్నికలు పూర్తి కాగలవని, డిసెంబరు ఆఖరువరకు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక జరుగ గలదని శ్రీ సంజీవయ్య తెలిపారు.

ఆంధ్రకాంగ్రెస్ వ్యవహారాల గురించి ప్రశ్నించగా నూతన ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరు ఎన్నిక జరిగే వరకు ప్రస్తుత రిటర్నింగ్ ఆఫీసరే ఉంటారని శ్రీ సంజీవయ్య అన్నారు.

ఏ. ఐ. సి. సి నియమించిన ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ జాదవ్ పి. సి. సి ఎన్నికలు జరుపుతారని, శ్రీ జాదవ్ పర్యటనపై పి. సి. సి నుండి తమ కెట్టి ఫిర్యాదులు అందలేదనికూడా శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

వచ్చేనెల తాను రాయలసీమజిల్లాల్లో పర్యటించగలనని. తాను రాష్ట్రంలో ఇటీవల చేసిన పర్యటనకు కాని. ఇక ముందు చేయనున్న పర్యటనకు కాని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల ఎన్నికలతో ఎలాంటి సంబంధమూ లేదని శ్రీ సంజీవయ్య అన్నారు.

# జీవనవాణి

## పుదుచ్చేరికి ప్రత్యేక ప్రతిపత్తికి భంగంరాదు

### మద్రాసుతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచే అవకాశాలు కలవని ప్రధాని సూచన

పూదుచ్చేరి జూన్ 14 (పి టి ఐ)

పుదుచ్చేరి ప్రత్యేక ప్రతిపత్తికి భంగం కలగనప్పటికీ ఉద్యోగాల విషయంలో మద్రాసు రాష్ట్రంతో కలసి ఒక కర్మేమ ఏర్పాటు చేసుకోవచ్చునని, అందువల ఉభయ రాష్ట్రాల మధ్య సహకారం పెరుగగలదని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ విలేకరుల గోష్ఠిలో అన్నారు.

ప్రజలు, అధికారుల సమతిలోకాహం ఫలితంగా ఏర్పడే రాజ్యాంగ మార్పులు రాష్ట్ర పురోభివృద్ధికి దోహదకారి కాగలవని శ్రీ నెహ్రూ ఆశాభావం వెలిబుచ్చారు.

శరీర దార్ఢ్యం అభివృద్ధికి ఇతోధిక ప్రాధాన్యం చూపుతున్న అరవింద ఆశ్రమంలోని విద్యా విధానం మంచిదేనని, అయితే తక్కిన దేశంలోని పాఠశాలలో ఈ పద్ధతి ప్రవేశపెట్టడం కష్టమని ప్రధాని అన్నారు.

ఆ తర్వాత, ప్రధాని ప్రత్యేక రైలులో మద్రాసుకు బయలు దేరారు.

### తమిళ సంస్కృతితో పుదుచ్చేరి సాన్నిహిత్యం

తక్కిన దేశంతోపాటు భారతీయ సంస్కృతిని ఆరాధించడంలో పాటు ఫ్రెంచి సంస్కృతిని పరిరక్షించ వలసినదిగా శ్రీ నెహ్రూ గత రాత్రి ఇక్కడ బహిరంగసభలో పుదుచ్చేరి ప్రజలను కోరారు. ఫ్రెంచి సంస్కృతి ప్రపంచంలోని గొప్ప సంస్కృతులలో ఒకటని అన్నారు. సన్నిహిత సంబంధాల ద్వారా మద్రాసురాష్ట్రం తమిళసంస్కృతి పుదుచ్చేరికి సచ్చగలదనీ తద్వారా తమిళసంస్కృతి అభివృద్ధికి పుదుచ్చేరి తోడ్పడగలదని అన్నారు శ్రీ నెహ్రూ.

ఫ్రెంచి సంస్కృతిలోని ప్రత్యేకతను పుదుచ్చేరి ప్రజలు విడనాడడం తనకు ఇష్టంలేదని, ఫ్రెంచి వలసపాలనను అంతమొందించడం ఆనందదాయకమని అన్నారు.

అమెరికా అధ్యక్షులు శ్రీ కెన్నెడీ ప్రపంచపు చూపు దారిద్ర్య నిర్మూలనానికి తాము శక్తి వంచనవలేకుండా కృషి చేస్తున్నామని. ముందు ముందు ఇంకా తమ దేశం ఈ విషయాలలో ఇంకా సహాయకారిగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారలా చెప్పడం చేయడం ఎంతో హర్షించ దగ్గ విషయం అత్యవసర పరిస్థితుల్లో ఆ సహాయాన్ని ఎవరమైనా అర్థించక తప్పదు. అయితే అత్యవసర పరిస్థితులను ఎల్లకాలం కొనసాగించుకోకుండా, జనాభా పెరుగుదల విషయంకంగాను, వ్యవసాయోత్పత్తి విషయంలోనూ తగినన్ని కట్టుదిట్టాలు మనకే మనం చేసుకుని స్వయం సమృద్ధిని సాధించాలి.

పారిశ్రామికంగా మనదేశం కొంత వరకు వెనుకబడి ఉందీ అంటే కొంత అర్థం ఉంది. అనాది నుంచి మనది ఎక్కువగా వ్యవసాయక దేశం కనుక వ్యవసాయకంగా కూడా వెనుక బడుతోందంటే కారణం ఏమిటి? మనదేశంలో వ్యవసాయానికీ, జనాభానికీ చాలా పోలికలున్నాయని అనుభవజ్ఞులు, ఆర్థిక శాస్త్రవేత్తలు వాపోతూనుంటారు దీనికితోడు కొత్త కొత్తగా వచ్చే పన్నుల బాధతోటి రైతు చాలా నిస్పృహ చెందుతున్నాడు. మన పల్లెటూర్లలో ఈబాధు రైతుకు అప్పు పుట్టడం గగనంగా ఉంది. పొలాలధరలు చాలావరకూ పడిపోతున్నాయి. రైతు చాలా విధాలుగా నష్టాలను ఎదుర్కొనవలసి వస్తోంది. రైతు పరిస్థితి బాగుపడే వరకూ మన ఆహార సమస్య పరిష్కారం కాదు. పండించేవాడిలో ఉత్సాహం రేకెత్తించే పరిస్థితి లేర్పడాలి, సంతోషోత్పత్తిని అదుపులో పెట్టుకోవాలనే దీక్ష ప్రతి పౌరుడికీ కలగాలి. అప్పుడే మన ఈ ఆహార సమస్య తీరుతుంది.

—(రమాదేవి)

## పుదుచ్చేరి రాజకీయ వ్యవస్థలో మార్పులు

పుదుచ్చేరి రాజకీయ వ్యవస్థలో మార్పులు ప్రవేశ పెట్టడానికి ఇప్పుడు సాగుతున్న శాసన నిర్మాణం గురించి అయన ప్రస్తావించి, ఈ మార్పుల ద్వారా ఇతోధిక అధికారం లభించగలదని చెప్పారు. తమ భవితవ్యం గురించి నిర్ణయించుకునే హక్కు పుదుచ్చేరి ప్రజలకు ఉంటుందని ఆయన హామీ యిచ్చారు.

భారతదేశంతో సంపూర్ణ విలీనీకరణానంతరము తాను పుదుచ్చేరీని సందర్శించడం ఇదే తొలిసారి అని అన్నారు శ్రీ నెహ్రూ.

భారత దేశం కృషి చేస్తున్న సోషలిస్టు సమాజ వ్యవస్థ ప్రజాస్వామ్య వ్యవస్థల ప్రధానాంశాలను వివరించి, సహకార పేతమైన ఈమహా తరహ కృషిలో పాల్గొన వలసినదిగా పుదుచ్చేరి ప్రజలను ఆయన ఆహ్వానించారు.

పుదుచ్చేరి సందర్శనతో కలిగిన మధురానుభూతులతో తాము తిరిగి వెడుతున్నామని చెబుతూ, తమకు ఆదరపూర్వక స్వాగతం చెప్పినందుకు కృతజ్ఞత వెలిబుచ్చారు

పుదుచ్చేరి మునిసిపల్ కౌన్సిల్, అంతకుపూర్వం శ్రీ నెహ్రూకు పౌర సన్మానం జరిపింది.

## స్వదేశంలో ఎన్నికలైనా జరపని పాకిస్తాన్, కాశ్మీర్‌లో రెఫరెండం కోరడం హాస్యాస్పదం

### శ్రీ బక్షి గులాం మహమ్మద్ ప్రకటన

శ్రీనగర్, జూన్ 14 (పి టి ఐ.)

కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ జరగాలంటూ పాకిస్తాన్ ప్రారంభించిన కాకిగోల కేవలం నగుబాటు వ్యవహారంగా వెలయగలదని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ నేడిక్కడ అన్నారు.

పాకిస్తానీ పరిపాలకులు ముందు పాకిస్తాన్‌లోనే జనవాక్య సేకరణ జరిపి నియంతృత్వం కింద నలిగి పోతూన్న ప్రజల కోరికలూ, కాంక్షలూ ఎమిటో తెలుసుకోవాలని శ్రీ బక్షీ సవాలు చేశారు.

1953 సంవత్సరం వాటి నుండి కాశ్మీర్‌లో జనవాక్య సేకరణలు జరుగుయానే ఉన్నాయని, ఇండియా అంతర్భాగంగానే కాశ్మీర్ ఉండిపోవాలని కాశ్మీర్ ప్రజలు తమ వాంఛను ఒకసారి కాదు. మూడుసార్లు జనరల్ ఎన్నికలలో వ్యక్తం చేశారని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ అన్నారు.

అంతేకాదు; జిన్నా బ్రతికున్నప్పుడు 1947వ సంవత్సరంలో పాకిస్తాన్ భారతదేశంపై దురాక్రమణ చేసినప్పుడు కాశ్మీరుప్రజలు వీరోచితంగా పోరాడి ఇండియాతో కాశ్మీరు సంబంధాలు విడదీయ సాధ్యంకానివని రుజువుచేశారని కూడా శ్రీ బక్షీ అన్నారు జనరల్ ఎన్నికలకంటె ప్రజల అభీష్టాలు అవగతం కాగల మార్గం మరొకటిలేదని కూడా ఆయన అన్నారు.

పాకిస్తాన్ ప్రజలకే ఒక్కసారికూడా తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా ప్రకటించు కోవడానికి వోటుహక్కు పైనా ఇవ్వనిరాకరించని పాక్ పాలకవర్గం కాశ్మీర్‌లో, జనవాక్యసేకరణ జరగాలని వీముఖం పెట్టుకొని అంటున్నదని కాశ్మీర్ ప్రధాని ప్రశ్నించారు.

కాశ్మీరులో నివసిస్తున్నవారిలో అధిక సంఖ్యాకులు ముస్లిములన్న కారణం చేత కాశ్మీర్ తన పైవసం కావాలన్న పాకిస్తాన్ వాదనను ఖండిస్తూ ముస్లింలు ద్వితీయ స్థానంలో. బహుసంఖ్యాకులుగా ఉన్న ఇండియా అంతర్భాగంగా కాశ్మీర్ ఉండనీ అయన పాక్ వ

# కళాకారుడు శ్రమికుని మధ్య సన్నిహిత సహకారావశ్యకత

## ఉపరాష్ట్రపతి ఉద్బోధ

సిమ్లా, జూన్ 14

గ్రామీణ కళలపై ప్రజల అభిమానం సన్నగిలకుండా వుండాలంటే కళాకారుడు, పనివాని మధ్య సన్నిహిత సహకారం వుండటం అవసరం అని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఈ రోజున యిక్కడ ఉద్ఘాటించారు.

పనివాని శక్తి సామర్థ్యాలను దృష్టి యందుంచుకొని కొత్త ఫ్యాషన్లు, నూతన భావాలకు అనుగుణంగా సరికొత్త డిజైన్లను తయారు చేయుట ద్వారా డిజైనర్లు గ్రామీణ పనివానికి సహాయపడతారు. ఇక్కడకు ఎనిమిది మైళ్ళ దూరంలో మహాత్మాతోవున్న హిమాచల్ ప్రదేశ్ గ్రామ్ సేవక్ శిక్షణా శిబిరాన్ని దర్శించటానికి విచ్చేసిన ఉపాధ్యక్షుడు "అభిరుచులు మారటం, అధునాతనీకరణ ఫలితంగా సాంప్రదాయ సిద్ధంగా వస్తున్న కొన్ని డిజైన్లు చేతిపనుల యెడల ఈరోజున ప్రజలు అభిమానంచూపటం లేదు" అనిగూడా చెప్పారు.

ఆ శాశ్వత ఉపాధ్యక్షుడు మహాత్రాలోని ఫల పరిశోధనా కేంద్రాన్ని దర్శించారు. కొండ ప్రాంతాలలో పండ్లు బంగాళా దుంపలను ఎక్కువగా పండించాలని ఆయన సూచించారు. ఒక్క యకరం భూమిలో రూ. 4000 నుంచి రూ. 5000 దాకా ఖరీదుచేసే పండ్లు పండగలవనీ అదే ఆహారపు పదార్థాలు అయితే ఒక యకరంలో రూ. 1000 రూ. 2000 ఖరీదుచేసే వాటికి మించి పండవనీ అందుచేత పండ్లను పండించటంవలన కొండ ప్రాంతాలలో వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ పెంపొందగలదని ఆయన అన్నారు

## జర్మనీతో ఒప్పందానికి ఫ్రెంచి అసెంబ్లీ ధ్రువీకరణ

పారిస్, జూన్, 14 (ఎ. ఎఫ్ పి)

ఫ్రాన్స్, జర్మనీ కుదుర్చుకొన్న ఒప్పందాన్ని ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ నేడు ధ్రువీకరించింది. ధ్రువీకరణకు అనుకూలంగా 825 వోట్లురాగా, వ్యతిరేకంగా 107వోట్లు మాత్రం వచ్చాయి.

ఈ ధ్రువీకరణను వాయిదా వేయడానికై పోటిపెట్టు, రాడికల్ ఇంకకు పూర్వం తెచ్చిన తీర్మానంపై పోటీలాగా పెట్టగా అనుకూలంగా 188 వోట్లు ప్రతికూలంగా 277 వోట్లు వచ్చాయి.

ఈ ధ్రువీకరణకు వ్యతిరేకంగా వోట్లు చేసింది: ప్రధానంగా కమ్యూనిస్టులు. సోషలిస్టులు. 42 మంది ప్రతినిధులు వోటింగ్ పాల్గొన్నవి లేదు.

## 165 మంది కుర్దిష్ తెగలవారి మరణం

బాగ్దాద్, జూన్ 14 (రాయిటర్)

ఇరాక్ ప్రభుత్వ సేనలకు కుర్దిష్ గెరిల్లాలకు జరిగిన పోరాటంలో మొత్తం 165 మంది కుర్దిష్ గెరిల్లాలు మరణించారనీ 85 మంది గాయపడ్డారనీ బాగ్దాద్ రేడియో గత రాత్రి ప్రకటించింది.

## హైస్కూళ్ళలో ప్రవేశానికి విద్యార్థుల ఇక్కట్లు

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూల్, జూన్ 14

ఆరవ తరగతి, తొమ్మిదవ తరగతుల పిల్లలను చేర్చడం చాలా కష్టమయి పోయినదని కర్నూల్ పత్రికా విలేకరులు ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డికి ఇటీవల ఇక్కడ నివేదించారు.

ఉన్న పాఠశాలలలో ఎక్కువ పెక్కన్లను కానీ, లేక కొత్త పాఠశాలలను ప్రారంభించక పోవడంవల్ల ఈ ఇబ్బందులు గుర్తుతున్నదని ఆ తరగతుల పిల్లల తండ్రుల తరపున ముఖ్యమంత్రికి పత్రికా విలేకరులు తెలిపారు ఈ తరగతులలో ప్రవేశంకంటె వృత్తి కళాశాలలో ప్రవేశమే సుకరంగా ఉన్నదని ఆయన అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి హైదరాబాదు వెళుతూ ఇక్కడి పత్రికా విలేకరులకు ఇంటర్ వ్యూ ఇచ్చారు.

ఈ ఇబ్బందులను గురించి తనకు తెలుసునని, విద్యాశాఖ అధికారులతో ఈ విషయంపై చర్చిస్తానని ముఖ్యమంత్రి వాగ్దానం చేసారు.

## ఏడెన్ విమోచన పోరాటానికి సిరియా, యెమన్ మద్దతు

డెమాస్కస్, జూన్ 14 (రాయిటర్)

"బ్రిటిష్ సామ్రాజ్యవాదం" నుండి ఏడెన్ విముక్తి ఉద్యమాన్ని యెమన్‌లో పునరేకీకరణకు ఏడెన్ జరుపుతున్న పోరాటాన్ని సమర్థించాలని యెమన్ సిరియాలు నిన్న అంగీకరించాయి.

దక్షిణ అరేబియా సమాఖ్య ఏర్పాటుకు బ్రిటన్ చేస్తున్న పథకాన్ని ఈ రెండు దేశాలు ఖండించాయి.

యెమన్ అధ్యక్షుడు సలాల్ కీ సిరియా ఉన్నతాధికారుల ప్రతినిధి వర్గానికిమధ్య మూడురోజులు జరిగిన చర్చల అవంతరం నిన్న సంయుక్త ప్రకటన చేసారు.

## అలబామా యూనివర్సిటీలో మరో నీగ్రో విద్యార్థి ప్రవేశం

న్యూయార్క్, జూన్ 13 (ఎ.పి)

మరో నీగ్రో విద్యార్థి నేడు రాష్ట్ర పోలీసు రక్షణతో అలబామా యూనివర్సిటీలో ప్రవేశం పొందారు.

# వైస్ ప్రెసిడెంట్ పదవి సంపాదనకు పది డాలర్ల వ్యయం

లండన్ జూన్ 14 (రాయిటర్)

**డాక్టర్ రాధాకృష్ణన్ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తూ తాను ఉపాధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఆ పదవి సంపాదించడానికి ఎంత డబ్బు ఖర్చుపెట్టారని మరో దేశపు ఉపాధ్యక్షుడు తనను సంప్రదించిన ఉదంతాన్ని తెలిపారు**

"పది డాలర్లు ఖర్చుపెట్టాను, అదీ ఎందుకంటే భారతీయ వోటర్ల పట్టికలో పేరు నమోదు చేసుకోకుండా ఉన్నందుకు అపరాధ రుసుం కింద—అని ఆ పెద్దమనిషికి సమాధానంచెప్పాను"అన్నారు. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యాపక వృత్తిలో ఉండిన తాను రాష్ట్రపతి కాగలగడం ఇండియాలో ప్రజాస్వామ్యంఅమలుజరుగుతున్న తీరును తెలియజేస్తున్నదని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

ఉభయదేశాలమధ్య గల సన్నిహిత సంబంధాలను అయిదువేల సంవత్సరాల ప్రాచీన భారతీయ నాగరికత కొన్న శ్యాన్ని వైస్ట్ మినిస్టర్ మేయరు శ్రీ లెస్లీ ఫార్మిలో తమ స్వాగతోపన్యాసంలో ప్రస్తావించారు.

స్వాగతోపన్యాసానికి సమాధానం చెబుతూ ఎన్ని విదేశాల దాడులు జరిగినప్పటికీ భారతీయ సంస్కృతి మాత్రం శతాబ్దాల తరబడిగా చెక్కు చెదరకుండా నిలిచిందని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు. బ్రిటన్ నుండి ఇండియా ప్రజాస్వామిక పరిపాలనా విధానాన్ని నేర్చుకొన్నదని కూడా ఆయన అన్నారు.

అనిశ్చిత కాలం వరకు ఇంగ్లీషును అధికార భాషలలో ఒకటిగా చేస్తూ ఆమోదించిన బిల్లును గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

అనేక మతాలు ఇండియాలో భిన్న శ్వానికి దారితీసినవని, భిన్నత్వాన్ని సహించడమేగాక ఆహ్వానించిన దేశం ఇండియా యేననికూడాఆయనఅన్నారు.

భిన్నత్వంలోనే ఇండియా పరత్వాన్ని, సమైక్యతను సాధించినదనికూడా ఆయన అన్నారు.

## 'రోజ్నామా' ఉర్దూపత్రిక చికాగోలో ప్రచురించిన అట్లాసు ప్రతుల జప్తు

న్యూఢిల్లీ, జూన్ 14

రావల్పిండి నుంచి వెలువడే "రోజ్నామా తమీర్" అనే ఒక ఉర్దూ వార్తా పత్రిక కాబూలు 1963 ఏప్రిల్ 15వ తేదీనాటి సంచిక ప్రతులను ఈ పత్రిక అటుతర్వాతి సంచికలను భారత ప్రభుత్వం జప్తు చేసింది.

భారత దేశంలోని నేపాల్ ప్రాంతం పైనాలో ఒక భాగంగా చూపించే ఒక తప్పుడు పటం ఉన్నందుకు చికాగోలో ప్రచురింపబడిన "ప్రపంచ నూతన అంతర్జాతీయ అట్లాసు" అనే పేరుగల భూగోళ పటాల పుస్తకాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం నిషేధించింది.

"రోజ్నామా తమీర్" పత్రికలో భారత దేశ రక్షణకు భంగం కలిగించే విషయాలు ప్రచురించడం జరిగింది. (ఈ పత్రికా సంపాదకుడు మహమ్మద్ ఫజల్ ఈ పత్రిక రావల్ పిండిలో రషీద్ అహమద్ చే ప్రచురింపబడుతోంది.

భారత రక్షణ నిబంధనావళి క్రింద దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ జారీ చేసిన ఉత్తర్వులలో ఈ ప్రచురణల కాబూలు ప్రతుల అమ్మకం లేదా వంపిణీ ఇందులో ఏవైనా భాగాల పునర్ముద్రణ లేదా వాటి అనువాదం భారతప్రభుత్వం నిషేధించిందని తెలియ చేయ బడింది. ఎవరిదగ్గరైనా వీటి కాబూలు ప్రతులు ఏవైనాఉంటే వాటిని స్థానికపోలీసులకు అప్పగించ వలసిందని కూడా ఈ ఉత్తర్వులలో ఆదేశించడం జరిగింది.

## కొత్తగూడెంలో హెచ్.ఎస్.సి. ఫలితాలు గరిష్ఠ ప్రమాణం

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం జూన్ 14 :

పారిశ్రామిక పట్టణమైన కొత్తగూడెంలోని పాఠశాలలు, జిల్లాలోని యితర పట్టణాలలో పాఠశాలలన్నికంటె పరీక్షల ఫలితాల విషయంలో ముందడుగు వేసినాయి,

కొత్తగూడెంలోని నాలుగు హైస్కూళ్ళనుండి యీ సంవత్సరం హెచ్.ఎస్.సి. పరీక్షకు వెళ్ళిన 96 మంది విద్యార్థులలో 89 మంది ఉత్తీర్ణులైనారు. అంటే పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు 92.7 శాతంలో ఉన్నారు. కిందటి సంవత్సరం 75.5 శాతంలో విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ఈ సంవత్సరం ఇక్కడవున్న నాలుగు హైస్కూళ్లకు 14 మొదటి తరగతి ఫలితాలు వచ్చినాయి. కిందటి సంవత్సరం మొదటి తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇద్దరు మాత్రమే.

రెండవ తరగతిలో 45 మంది మూడవ తరగతిలో 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు ఈ వివరాలవల్ల కొత్తగూడెంలోని పాఠశాలలు విద్యారంగంలో సాధిస్తున్న కృషి తెలుస్తోంది. ఇక్కడ ఏ పాఠశాల కూడా 90.6 శాతానికంటె తక్కువగా పరీక్షా విజయాలు పొందలేదు. రాష్ట్రంలో సగటు సంఖ్యా శాతం 40.4

సెంట్ మేరీస్ గరల్స్ హైస్కూలులో ఫలితాలు అగ్రస్థానం వహిస్తున్నాయి.

## నెహ్రూ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఉన్నది. అది పెరుగుతున్నది. ఇంకా పెరగ గల దనడంలోకూడా సందేహం లేదు.

### దేశ భాషల అభివృద్ధి

గత వంద సంవత్సరాలు ఆకాలంలో దేశభాషల అభివృద్ధి వద్దతిలో కొన్ని మార్పులు వచ్చాయి. ఈ భాషలలో పెక్కువాటికి మంచి సాహిత్యం ఉన్నది. ఆయా ప్రాంతాలలో వాటి పట్ల విశేష ఆదరం ఉన్నది. గత వంద సంవత్సరాల కాలంలో ఐరోపా ఇంగ్లీషు ప్రభావంవల్ల ఈ భాషలు విదేశ భాషలలోని ఆనేక సాహితీ రీతులను అనుసరించి ఆ మార్గాలలో వృద్ధి చెందినవి. ఇది వైజ్ఞానిక సాంకేతిక యుగం కావడం మూలాన భాషలు తద్వారంగా మలచబడి వృద్ధి చెందడం సహజమే. బ్రిటన్, అమెరికాలు కూడా ఒకే పారిశ్రామిక విప్లవదశ నుండి సాగినవి కాబట్టి బ్రిటన్‌లో మాట్లాడే ఇంగ్లీషుకు, అమెరికాలో మాట్లాడే ఇంగ్లీషుకు చాలా తేడా ఏర్పడినది.

పారిశ్రామిక విప్లవానికి దూరంగా ఉంచబడడంవల్ల భారతీయ భాషలు ఎదుగూ బొదుగూ లేకుండా ఉండిపోయాయి. క్రమంగా వాటిపై ఇంగ్లీషు ప్రభావం పడసాగింపచినది. వృద్ధి చెందుతూనే అవి తమపూర్వపు స్వరూపం కైలి, అందం అలాగే ఉంచుకోగలిగాయి.

### సాహిత్య అకాడమీ కృషి

సాహిత్య అకాడమీ ఈ భాషలన్నిటినీ ఇంగ్లీషు, సంస్కృతంలో సహ—సన్నిహితం చేయడానికి యత్నిస్తున్నదని అన్నారు.

ఒక భాష అభివృద్ధి మరో భాషను గురించి తెలుసుకోవడంపై ఆధారపడి ఉంటుందని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను. రెండు భాషల పరస్పరకలయికవల్ల ఆరెంటికి ప్రోత్సాహం లభిస్తుంది. కొంతమంది ఇతర భాషలతో సంపర్కం లేకపోతేనే తమ భాష పారిశుద్ధ్యం యథాతథంగా ఉంటుందని భావిస్తారు. అది చాలా తప్పుడు అభిప్రాయమని నాభావం. దానివల్ల ఏదో స్వచ్ఛత అనేది ఏర్పడ వచ్చునాని భాష పెరుగుదల ఆగిపోయి క్రమంగా అది క్షీణించి పోతుంది.

### ఇంగ్లీషు ఉదాహరణ

ఇతర భాషలలో పదాలను నానుడులను స్వీయం చేసుకొనడంలో ఇంగ్లీషు కున్న ప్రత్యేకత కారణంగా అది అనన్యమైన అభివృద్ధిని సాధించగలదని వ్రాశానని అన్నారు. దానిని స్వచ్ఛమైన ఆంగ్లో సాక్సన్ భాషగా ఉంచుదామన్న ప్రయత్నం జరగలేదు. అదే జరిగితే ఇంగ్లీషు వృద్ధి చెందేదేకాదు.

"మన భాష ఏ ఇతర భాషల ప్రభావాన్ని గురించి భయపడవలసిన పనిలేదు అయితే ఆ ప్రభావం మంచిదే. దానివల్ల భాష చెడకుండా ఉంటాయి."

నేడు భాషలు అంతకంతకు క్రమపద్ధతిలో సాంకేతికంగా వైజ్ఞానికంగా పెరుగుతున్నాయని ప్రధాని అన్నారు. "ప్రాతిపదిక స్వరూపం మారదనుకోండి" అని ఆయన అన్నారు.

ఈ యుగంలో ఒక భాషలో కొత్తగా వచ్చిన చేరిన సాంకేతిక పారిభాషిక పదజాలం సంఖ్య ఎంతతక్కువగా ఉన్నదంటే ఆదిలో ఆభాషలోని పూర్తి పదజాలం కూడా అంతఉండి ఉండదు. ఇంగ్లీషు భాషలో ఇది క్రమంగా జరుగుతున్నది ఇతర యూరోపియన్ భాషలో కూడా జరుగుతున్నది. అదే భారత దేశంలో ఎందుకు జరగకూడదు అని ప్రశ్నించారు.

## గోడకూలి ఒక వ్యక్తి మరణం ఇద్దరికిగాయాలు

ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాదు జూన్ 14

నగరంలోని సుల్తాన్ బజార్‌లో ఒక గోడ విరిగి మీద పడిన ఫలితంగా ఈ ఉదయం ఒకవ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు ఇరువురికి గాయాలు తగిలాయి.

పోలీసు కథనం ప్రకారం షంసుద్దీన్ (40) అన్నవ్యక్తి తన మిత్రులతో గోడ దగ్గరగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటుండగా గోడ విరిగి మీదపడింది. షంసుద్దీన్ అడుగునచిక్కుబడి పెంటనే ప్రాణాలు కోల్పోయాడు. మిగిలినవారు స్వల్ప గాయాలతో తప్పించుకుని ప్రాణాలు దక్కించుకొనగలిగారు.

ఫైర్ ఆఫీసర్ శ్రీ ఎం. ఎ. సలీమ్ పర్యవేక్షణ క్రింద అగ్ని మాపకదళం సిబ్బంది సకాలంలోనే ప్రమాదం సంభవించిన స్థలానికివచ్చి, శిథిలాలలో కప్పబడిన షంసుద్దీన్ మృతదేహాన్ని బయటకు తీశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

## యమ్ బి. బి. యస్ బి. ఎ. ఆనర్స్ పరీక్షా ఫలితాలు

WALTAIR, June 13

The following is the Provisional list of Register Numbers of successful candidates who appeared at the under-mentioned examinations of the Andhra University held in April-May, 1963.

### FIRST M.B.B.S., EXAMINATION

PART — I
OLD REGULATIONS

681 82 83
931 to 33
1196 to 1212

NEW REGULATIONS

Part II — ORGANIC CHEMISTRY

631 33 35 to 53 55 to 62 64 to 67 69 to 72 74 to 80
874 76 77 78 80 81 82 85 to 900 to 14
916 to 26 28 29
1125 to 31 34 to 50
1152 53 55 to 61 63 64 66 68 to 82 85 87 to 94

PART — I
NEW REGULATIONS
PASSED IN WHOLE EXAMINATION

200 to 14 16 to 19 21 to 23 25 to 29 32 to 38 41 to 49 54 56 to 61 64 to 67 69 to 74 76 to 79 81 to 83 85 to 90 93 to 96 99.
301 05 06 10 to 15 18 to 22 24 26 27 29 31 to 47 52 53 55 56 57 61 63 64 65 67 68 69 71 73 75 76 78 82 84 86 87 89 90 91 99
401 03 05 07 09 10 11 12 16 20 21 23 29 30 33 34 36 37 39 40 41 43 46 47 49 52 53 54 58 61 62 64 65 67 69 73 76
502 to 07 09 11 13 16 21 22 24 26 27 28 29 30 33 34 39 41 43 46 48 51 52 53 54 55 57 58 60 61 62 63 64 65 66 67 71 72 74 75 76 77 79 81 82 84 85 87 88 89 90 92 95 98
600 01 03 05 07 08 09 10 11 12 13 14 15 16 19 20 21 and 22

PASSED IN ENGLISH

199
231 46 50 51 75 80
300 07 08 16 17 28 49 50 66 80 85 92 93 94 95 96 97 98
400 04 13 14 15 19 25 26 32 44 56 57 59 60 68 71 72 73 74 77 78 79 80 81 86 89 90 95 96 97 98
501 08 10 17 23 32 35 36 37 42 44 49 56 59 68 70 78 80 97 99
602 04 06 17 22-A 23 25 and 27

PASSED IN PHYSICS

199
208 15 30 31 39 50 51 55 75 80 84 91 92 97
300 02 03 04 08 09 17 23 25 28 62 66 70 72 74 77 83 85 88 92 93 94 95 97 98
400 02 04 13 14 15 18 22 24 27 28 32 35 38 42 44 51 55 56 57 59 60 63 70 71 72 73 74 77 78 83 87 92 93
501 08 10 12 14 23 31 35 36 37 42 49 56 59 68 70 78 80 94
604 26 27 and 28

PASSED IN CHEMISTRY

224 46 55 80 92
300 02 03 04 07 58 62 66 72 74 77 83 85 88 92 95 97
400 02 04 13 14 17 24 27 28 31 32 38 44 50 55 56 57 60 63 68 71 72 78 92
510 23 25 35 37 42 44 45 49 59 70 78 80 83 91 94 96 97
606 27 and 28

PASSED IN NATURAL SCIENCES

199
208 30 46 55 91 92 97 98
302 03 04 07 08 09 16 17 25 34 72 77 83 98
402 22 24 27 35 38 59 74 80 82 84 85 87
501 25 44
604 17 24 29 and 30—

The results of the candidates with Register Numbers:
220 52 53 62 63.
351 59 60
406 08 45 48 99
500 20 and 50 will be announced later.

### B.A. (Hons.) Degree Exam.

Branch II — PHILOSOPHY
First Class: 330 only
Second Class: 329 and 331
Third Class: 328 only

### M.A. DEGREE EXAM. Previous

Branch II — PHILOSOPHY
399
400 01 and 02

FINAL
First Class: Nil
Second Class: 538 539 and 540

### M.Sc., DEGREE EXAMINATION Nuclear Physics (Previous)

NUCLEAR PHYSICS (Previous)
1112 13 14 15 16 17 19 21 22 23 24 25 26 28 30 31 32 33 34 36 38 39 and 40

The results of the candidates with Register Numbers 1118 and 1129 will be announced later.

The results in German will be announced later.

## SRI VENKATESWARA MATRIC RESULTS

TIRUPATI, June 13

The following is the provisional list of successful candidates, who appeared at the Matriculation examination of the Sri Venkateswara University held in March, 1963.

Of the successful candidates those who have secured 75% and above of the aggregate marks are placed in Grade 'D'; those who have secured 60% and above of the aggregate marks are placed in Grade 'A'; those who have secured 50% and above but less than 60% are placed in Grade 'B'; and those below 50% are placed in Grade 'C'.

WHOLE EXAMINATION

Grade 'D': Nil
Grade 'A': 117 only.
Grade 'B': 8 37 115 and 200.
Grade 'C': 7 9 40 50 65 70 75 99 136 151 155 164 175 and 181.

The results of the candidate with Reg. No. 93 is withheld.

## బ్రూనీ, సారావాక్ లపై చర్చ వాయిదా

### సమితి ఉపసంఘం నిర్ణయం

ఐక్యరాజ్యసమితి, జూన్ 14(రాయిటర్)

బ్రిటిష్ రక్షిత ప్రాంతాలలోన బ్రూనీ, ఉత్తర బోర్నియా, సారావాక్ లపై చర్చ వాయిదా వేయాలని సమితి వలస తత్వ నిర్మూలన సంఘం నిన్న నిర్ణయించింది,

మలేసియా సమాఖ్య ఏర్పాటుకు ఇండోనేషియా, ఫిలిప్పైన్స్‌లు అభ్యంతరపెట్టే సూచనలులేని దృష్ట్యా ఈ నిర్ణయం గైకొనడం జరిగింది. ఈ మూడు ప్రాంతాలూ ఈ సమాఖ్యలో విలీన మవుతాయి.

# ఇందిరాగాంధి ప్రసంగానికి పి. యస్. పి. వక్రభాష్యం

## శ్రీ దినేశ్ సింగ్ ఖండన

న్యూఢిల్లీ, జూన్ 14

కేంద్ర పౌరజన సంఘం జనరల్ సెక్రటరీ శ్రీ దినేష్‌సింగ్ ఈ కింది ప్రకటన చేశారు :—

అమ్రోహాలో ఎన్నికల సమావేశాలలో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగానకు సంబంధించి కొన్ని అపోహలు కల్పిస్తూ భోపాల్‌లో ప్రజా సోషలిస్టు పార్టీ సమావేశంలో కొంత ప్రస్తావన జరిగిందని కొన్ని వార్తా పత్రికలలో వచ్చినజవాబ్దారులు చూచాను. ప్రజలలో ఈ విషయమై కొన్ని అపార్థాలు, అపోహలు కలిగించడానికి ఇటువంటిది కల్పించబడింది. కనుక వాస్తవ పరిస్థితిని వివరిస్తాను.

శ్రీమతి ఇందిరాగాంధీ ఏ సభలోనూ ఎంత మారుమూలగా ఉన్నా, ఎంత నిరుపయోగమైన బంజరు భూములైనా మన సరిహద్దు ప్రాంతాలను గురించి తక్కువ చేసి మాట్లాడడం జరగలేదు. పైపెచ్చు అవిడ వాటి విలువను గురించి నొక్కి చెప్పడమే కాక ఆ ప్రాంతాలను కాశ్మీర్ లోయతో పోల్చి వాటి ప్రాధాన్యాన్ని వివరించింది. కాశ్మీర్ లోయను వరులకు ధారాదత్తం చెయ్యాలని కొంతమంది చేస్తున్న వింత వాదం తనకేమాత్రం లోచదవడంలేదనీ, ఇతర ప్రాంతాలవలెనే భారతదేశంలో అంతర్భాగమైన ఈ కాశ్మీర్ లోయకు ఆ ప్రాంతపు రక్షణ పర్యాట్ల దృష్ట్యా మరింత ప్రాధాన్యం ఉందనీ అవిడ అన్నారు.

రక్షణ కృషికై ప్రజలను సమీకరించడంతో శ్రీమతి ఇందిరాగాంధి ప్రముఖ పాత్ర వహించారు. కేంద్ర పౌరజన సంఘం అధ్యక్షులుగా శ్రీమతి ఇందిరాగాంధి తమ వ్యవధిలో ఎక్కువభాగం దేశరక్షణకై పౌరజనులు కృషి జరిపేలా చేయడానికీ, భారీ కృషిని సమన్వయ పరచడానికీ వైనికుల సంక్షేమ కార్యక్రమాల కొరకూ విని యోగిస్తారు.

## దక్షిణాఫ్రికాకు వ్యతిరేకంగా 16 దేశాల చర్యలు

### సమితి ప్రత్యేక సంఘానికి వ్రాసిన సమాధానాలలో వెల్లడి

ఐక్యరాజ్యసమితి, జూన్ 14 రాయిటర్

జాతి వివక్షత విధానాన్ని దక్షిణాఫ్రికా విడనాడేట్టు చేయడానికై కొన్న చర్యలపై వర్తమానం పంపవలసినదని సమితి ఐక్యరాజ్యాలను కోరగా సమితి ప్రత్యేక సంఘానికి 16 దేశాల నుండి మాత్రమే సమాధానాలు వచ్చాయి. అందులో ఐదు దేశాల నుండి సంఘం వ్రాసినలేఖ మనకు అందినట్టుగా లేఖలు వచ్చాయి.


## మీ భోజనాల గదిని ఆకర్షణీయంగా చేసుకోండి!

మీ భోజనాల గదిని ఆకర్షణీయముగా చేసుకొనుటకు భోజనం టేబుల్ మీద బోంబే డైయింగ్ వారి టేబుల్ గుడ్డలను వరచుకోండి! తెలుపు, గులాబి, నీలి, ఆకుపచ్చ మరియు పసుపుపచ్చ లేత రంగులలో టేబుల్ కవర్లు, టేబుల్ గుడ్డలు మరియు టేబుల్ నేప్‌కిన్లు దొరకుతున్నాయి. వీటన్నిటికి ఆకర్షణీయమైన, నేయబడిన పూల డిజైనులు కలవు. బోంబే డైయింగ్ వారి యీ టేబుల్ గుడ్డలను కొంటే ఎంతో మంచి బట్టలను కొంటున్నారన్నమాట.

దేశమంతటా అన్ని పెద్ద చిల్లర బట్టల షాపులలోను మరియు యీ క్రింది వారివద్ద లభిస్తున్నాయి:

దక్షిణ భారతమునకు డిస్ట్రిబ్యూటర్లు

చెల్లారామ్స్

మద్రాసు & హైదరాబాదు

బోంబే డైయింగ్

ది బోంబే డైయింగ్ & మ్యానుఫేక్చరింగ్ కంపెనీ లిమిటెడ్

JWT-BD 4428 (S)


## పాథెట్ లావో పతం దుష్ప్రచారాలు

### అధికారి కుటుంబాన్ని హత్య చేసారని జనరల్ సోసవాన్ ఆరోపణ

వియన్‌టైన్, జూన్ 14 (ఎ. ఎఫ్. పి.)

కమ్యూనిస్టు ఆనుకూల పాథెట్ లావో పతంవారు లావోస్ దక్షిణ ప్రాంతంలో సవన్ ఖెట్ సమీపంగా ఒక స్థానికాధికారి భార్యను, ముగ్గురు పిల్లలను హత్య చేశారని లావోస్ ఉపప్రధాని, మితవాద పతం నాయకుడు అయిన జనరల్ భామీ సోసవాన్ నిన్న ఆరోపించారు.

కొన్ని గ్రామాల పరిపాలనాధికారి అయిన మేజరు టాంగ్ అనే ఉద్యోగి దూరప్రాంతాలలో పర్యటిస్తున్న సమయంలో ఆయన కుటుంబ సభ్యులు హత్యచేయబడ్డారని జనరల్ సోసవాన్ ప్రకటించారు.

ఈ హత్య గురించి అంతర్జాతీయ కంట్రోల్ కమీషన్‌కు ఫిర్యాదు చేసామని ధ్యాప్తు జరపవలసినదిగా కమీషన్‌ను కోరామని ఆయన తెలియచేసారు.

ఈ సంఘటనపై ప్రధాన మంత్రి ప్రిన్స్ సౌవన్న ఫౌమా వ్యాఖ్యానిస్తూ ఈ పరిస్థితులలో లావోస్‌లో శాంతి స్థాపన ఎలా సాధ్యం కాగలదని ఎ ఫ్. పి. విలేకరితో అన్నారు.

## చెడ్డి జగన్ కారుపై దౌర్జన్యం

### అంగరక్షకుడు కాల్పులు

### జరపగా 11 మందికి గాయాలు

జార్జ్‌టౌన్ జూన్ 14 (రాయిటర్)

**బ్రిటిష్ గయానా ప్రధాని చెడ్డిజగన్ కారుపై దాడికి పూనుకున్న గుంపుపై ప్రధాని అంగరక్షకుడు కాల్పులు జరిపిన ఫలితంగా పదకొండుమంది గుళ్ళు తగిలాయి.**

ప్రధాని మొన్న పార్లమెంటు భవనం నుండి బయట వస్తుండగా ఈ సంఘటన జరిగింది. మరి 16 మందిని కావగొట్టారు.

పార్లమెంటు భవనం నుండి బయటకు రాగానే విద్యామంత్రి పెడ్రిక్ నూన్‌ను పట్టేలాగి కొట్టినట్టు తెలుస్తున్నది,

ప్రధాని కారుచుట్టు కాల్పులు జరిగిన అనంతరం గుంపులో కొంతమంది నగరంలోని తూర్పు ఇండియన్స్‌ను కొట్టి దోచుకున్నారు.

## ఈ నెల 24 తేదీన జాతీయ టెలెర్స్ సర్వీసు ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 14

కలకత్తా, న్యూఢిల్లీ, బొంబాయి, మద్రాసు నగరాలలో కొత్త టెలిప్రింటర్ ఎక్స్‌ఛేంజీలు నెలకొల్పబడడంతో మనదేశంలో జాతీయ టెలెర్స్ సర్వీసు ఏర్పాటవుతున్నది. ఈ కొత్త ఎక్స్‌ఛేంజిలలో ఈ నెల 24 వ తేదీ నుంచి పని ప్రారంభించబడుతుంది. ఈ సర్వీసులో కొత్త సౌకర్యం ఇది. పూర్వంలా ఏదో ఒక రెండు కేంద్రాల మధ్య నేరాక ఒక కేంద్రంనుంచి వివిధ టెలిప్రింటర్ కేంద్రాలలో తాము ఎంచుకొన్న కేంద్రానికి ఆటోమెటిక్ డయలింగ్ పద్ధతిద్వారా సులువుగా వార్తలు పంపవచ్చును. ఈ కేంద్రాలతో టెలిప్రింటర్ చందాదారులు ఇతర కేంద్రాలకు ఎకాయెకిగా సమాచారం పంపుకోవడానికి వీలు ఉంటుంది.

ఈ టెలెర్స్ సర్వీసు వినియోగించుకొన్నందురు సంవత్సరానికి రూ. 800 చార్జి విధిస్తారు. ఒక కేంద్రంనుంచి మరో కేంద్రానికి వార్తలు పంపడానికి ఆకేంద్రాలమధ్య దూరం అవి పంపడానికి పట్టే వ్యవధులనుబట్టి చార్జీలు విధిస్తారు

## యుద్ధ ఖైదీల విడుదలకు ఫ్రాన్స్, అల్జీరియాల అంగీకారం

పారిస్, జూన్ 14 (రాయిటర్)

ఫ్రాన్స్ అల్జీరియాలలోని 600 మంది యుద్ధ ఖైదీలను విడుదల చేయడానికి ఇరుదేశాలు నిన్నఅంగీకరించినట్టు ఫ్రెంచి వర్గాల వారు అన్నారు.

అల్జీరియాకు ఫ్రాన్స్ ఆర్థిక సహాయం అందజేసే విషయంపై చర్చలు జరుపుతున్న ఇరుదేశాల ప్రతినిధి వర్గాల సమావేశంలో పై నిర్ణయం గైకొన్నారు.


## వైమానికదళ సిబ్బంది రిక్రూట్ మెంట్

భారతీయ వైమానిక దళంలో వివిధ శ్రేణులలో రిక్రూట్ మెంటు జరుగుతోంది.

వయస్సు: 17నుంచి 20సంవత్సరాలు (1—7—1963 తేదీన 20 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలి)

విద్యార్హతలు: మెట్రిక్యులేషన్ గాని దాని తో సమానమైనదిగాని, (సాంకేతిక వృత్తులకు, సైన్సు, మేథమేటిక్సు చదివి ఉండాలి)

దేహస్థితి: ఎత్తు కనీసం: 5 అడుగులు
బరువు కనీసం: 105 పౌన్లు
ఛాతీ కనీసం: 80"—32"

చూపు, వినికిడి ఆరోగ్యం మామూలు స్థాయిలో వుండాలి.

ఎన్నిక: వైమానికదళ సిబ్బంది రిక్రూటింగ్ అధికారి ఇచ్చే పరీక్షలో ఉత్తీర్ణత పొందిన మీదట జరుగుతుంది.

పైన తెలిపిన వాటిని కలిగిన అభ్యర్థులు దిగువతెలిపిన చోట ఆయా సమయాలలో వైమానికదళ సిబ్బంది రిక్రూటింగ్ అధికారి ఎదుట హాజరు కావచ్చును.

నిర్ణీత పరీక్ష లన్నిటికీ కనీసం 3 లేక 4 రోజులు ఉండాల్సి ఉంటుంది. అభ్యర్థులు తమ వ్రాత పరికరాలను వారే తెచ్చుకోవాలి.

డాక్యుమెంటరీ పూర్వపు: ఇంటర్ వ్యూ/సెలక్షను సమయంలో అభ్యర్థులు దిగువతెలిపిన సర్టిఫికేట్లను దగ్గిర ఉంచుకోవాలి.

(ఎ

# తూర్పు పాకిస్తాన్‌కు 500 టన్నుల ఇనుప రేకుల సరఫరా

## తుఫాన్ బాధితుల గృహ పునర్నిర్మాణానికి ఇండియా సహాయం

ఢాకా జూన్ 14 (పి టి ఐ)

**పాకిస్తాన్ అభ్యర్థనపై సుమారు అయిదున్నర లక్షలు విలువచేసే 500 టన్నుల ఇనుపరేకులను కొనుగోలు పద్ధతిపై పెంటవ పరఫరా చేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది**

తూర్పు పాకిస్తాన్‌లో తుఫాన్‌వల్ల నష్టపడిన ప్రాంతాలలో గృహాల పునర్నిర్మాణానికి ఈ రేకు కావలసి ఉంది.

## రాష్ట్రపతి ఎడింబరో పయనం

లండన్, జూన్ 14 (ఎ. ఎఫ్. పి.)

స్కాట్లండ్ తదితర ప్రాంతాలలో ఆరురోజులపాటు పర్యటన జరిపేనిమిత్తం భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న సాయంత్రం ఇక్కడనుండి ఎడింబరో వెళ్ళారు.

కామన్‌వెల్త్ వ్యవహారాల స్టేట్ మంత్రి డెవన్‌షైర్ ప్రభువు రాష్ట్రపతి వెంట వెళ్ళారు.

ఇండియాలోని బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్ గోర్ బూత్, శ్రీమతి శాన్స్, కామన్‌వెల్త్ వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులు కూడా ఆయన వెంట ఉన్నారు.

భారత హైకమిషనర్ శ్రీ యం. సి. చాగ్లా, భారత హైకమిషన్ అధికారులు 21 మందిగూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## మద్రాసు యు. ఎస్. ఐ. ఎస్. కొత్తడైరెక్టరు

మద్రాసు, జూన్ 14

మద్రాసులోని అమెరికా సమాచార కార్యాలయం(యు.ఎస్.ఐ.ఎస్) డైరెక్టరుగా రెంజో వెజిన్‌స్టానే నియుక్తులైన ఎబ్రహోమ్ ఎం. సర్కిన్ జూన్ 18 నాడు మద్రాసు వచ్చారు.

శ్రీ సర్కిన్ అంతర్జాతయ వార్తారంగంలో దీర్ఘానుభవంగల వ్యక్తి. వయస్సు 49 సంవత్సరాలు. కొలంబియా యూనివర్శిటీ (న్యూయార్కు) నుంచి బి. ఏ., యం. ఏ. డిగ్రీలు తీసుకున్నారు. రెండవ ప్రపంచయుద్ధకాలంలో అమెరికా సైన్యం శాలూకు దూరప్రాచ్యదళపు వార్తా విభాగం అధిపతిగా పనిచేశారు. ఈ రంగంలో తొలిసారిగా అప్పుడే ప్రవేశించారు. దానితరువాత మిలటరీ సర్వీసు మానివేసి ఐరోపాలో మార్షల్ పథకాన్ని నిర్వహించిన ఆర్థిక సహకార శాఖ (ఎకనామిక్ కోఆపరేషన్ ఎడ్మినిస్ట్రేషన్) శాలూకు సమాచార విభాగం అధిపతిగా లండన్‌లో పని చేశారు.

శ్రీ సర్కిన్ 1954 లో అమెరికా సమాచార సంస్థ (యు. ఎస్. ఇన్ఫర్మేషన్ ఏజెన్సీ)లో చేరి లండన్‌లో అమెరికాసమాచార కార్యాలయం డిప్యూటీ పబ్లిక్ ఎఫైర్స్ ఆఫీసరుగా పనిచేశారు. కొన్నాళ్ళు వాషింగ్టన్‌లో పనిచేసిన తరువాత 1961–62 లో ఫారిన్ ఇన్‌స్టిట్యూట్‌ల్ విదేశాంగ విధానంగురించి సీనియర్ ఆఫీసర్ల కోసం ఏర్పాటు చేసిన కోర్సులో శిక్షణ పొందారు.

ఇండియా (మద్రాసు) వచ్చే ముందు శ్రీ సర్కిన్ 1968 ఫిబ్రవరిలో వెనుకటి కిక్కడ దేశాలకు అధునిక విజ్ఞానం పొందేక శాస్త్రం ఉపయోగపడేలాగా చేసే మార్గాలు అన్వేషించటానికి ఐక్యరాజ్య సమితి జరిపిన సభలో పాల్గొన్న అమెరికా ప్రతినిధి వర్గానికి ఇన్ఫర్మేషన్ డైరెక్టరుగా పనిచేశారు. ఈ 17 రోజుల సభ సందర్భంలో వివిధ దేశాల ప్రతినిధులు వివిధ అంశాల మీద సమర్పించిన 200 పత్రాలతో కూడిన 12 సంపుటాల గ్రంథ ప్రచురణకు శ్రీ సర్కిన్ పర్యవేక్షకులుగా కూడా ఉన్నారు.

శ్రీ సర్కిన్ 1948లో అమెరికా నుంచి జపాన్ వెళ్ళు మార్గంలో ఢిల్లీలో కొన్నాళ్లు, కలకత్తాలో కొన్నాళ్ళు ఉన్నారు.

సర్కిన్ దంపతులకు నల్గురు సంతానం. ఇంతవరకూ మద్రాసు యు.ఎస్.ఐ.ఎస్. డైరెక్టరుగా ఉన్న రెంజో వెజిన్ వాషింగ్టన్‌కి బదిలీ అయినారు.

## అమెరికాలో ఇండియా వ్యతిరేక తపట్ల మెహతా విచారం

వాషింగ్టన్, జూన్ 14 (రాయిటర్)

ఇండియాకు వ్యతిరేకమైన రాజకీయ పక్షపాతం పెక్కు అమెరికా వర్గాలలో కానవచ్చినందుకు తనకు బాధకలిగినదని అమెరికాలోని మాజీభారత రాయబారి శ్రీజి.ఎల్. మెహతా వాషింగ్టన్‌పోస్టుకు లేఖ వ్రాశారు.

భారత, పాకిస్తాన్ సంబంధాలు ఈరెండింటిని విడివిడిగా అమెరికా సంబంధాలపై వ్యాఖ్యానిస్తూ ఆయన పైవిధంగా వ్రాశారు.

## మాక్మిలన్, కెన్నెడీలతో చర్చలకు ఆస్ట్రేలియా ప్రధాని పయనం

కలకత్తా, జూన్ 14 (పి. టి. ఐ.)

ఆస్ట్రేలియా ప్రధానమంత్రి సర్ రాబర్ట్ మెంజీస్ లండన్ వెడుతూ గతరాత్రి ఇక్కడ డమ్‌డమ్ విమానాశ్రయంలో ఆగారు.

యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో ప్రవేశానికి బ్రిటన్ యత్నం వైఫల్యం వల్ల ఏర్పడ్డ పరిస్థితి గురించి రాబర్ట్ మెంజీస్ లండన్‌లో బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌తో చర్చలు జరుపుతారని ఆస్ట్రేలియా ప్రధాని పత్రికా కార్యదర్శి విమానాశ్రయం వద్ద విలేకరులతో చెప్పారు.

అంతర్జాతీయ పరిస్థితి, ఆగ్నేయాసియా వ్యవహారాలపై కూడా ఆయన బ్రిటిష్ ప్రధానితో చర్చలు జరుపుతారు.

రాబర్ట్ మెంజీస్ తిరుగు ప్రయాణంలో అమెరికాలో ప్రెసిడెంట్ కెన్నెడీని, కెనడాలో ప్రధాని పెర్సన్‌ను కలుసుకోగలరని పత్రికా కార్యదర్శి పేర్కొన్నారు.

## ఐహారి గ్రామానికి బ్రహ్మపుత్రి ముంపు ప్రమాదం

గౌహతి, జూన్ 14 (పి. టి, ఐ.)

బ్రహ్మపుత్రానదికి ఉత్తర గట్టున్న బార్‌పేటకు దక్షిణంలోని ఐహారి గ్రామం యిప్పుడు వరదప్రమాదానికి గురియైనట్టు యిక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తూది.

వరదలవల్ల కారాబారినుండి కాళీ చేసినవారు గాక, యిక్కడ 6000 కుటుంబాల ప్రజలు ఉన్నారు.

మరికొన్ని ప్రాంతాలు కూడా బ్రహ్మపుత్రానది వరదల భయానికి గురియైనయి.

గతవారంరోజుల్లో దినాలనుండి ఎడతెరిపి లేక కురుస్తున్న వర్షాలవల్ల బ్రహ్మపుత్ర నది నీటిమట్టం పెరిగింది. గౌహతివద్ద, నిన్నటికంటే నేడు రెండు అడుగులు పెరుగుదల కనిపిస్తూంది.

## ముక్కుందు మహిళలు మరింత ప్రముఖ పాత్ర వహించే అవకాశం

### ఆచార్య వినోబా భావే ఉద్ఘాటన

కలకత్తా, జూన్ 14 (పి. టి ఐ)

భవిష్యత్తులో మహిళలు ఇండియాలోనేకాక యావత్ప్రపంచంలో అత్యంత ప్రధాన పాత్ర నిర్వహించ గలరని భూదాన నాయకుడు ఆచార్య వినోబా భావే నేడిక్కడ అన్నారు.

దక్షిణ కలకత్తాలోని ఒక స్త్రీల పార్కులో ప్రార్థన సమావేశంలో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

అహింసాయుత పద్ధతులలో పునర్నిర్మింప బడుతున్న సమాజంలో మహిళలు కీలక ప్రాధాన్యం వహించ గలరని, ఈ నాడు కొంత అణచివేయబడే ఉన్నప్పటికీ భారతదేశ సంస్కృతి స్త్రీకి గర్వకారణమైన స్థాన మిచ్చిందని శ్రీ వినోబా అన్నారు.

మీరిపారి కలకత్తాలో ప్రభుత్వ అతిథిగా ఉన్నారేమిటని ప్రశ్నించగా నేను చేస్తున్న ప్రజాసేవకు ప్రభుత్వ మీవిధంగా సత్కారం చేస్తున్నదని, ప్రభుత్వ అతిథిగా ఉన్నా లేకున్నా తనకు రెండూ సమానమేనని భూదాన నాయకుడు సమాధానం చెప్పారు

## ఢిల్లీలో జోర్డాన్ వాణిజ్య ప్రతినిధివర్గం చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 14. (పి టి ఐ)

బుధవారం నాడు ఇక్కడకు వచ్చిన జోర్డాన్ వాణిజ్య ప్రతినిధి వర్గం నిన్న వాణిజ్య మంత్రిత్వ శాఖతో చర్చలు ప్రారంభించింది.

ప్రతినిధి వర్గ సభ్యులు, వాణిజ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ రంగనాథన్ సుకలనికొని, తదనంతరం వాణిజ్య శాఖ ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు. ఈ చర్చలు నేడు కూడా కొనసాగుతాయి.

అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షాను ప్రతినిధి వర్గ సభ్యులు కలసుకోగలరని తెలుస్తున్నది.

ఈ ప్రతినిధివర్గం ఇండియాలో గడిపే వారం రోజులలో ఢిల్లీ పరిసరాలలో కొన్ని పరిశ్రమలను సందర్శించ గలరని భావిస్తున్నారు. ప్రతినిధి వర్గ సభ్యులు ఆగ్రా, బొంబాయి. కూడా సందర్శించ గలరని అనుకొంటున్నారు.

## తెలంగాణ ద్రావిడసంఘం

హైదరాబాద్, జూన్ 14

తెలంగాణ ద్రావిడసంఘం అధ్యక్షుడు శ్రీ పప్పు సోమసుందరానికి ఈనెల 16 వ తేదీ సాయంత్రం 4 గంటలకు చిక్కడ్‌పల్లి సంఘ కార్యాలయ ఆవరణలో సన్మానం జరుగుతుంది. శ్రీ గంటి బాల పరమేశ్వరరావు అధ్యక్షతన తెలంగాణ ద్రావిడసంఘం ఈ సన్మానం ఏర్పాటు చేస్తోంది.

ఈసంఘ భవనానికి ఈనెల 17వ తేదీ ఉదయం ఆయ నశంకుస్థాపన చేస్తారు,



రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. ఎమ. శ్రీనగేశ్ ఇటీవల నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలో పర్యటన జరిపిన సందర్భంలో జూన్ 9వ తేదీన రామగుండం పవర్ హౌస్‌ను సందర్శించినప్పటి దృశ్యం

## నిర్బంధ పొదుపు పథకం నుండి కార్మికుల మినహాయింపుకై మజ్దూర్ సభ అభ్యర్థన

### ప్రత్యామ్నాయంగా ప్రావిడెంట్ ఫండ్ విరాళం హెచ్చించాలని సూచన

బొంబాయి, జూన్ 14 (పి.టి.ఐ.)

పరిశ్రమలలో కార్మికులకు సంబంధించినంత వరకూ నిర్బంధ పొదుపు పథకాన్ని ఉపసంహరించాలని హిందీ మజ్దూర్ సభ వర్కింగ్ కమిటీ నేడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ నిర్బంధ పొదుపు పథకానికి బదులు ప్రావిడెంట్ ఫండ్ విరాళాల్ని పెంచవలసినదని ఈ కమిటీ సూచించింది.

ప్రావిడెంట్ ఫండ్ విరాళాల్ని పెంచే పక్షంలో ఆ భావం కార్మికులకూ సమానంగా పడుతుందని ఈ కమిటీ తన తీర్మానంలో పేర్కొన్నది.

ఈ సమస్యను పరిశీలించడానికి త్రైపాక్షిక సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఈ కమిటీ సూచించింది.

దేశ రక్షణ భాగంలో కార్మికులు తమ భాగాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉండాలని కార్మిక వర్గానికి ఈ కమిటీ సూచించింది.

## గోవాలో తొలగించిన ఉపాధ్యాయులకు తిరిగి ఉద్యోగాలు

పాంజిమ్, జూన్ 18 (పి.టి.ఐ)

గోవాలో ప్రభుత్వం తీసుకున్న స్థానిక పాఠశాలలలో పనిచేస్తున్న 1,200 మంది ప్రాథమిక ఉపాధ్యాయులను తిరిగి సర్వీసులలో ఉంచటానికే గోవా ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

గోవాలో విద్యా సంస్కరణలు జరపటంపై ఝూకమిటీ చేసినసిఫారసుల దృష్ట్యా ఉద్యోగానికి యోగ్యత కల్పించే పరీక్షలో కృతార్థులుకాని అనేకమంది ఉపాధ్యాయులను ఉద్యోగాలలోనుండి తొలగిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీచేసింది.

దీని ఫలితంగా కేంద్ర పాలిత ప్రాంతంలోని ప్రాథమిక ఉపాధ్యాయులందరూ ప్రభుత్వం ఈ ఉత్తర్వును ఉపసంహరించుకో వలసిందిగా కోరుతూ కల్లోలం లేవదీశారు. దాదాపు మూడు వందల మంది ఉపాధ్యాయులు నిన్నా, ఈ రోజు, పాంజిమ్ సచివాలయం ఎదుట తమ కష్టాలపై ప్రభుత్వం నిర్ణయాన్ని కోరుతూ బైఠాయింపు సమ్మె చేశారు.

ప్రభుత్వం తన నిర్ణయాన్ని తెలియచేస్తూవిడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో ఈ విధంగా ఉన్నది.

"గోవా విముక్తి అనంతరం ప్రభుత్వం తీసుకున్న ప్రధాన చర్యలలో ఒకటి కేంద్ర పాలిత ప్రాంతంలో ప్రాథమిక విద్యకు ప్రధాన బాధ్యత స్వీకరించటం ప్రైవేటు యాజమాన్యంలో ఉన్న పెక్కు ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం తీసుకున్నది.

గోవాలో విద్యారంగాన్ని ఉన్న పునర్వ్యవస్థీకరించటంపై ఝూ కమిటీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ప్రైవేట్ రంగంలో ఉన్న పలువురు ప్రాథమిక ఉపాధ్యాయులు తగిన విద్యార్హత లేనివారేకాక సరియైన శిక్షణపొందక లేనివారుగాఉన్న కారణం దృష్ట్యా పనివారి విద్యాబోధన భాధ్యతను బాగా విద్యార్హతలు కలిగి, సరియైన శిక్షణపొందిన ఉపాధ్యాయులకు అప్పగించటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. అని సూచించటం జరిగింది.

ఇంకా ఆ పత్రికా ప్రకటనలో ఇలా ఉన్నది;

## యెమన్‌కు సమితి పరిశీలకుల రాక

కైరో, జూన్ 14 (రాయిటర్)

స్వీడన్‌కు చెందిన జనరల్ కార్ల్ గోస్టావ్ హార్న్ నాయకత్వంలో ఐక్యరాజ్య సమితి పరిశీలకులు ఆరుగురు నిన్న మధ్యాహ్నం సనా (యెమన్) చేరినట్టు మధ్య ప్రాచ్యవార్తా సంస్థ ప్రకటించింది

యెమన్–సౌదీ అరేబియా సరిహద్దుల పర్యవేక్షణకై మరి 70 మంది సమితి పరిశీలకులు వచ్చే వారం రాగలరని భావిస్తున్నట్టు వార్తా సంస్థ పేర్కొన్నది.

## రష్యాకు బ్రిటిష్ చమురు శుద్ధి యంత్రాలు

మాస్కో, జూన్ 14 (రాయిటర్)

సోవియట్ యూనియన్ బ్రిటన్ నుండి 10 కోట్ల 89 లక్షల పౌన్లు విలువ చేసే చమురు శుద్ధి కర్మాగార యంత్రాలను కొనుగోలు చేయాలని కోరుతున్నదని బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సన్ ఇక్కడ చర్చల అనంతరం నిన్న పేర్కొన్నారు.

సోవియెట్ విదేశ వాణిజ్య మంత్రి శ్రీ నికొలాయ్ పత్రొలిచెవ్‌తో సమావేశమైన తర్వాత శ్రీ విల్సన్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, చమురు శుద్ధికర్మాగారానికి, అవసరమైన అన్ని యంత్రాల కొనుగోలుకై బ్రిటిష్ పారిశ్రామిక వేత్తలతో సంప్రతింపులు సాగించాలని సోవియెట్ వాణిజ్య శాఖాధికారులు ఆతృత చూపుతున్నారని అన్నారు.

రష్యానుండి బ్రిటన్‌కు నూనె సరఫరా విషయంతో ఈ యంత్రాల జేరానికి సంబంధంలేదనీ, రొఖ్యం చెల్లించేదీ లేక కొంత అప్పు పెట్టేవిషయం వారు పేర్కొన లేదని శ్రీ విల్సన్ చెప్పారు.

రష్యన్లు ఎందు వల్ల ఈ యంత్రాలను బ్రిటన్ నుండి కొనుగోలు చేయాలని కోరుతున్నారని ప్రశ్నించగా, ఉమ్మడి మార్కెట్ చర్చలలో బ్రిటన్ విఫలమవుతున్నందున, బ్రిటిష్ వాణిజ్యాభివృద్ధికి తోడ్పడడం వారి అభిమతం కావచ్చునని తాను భావిస్తున్నట్టు శ్రీ విల్సన్ జవాబు చెప్పారు.

## వివిధ దేశాల జర్నలిస్టులకు రాయిటర్ విందు

లండన్, జూన్ 14 (రాయిటర్)

అంతర్జాతీయ పత్రికారంగానికి చెందిన 100 మంది ప్రముఖ జర్నలిస్టుల గౌరవార్థం రాయిటర్ వార్తా సంస్థ నిన్నరాత్రి ఏర్పాటు చేసిన విందుకు రాణి ఎలిజబెత్ ఎడింబరో డ్యూక్ హాజరైనారు. ఈవిందుకు హాజరైన ప్రముఖ జర్నలిస్టులలో "సకాల్" (పూనా) చీఫ్ ఎడిటర్ డాక్టర్ ఎన్. వి. పరులేకర్, డాన్ (కరాచీ) ఎడిటర్ శ్రీ అల్తాఫ్ హుసేన్, పాకిస్తాన్ ఆబ్సర్వర్ ప్రెస్ అడ్మినిస్ట్రేటర్ శ్రీ ఎ.కె. ఖురేషి, సింహళ అబ్సర్వర్ న్యూస్ పేపర్, టైర్సన్ సి.జి.ఎ.ఎల్. విక్రమసింగె, కలకత్తా అమృతబజార్ పత్రిక, ఎడిటర్ శ్రీ టి.కె. ఘోష్ ఉన్నారు.

## పెకింగ్‌లో పాకిస్తాన్ సమాచార కేంద్రం త్వరలో ఏర్పాటు

రావల్పిండి, జూన్ 14 (పి. టి. ఐ.)

పాకిస్తాన్ పెకింగ్‌లో త్వరలో సమాచార కేంద్రం నెలకొల్పగలదని నేడు ఇక్కడ ప్రకటించడం జరిగింది.

టోక్యోలో పాకిస్తాన్ సమాచార శాఖను విస్తరించడంకూడా జరుగుతుంది.

## పరస్పర విమర్శలుమాని ప్రపంచ దేశాలు సహకరించుకొనడం అవసరం

### లండన్ సభలో రాష్ట్రపతి ఉద్బోధ

లండన్, జూన్ 14. (రాయిటర్)

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్నరాత్రి ఎలిజబెత్ రాణి, ఎడింబరో డ్యూక్ లకు విందు చేశారు

కెన్సింగ్‌టన్ ప్యాలెస్ గార్డన్‌లో భారత హైకమిషనర్ అధికార నివాస గృహంలో జరిగిన విందుకు ప్రధాని హెరల్డ్ మాక్మిలన్, కామన్‌వెల్త్ వ్యవహారాల మంత్రి డంకన్ శాన్స్, అడ్మిరల్ ఎర్ల్ మౌంట్ బాటన్, తదితరులు హాజరైనారు.

అంతకుముందు సాయంకాలం పూట రాష్ట్రపతి రాయల్ కామన్‌వెల్త్ సొసైటీ కార్యాలయంలో కామన్‌వెల్త్ సంఘాలు సంయుక్తంగా ఏర్పాటుచేసిన సన్మాన సభకు హాజరైనారు.

అక్కడ ప్రసంగిస్తూ రాష్ట్రపతి ప్రతి దేశం ఇతర దేశాలకు తోడ్పడాలని సూచించారు. పరస్పరం విమర్శించుకొనడంవల్ల ప్రయోజనం లేదని, తమ మధ్యఉన్న విభేదాలు తొలగించుకోడానికి యత్నించాలని ఆయన ఉద్బోధించారు.

ఇండియా గురించి ప్రస్తావిస్తూ ఆదేశంలో శాంతియుత విప్లవం వస్తున్నదని అన్నారు. విభిన్నమత విశ్వాసాలు కల 456కోట్ల జనం మధ్య ఐక్యత సాధించగలగటం సామాన్య విషయం కాదు.

ఇండియాలో అన్నిమతాలను సహించడమే గాక, అర్థం చేసుకోవడం కూడా జరుగుతున్నది. సత్యాన్ని గుర్తు తీసుకున్న మతమేదీ ఉండదు ఈ యథార్థాన్ని భారత రాజ్యాంగం గుర్తించింది కనుకనే ఎవరికిష్టమైన మతాన్ని వారు అవలంబించడానికి స్వేచ్ఛనిచ్చింది.

### సమాజంలోనం వ్యక్తిని బలిచేయరాదు

ఇండియాకు ప్రజాస్వామ్యంలోను, సమాజంలోనం వ్యక్తిని బలిచేయరాదన్న సిద్ధాంతంలోను విశ్వాసమున్నది.

ప్రజల ఆర్థిక పరిస్థితిని బాగుపరచుకోడానికి కూడా ఇండియా కృషి జరుపుతున్నదని అన్నారు.

రాష్ట్రపతికి ఈస్ట్ ఇండియా అసోసియేషన్ ప్రెసిడెంట్ రాయల్ కామన్‌వెల్త్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ అయిన లార్డ్ స్పెన్స్ స్వాగతం చెప్పారు,

మధ్యాహ్నంపూట రాష్ట్రపతి సెయింట్ జేమ్స్ ప్యాలెస్‌లో లండన్ కౌంటీ కౌన్సిల్, మేయర్, ఆల్డర్‌మెన్, కౌన్సిలర్లు, సన్మానించారు.

అంతకుముందు రాష్ట్రపతి మార్ల్‌బరో భవనంలో డంకన్ శాన్స్ ఇచ్చిన విందుకు హాజరైనారు.

## "వైరమో, విలీనీకరణమో తేల్చుకోవాలి"

### పి ఎస్ పి కి శ్రీ లోహియా పిలుపు

బొంబాయి, జూన్ 14 (పి.టి.ఐ.)

సోషలిస్టుపార్టీ నాయకులు, ప్రజా సోషలిస్టు పార్టీ (అధ్యక్షులు లేదా కార్యదర్శులు)లిసి ఒకడిర్టు శాలిక చర్చ సాగించి దాని చివరలో "ఉభయపక్షాల మధ్య శాశ్వతమైన వైరమో, లేదా విలీనీకరణమో" నిశ్చయించు కోవడం జరగాలని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా నేడిక్కడ సూచించారు.

పి. ఎస్. పి. నాయకత్వంలో కలిగిన పరిణామం దృష్ట్యా, సోషలిస్టు విలీనీకరణం అవకాశాలపై పత్రికా విలేఖరుల సమావేశంలో అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ లోహియా పై విధంగా అన్నారు.

విలీనీకరణం జరగని పక్షంలో ఏ ప్రత్యేకరంగంలోనైనా జరిగే సంయుక్త చర్యకై సోషలిస్టుపార్టీ పి.ఎస్.పి.తో పొత్తు కుదుర్చుకోవడం జరుగదు. అని కూడా డాక్టర్ లోహియా స్పష్టం చేశారు. విలీనీకరణ జరగకపోతే నేను పి ఎస్ పి. విచ్ఛేదవాదిని పూనుకోగలనని స్పష్టంగా గ్రహించాలి అని ఆయన హెచ్చరించారు

ఉత్తరప్రదేశ్‌లోని ఉభయ పక్షాల శాసనకర్తలు అవలంబించిన సోషలిస్టు–పార్టీ ప్రణాళికను పి, ఎస్, పి. ఆమోదించినట్లయితే ఉభయపార్టీల ఏకీకరణం సాధ్యంకాగలదని శ్రీ లోహియా పునరుద్ఘాటించారు.

భోపాల్‌లో ఇటీవల పి. ఎస్. పి. జాతీయ మహా సభలలో ఆమోదించిన తీర్మానం పురస్కరించుకుని పార్లమెంటులో పి. ఎస్. పి. ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రవేశపెడితే తనపార్టీ దాన్ని బలపరచగలదని మరోప్రశ్నకు సమాధానంగా శ్రీ లోహియా తెలియజేశారు.

పునఃప్రారంభమయ్యే లోక్ సభ సమావేశం మొదటిరోజునె పి. ఎస్, పి. అట్టి తీర్మానాన్ని ప్రవేశపెట్టగలదని ఆయన ఆశిస్తూ ఆ తీర్మానం కూడా కేవలం ఒకేఒక్క వాక్యం ఉండాలనీ. అందులో ఏ కారణాలు చూపరాదనీ అన్నారు.

ఉపఎన్నికలలో అపజయాల ఫలితంగా తమ ప్రభుత్వం రాజీనామా చేయాలని ప్రతిపక్షం చెస్తున్న ఒత్తిడిని గురించి ప్రధానమంత్రి నెహ్రూ నిన్న మద్రాసులో చేసిన ఉపన్యాసం గురించి శ్రీ లోహియా ప్రస్తావిస్తూ, ఉత్తర ప్రదేశ్ ఉప ఎన్నికల ఫలితాలు, తన ప్రభుత్వం, తన నాయకత్వాలపై తీర్పు చెప్పగలవని శ్రీ నెహ్రూ చాలాసార్లు అన్నారని పేర్కొన్నారు. కాబట్టి, మొత్తం ప్రభుత్వం కాకపోయినా, కనీసం ప్రధానమంత్రి అయినా తన పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నిక కావటానికి ప్రయత్నించాలి అని శ్రీ లోహియా అన్నారు.

భాషా సమస్యపై సోషలిస్టు నాయకుడు మాట్లాడుతూ, అనేక ప్రత్యామ్నాయ మార్గాలద్వారా ప్రస్తుతం ఒక జాతీయభాషను నిర్ణయించుకోవచ్చు అని అన్నారు దీనికి, హిందీ యేతర భాషలవారి హక్కుల సంరక్షించటం ద్వారా హిందీకే అగ్రస్థానం ఇవ్వాలని శ్రీ లోహియా అభిప్రాయం. ఇది హిందీయేతర ప్రాంతాల వారికి సమ్మతం కాని పక్షంలో,ఆయన,బహూ భాషాయుత కేంద్రాన్ని సమర్థించారు. ఇకపోతే మూడో పద్ధతి హిందీ భాష మాట్లాడే వారికి సమ్మతంగా ఉన్న ఏ ప్రాంతీయ భాషనైనా జాతీయభాష పరిగణించవచ్చును అయితే ఈ భాషను హిందీయితర ప్రాంతాలవారందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలి" అని ఆయన అడిగారు.

## జనసంఘం అధ్యక్షునిగా ఘోష్ ఎన్నిక

అలహాబాద్, జూన్ 14 (పి.టి.ఐ.)

భారతీయ జనసంఘం శాశ్వతాధ్యక్షునిగా శ్రీ దేవ్‌ప్రసాద్ ఘోష్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

భారతీయ జనసంఘ కార్యవర్గ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

గత నెలలో కాన్పూరు వద్ద జరుగు ప్రమాదంలో రఘువీర మరణించిన కారణంగా ఈ ఎన్నిక జరిగింది.

1954 నుండి 1960 వరకూ శ్రీ ఘోష్ జనసంఘం అధ్యక్షులుగా పని చేసారు. 69 సంవత్సరాల వయస్సుగల ఈ నాయకుడు బెంగాల్ రాష్ట్ర శాఖకు కూడా అధ్యక్షులుగా ఉన్నారు.

కార్యవర్గం ఒక నిమిషం మౌనం పాటించి మాజీ అధ్యక్షుడు రఘువీరకు శ్రద్ధాంజలి ఘటించింది.

## బొకారో ప్రాజెక్టుపట్ల అన్నివర్గాల ఇతోధిక శ్రద్ధాసక్తుల ఆవశ్యకత

### భారత వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ భరత్‌రామ్ విజ్ఞప్తి

కలకత్తా, జూన్ 14 (పి.టి.ఐ.)

దేశ భవిష్యదార్థిక వ్యవస్థ పటిష్టతకు మూలాధారం కాగల బొకారో ప్రాజెక్టుకు అన్ని వర్గాలవారు అధిక ప్రాముఖ్యతనీయాలని భారత వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ భరత్‌రామ్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

ఇంజనీరింగ్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ శ్రీ భరతరాం పై విధంగా విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ రంగంలో నిర్మించడం జరుగుతుందన్న కారణంగా నిర్లక్ష్యం వహించడం తగదని, ప్రయివేటురంగం కూడా ఈ ప్రాజెక్టుపట్ల శ్రద్ధవహిస్తున్నదని శ్రీ భరత్‌రాం అన్నారు.

దేశంలో అధిక పరిమాణంలో ఉక్కు అవసరమైఉన్నదనీ ఈ ప్రాజెక్టు వల్ల దేశీయ ఇంజనీరింగ్ పరిశ్రమల అవసరాలు తీరగలవని కూడా ఆయన అన్నారు.

## డాక్టర్ రాధాకృష్ణన్‌కు లండన్ పత్రిక స్వాగతం

లండన్, జూన్ 14

భారత రాష్ట్రపతిడాక్టర్ రాధాకృష్ణన్ బ్రిటన్ సందర్శన "ఇతర కామన్‌వెల్త్ దేశాల అధిపతులు ఈ విధంగా సందర్శించడానికి నాందికాగలదు" అని ఈ వెనింగ్ న్యూస్‌స్టార్ పత్రిక సంపాదకీయం వ్రాసింది.

ఈ సందర్భంలో అధికారలాంఛనాలతో అన్ని జరగవలసి ఉన్నప్పటికీ డాక్టర్ రాధాకృష్ణన్ పర్యటనలో రాజకీయ ప్రాముఖ్యం కూడా ఉన్నదని ఈ పత్రిక సంపాదకీయం వ్రాసింది.

ఈ పత్రిక ఇంకా ఇలా పేర్కొన్నది.

"రెండేళ్ళక్రితం బ్రిటిష్ రాణి ఇండియా సందర్శించినప్పుడు లాంఛనంగా రాష్ట్రపతిని బ్రిటన్ ఆహ్వానించారు. కాని కేవలం లాంఛనాలతోటి సంతృప్తిచెందక, ఆయన ఇక్కడఉన్న కాలంలో ఇండియా, బ్రిటన్‌లమధ్య కామన్‌వెల్త్ సంబంధాలను పటుతరం చేయడానికి ఆయన తప్పక ప్రాముఖ్యమిస్తారు."

డాక్టరు రాధాకృష్ణన్ మంచిమనిషిగా డంబరుడు భారతదేశంలోని మంచికి ఆయన చిహ్నం అని ఈ పత్రిక తెలుపుతున్నది.

## న్యూఢిల్లీకి ప్రధాని పయనం

మద్రాస్, జూన్ 14 (పి.టి.ఐ)

మద్రాస్‌రాష్ట్రం, పుదుచ్చేరిలలో మూడురోజులు పర్యటించిన అనంతరం ప్రధానిజవహర్ నేటి ఉదయం ఇక్కడి నుండి న్యూఢిల్లీ వెళ్ళారు. కేంద్ర ఉక్కు, పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఆయన వెంట ఉన్నారు.

మద్రాస్ గవర్నర్ శ్రీ విష్ణురామ్ మెథీ. ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ తదితర మంత్రులు విమానాశ్రయంలో ప్రధానికి వీడ్కోలు తెలిపారు.

# కడపలో 20 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్

## ఈ నెల 17వ తేదీన ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జూన్ 14

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రానికి సహాయక కేంద్రంగా కడపలో ఏర్పాటైన 20 కిలోవాట్ల మీడియమ్ వేవ్ ట్రాన్స్మిటర్ కేంద్రం నుంచి ఈనెల 17వ తేదీ నుంచి ప్రసార కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.

ఆరోజు ఉదయం 7 గంటలకు జరిగే ప్రారంభోత్సవ సమావేశానికి రేడియో సమాచార శాఖ మంత్రి జాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి ఈ కేంద్రానికి ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ ప్రారంభోత్సవ సమావేశం కడపలో రామకృష్ణ ఉన్నత పాఠశాలలో జరుగుతుంది.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఆకాశవాణి అభివృద్ధి కార్యక్రమాలలో అతి ప్రధానమైన మీడియమ్ వేవ్ ఈ ప్రణాళికలో ఒక భాగంగా అనుబంధ రేడియోగ్రీ కేంద్రంతోపాటు ఇక్కడుంటు ఈట్రాన్స్మిటర్లను ఏర్పాటు చెయ్యటంజరిగింది. మీడియమ్ వేవ్ ప్రణాళిక క్రింద దేశంలో 59 ట్రాన్స్మిటర్లను ఏర్పాటు చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. ఇందులో ఇప్పటికే 30 అధిక శక్తిగల మీడియమ్ ట్రాన్స్మిటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో ఒకటి ఇప్పుడు కడపలో ఏర్పాటైన కేంద్రం.

మిగతా 21 ట్రాన్స్మిటర్లు తక్కువ శక్తిగలవి. ఇవి ఆకాశవాణి మగత కార్యక్రమాలు, వివిధభారతి కార్యక్రమాలు వినగోరే పట్టణప్రాంత శ్రోతలకు ప్రత్యామ్నాయ మార్గాలు కల్పించడానికి ఉద్దేశించబడినాయి.

ఈ క్రొత్త కేంద్రం మూలంగా ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ప్రసారం చేసే కార్యక్రమాలు రాయలసీమ ప్రాంతంలోకూడా వినిపించే అవకాశం కలుగుతుంది. దీనికి అనుబంధంగా ఉన్న రేడియోగ్రీ కేంద్రం సహాయంతో వార్తలు జాతీయ కార్యక్రమాలు, అందరికీ ఆసక్తికరమైన ఇతర కార్యక్రమాలు రికార్డు చేస్తారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఆకాశవాణి కేంద్రాలు — ఒకటి హైదరాబాదులో మరొకటి విజయవాడలో — రెండు మాత్రమే ఉన్నాయి. హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న ట్రాన్స్మిటరు స్థానే అధిక శక్తిగల మీడియమ్ వేవ్ ట్రాన్స్మిటరును నెలకొల్పడానికి, విశాఖపట్టణంలో ఒక సహాయక మీడియమ్ వేవ్ ట్రాన్స్మిటర్ నెలకొల్పడానికి తలపెట్టబడింది. విశాఖపట్నంలో ఈ క్రొత్త ట్రాన్స్మిటర్ ఏర్పాటు పూర్తి కావస్తున్నది. హైదరాబాద్ కేంద్రానికి సంబంధించిన పని త్వరలోనే ప్రారంభిస్తారు.

కడప కేంద్రం నుంచి కార్యక్రమాలు మీడియమ్ వేవ్—252.1 మీటర్లపై వినవచ్చును.

# 'బొంబాయి సమాచార్' దినపత్రికలో కార్మికుల బైఠాయింపు సమ్మె

బొంబాయి, జూన్ 14 (పి. టి. ఐ.)

బొంబాయి నగరంలో మిక్కిలిపురాతనమైన గుజరాతీ దినపత్రికలో బొంబాయి సమాచార్ ముద్రణాలయ కార్మికులు నెల రోజుల క్రిందట ప్రారంభించిన సమ్మెను గత జూన్ నెలలో విరమించి తిరిగి నాటి సాయంత్రమే "బైఠాయింపు సమ్మెను ప్రారంభించినట్టుగా శ్రీశామా బొంబాయి సమాచార్ మేనేజింగ్ డైరెక్టరు నేటి దినం ప్రకటించారు.

ప్రెస్ కార్మికులలో ఒకరిని పనినుండి తొలగించినందుకు, 160మంది ప్రెస్ కార్మికులు ఆకస్మాత్తుగా సమ్మెను ప్రారంభించటంవల్ల మే నెల 9వ తేదీ నుండి "బొంబాయి సమాచార్" పత్రిక వెలువడటం లేదు.

జూన్ 10వ తేదీనాడు కార్మికులు ఎట్టి షరతులుకూడా లేకుండా పనిలో ప్రవేశించి పగటి షిఫ్టులో పని చేశారని శ్రీ శామా చేసిన ప్రకటనలో వివరించారు. నాటి పత్రికలో ప్రచురించటానికి కంపోజు చేసిన వ్యాసంలో సమ్మెదారులు ఎట్టి షరతులు కోరకుండా పనిలో ప్రవేశించారని వ్రాసిన వాక్యానికి వారు అభ్యంతరం తెలిపారు.

"ఇతరుల ఆదేశాలను బట్టి వ్యాసమును మార్చుటం సమ్మతంకాదు" అని వ్యాసం వ్రాసిన సంపాదకులు పట్టుబట్టారు ఈ వ్యాసాన్ని ఉపసంహరించే వరకు, కార్మికులు పనిచేయకూడదని ప్రెస్ ఉద్యోగుల యూనియన్ జనరల్ సెక్రటరీ శ్రీ ఆర్. జె. మెహతా వెల్లడించారు.

# ముఖ్యమంత్రి సంతకం ఫోర్జరీ కేసు

## సెషన్స్ విచారణకు నివేదిస్తూ మేజిస్ట్రేట్ తీర్పు

ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాద్ జూన్ 14

నగరమూడవ మేజిస్ట్రేట్ శ్రీ వి. యాదగిరిరావు ఫోర్జరీ, మోసం నేరాల క్రింద వి.వి. మహేశ్వర్ అనే ఇవ్వక్తిని నేడు సెషన్స్ విచారణకు పంపారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ప్రేమ్ నగర్ (జూబిలీహిల్స్)లో ఉండె పి. వి. మహేశ్వర్ అన్నవ్యక్తి, సైబిల్ కల్చరల్ రిసెర్చ్, శిక్షణా సంస్థలో తనకు ఉద్యోగం ఇవ్వవలసిందిగా సిఫారసు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి పంతకం ఫోర్జరీచేసి ఒక లేఖ తీసుకువెళ్ళారు.

మేజిస్ట్రేట్, నిందితుడు మహేశ్వర్‌ను ఇండియన్ పీనల్‌కోడ్ సెక్షన్ 468 (మోసగించటానికి ఫోర్జరీ సృష్టించటం) సెక్షన్ 469 (ప్రతిష్ఠకు భంగం కలిగించే ఉద్దేశ్యంతో ఫోర్జరీచేయటం) సెక్షన్ 471 (ఫోర్జరీ పత్రాన్ని యథార్థమైన దానినిగా వినియోగించటం) క్రింద మహేశ్వర్‌పై నేరాన్ని నిర్ణయించారు.

మహేశ్వర్ ఈ ఫోర్జరీ లేఖతో సంస్థ డైరెక్టర్‌ను కలుసుకుని ఈ లేఖను ఆయనకు ఇచ్చినట్టు ప్రాసిక్యూషన్ నేరాలోపణ చేసింది. ముఖ్యమంత్రి సిఫారసుతో లేఖ ఎట్లు సంపాదించావని డైరెక్టర్ నిందితుని అడిగినమీదట, అతను, ముఖ్యమంత్రి నివాసం గ్రీన్‌ల్యాండ్స్‌లో పనిచేసే ఒకబట్లరుకు తాను అల్లుడైనందున ముఖ్యమంత్రి దయతలచి తనకి సిఫారసు లేఖ ఇచ్చినట్టు మహేశ్వర్ చెప్పుకున్నాడట. తరువాత జరిపిన విచారణలో గ్రీన్‌ల్యాండ్స్‌లో పనిచేసే ఏ బట్లరుకూ మహేశ్వర్ అల్లుడుకాడని తేలింది.

శిక్షణా సంస్థ డైరెక్టర్ ఆ లేఖను ముఖ్యమంత్రి అంతరంగిక కార్యదర్శికి పంపారు. ఉద్దేశపూర్వకమైన ఫోర్జరీతో కూడిన ఆ లేఖను ముఖ్యమంత్రి కార్యదర్శి వెంటనే పోలీసులకు అందజేశారు.

మేజిస్ట్రేట్ ఇందుపై ఉత్తర్వులుచేస్తు నిందితుడు ముఖ్యమంత్రి ప్రతిష్ఠకు భంగం కలిగించాలన్న ఉద్దేశంతో లేఖను ఫోర్జరీ చేసినట్టు పేర్కొన్నారు.

శ్రీ లచ్చయ్య (పి. పి. ఒ.) ప్రాసిక్యూషన్‌ను నడిపారు.

# ధరల అదుపుదలకు దేశవ్యాప్తంగా ఆందోళన

## అనుబంధన ఘాలకు హింద్ మజ్దూర్ సభ ఆదేశం

బొంబాయి జూన్ 14 పి. టి. ఐ

ధరలను అదుపులో పెట్టాలని, అవసరమైతే రేషనింగ్ అమలు పరచడం ద్వారా నైనా నిత్యావసర వస్తువులను సక్రమంగా సరఫరా చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఆందోళన జరపాలని "హింద్ మజ్దూర్ సభ" కార్యవర్గం అనుబంధ సంఘాలకు నాదేశించింది.

రెండు రోజులపాటు కొనసాగిన హింద మజ్దూర్ సభ కార్యవర్గ సమావేశం నిన్న రాత్రితో ముగిసింది.

సభ చైర్మన్ శ్రీ జసవన్ సింగ్ అధ్యక్షత వహించారు.

శ్రీ జసవన్ సింగ్ నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ సభ పై తీర్మానం ఆమోదించినట్టు ప్రకటించారు.

నిత్యజీవితావసర వస్తువుల ధరలు అమితంగా పెరిగిపోవడంవల్ల అక్రమలాభార్జన పరులు దేశద్రోహకర చర్యలవల్ల తీవ్ర నిరసన వైఖరిని కార్యవర్గ సభ్యులు వ్యక్తపరచారని ఆయన తెలపారు.

ధరలు వివరీతంగా పెరిగిపోతున్నా యంత్ర రక్షణ భారం కేవలం వేతనాలపైన మాత్రమే జీవితాలు గడుపుతున్న వారిపైన పడటమేగాక స్వార్థశక్తులు అత్యవసర పరిస్థితిని స్వల్పలాభాలకోసం వినియోగించుకొంటున్నారనే అర్థం అని ఆయన అన్నారు.

ధరలను అదుపులో పెట్టలేకపోవడం ప్రభుత్వం కానిచ్చిన హామీని ఉల్లంఘించడమేనని కూడా ఆయన అన్నారు.

ధరల హెచ్చింపును ఆరికట్టనట్లయితే దేశంలో తీవ్రమైన పారిశ్రామిక అశాంతి ఏర్పడగలదని హింద్ మజ్దూర్ సభ ఈ తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

### "నిర్బంధ పొదుపు పథకాన్ని ఉపసంహరించాలి"

హింద్ మజ్దూర్ సభ కార్యవర్గం మరో తీర్మానం ఆమోదిస్తూ నిర్బంధ పొదుపు పథకాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. నిర్బంధ పొదుపు పథకానికి ప్రత్యామ్నాయంగా కార్మికుల ప్రావిడెంటుఫండ్ రేటును హెచ్చించాలని, అదే రేటు ప్రకారం మేనేజ్‌మెంట్లు కూడా వాటాలను హెచ్చించేట్టు చేయాలని హింద్ మజ్దూర్ సభ సూచించింది.

ఈ ప్రతిపాదనను ప్రభుత్వం అంగీకరించే పక్షంలో ప్రభుత్వానికి అవసరమైన నిధులు అందుబాటులోనికి రావడమేగాక కార్మికులు, యజమానులు ఉభయులపైన సమానభారం పడగలదని తీర్మానం తెలియజేసింది.

ఈ సారి హింద్ మజ్దూర్ సభ వార్షిక సమావేశం ఉదయపూరులో సెప్టెంబరు 6న జరపడానికికూడా కార్యవర్గం నిశ్చయించింది.

# బాల్య వివాహ నిషేధ చట్టం క్రింద తాత్కాలిక ఇంజక్షన్ జారీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 14

జూన్ 16 వ తేదీన కూతురు పెళ్ళి చేయకుండా ఎనుగు ధూళిపేట వాసి వ్యూలు బాలాజీని నిరోధిస్తూనగర ఏడవ మేజిస్ట్రేట్ శ్రీ జమాలుద్దీన్ నేడు తాత్కాలిక ఇంజక్షన్ జారీ చేశారు.

బాలాజీతన్న తొమ్మిదేళ్ళ కూతురును 19 సంవత్సరాల బాలునికి ఇచ్చి 15 వ తేదీనాడు వివాహం జరుపుతున్నాడని ధూళిపేటకే చెందిన లఖన్‌సింగ్ హాజరీ చేసిన ఫిర్యాదును పురస్కరించుకొని మేజిస్ట్రేట్ పై ఉత్తర్వు జారీచేశారు.

ఆ జరగబోయే వివాహం కాలూకు అవ్వాన పత్రాన్నొకదానిని ఆయన తన ఫిర్యాదుతో జతపరచాడు.

దర్గాహాజ్ అనే ఆ వాదులో లోధామతస్థుల సంఘం అధ్యక్షుడైన శ్రీ లఖన్‌సింగ్ బాల్యవివాహాల నిరోధక చట్టం సెక్షన్ 2 (ఎ) ప్రకారం బాల్యవివాహాలు చేయడం నేరం గనుక దానిని నిరోధించాలని తమ ఫిర్యాదులో కోరారు.

బాలాజీ తన ప్రతి వాజ్మూలంలో తన కూతురు వయస్సు 16 దాటినదని పెళ్ళికుమారుని వయస్సు 21 పైబడినదని అన్నారు. పైగా 15 వ తేదీనాడు జరిగేది కేవలం వరనిశ్చయమేతప్ప పెళ్ళి కాదని ఆయన పేర్కొన్నారు.

లఖన్‌సింగ్ తరపున శ్రీ ఎస్. ఎమ్. రియాజుల్ హసన్ హాష్మీ, శ్రీ హమీద్ అలీ, హాజరు కాగా బాలాజీ తరపున శ్రీయుతులు మనోహర్ రావ్ సక్సేనా, వామనాచారి, బి. నరసింహారావు హాజరైనారు.

జూన్ 29 వ తేదీనాడు సాక్షుల స్వీకరణకు మేజిస్ట్రేట్ నిర్ణయించారు.

# మందమర్రిలో భద్రతా వారం

(ఆంధ్రభూమి విలేఖరి)

కొత్తగూడెం జూన్ 14

మందమర్రి, రామకృష్ణపూర్ డివిజన్ల పద్దనున్న గనులన్నిటిలోను 1968 వ సంవత్సరం మొదటి నాలుగు మాసములకు భద్రతా వారం జరిపారు.

మొదటిదినం శ్రీ ఎస్. పి. ఆహూజ, మందమర్రి డివిజన్, అట్టిగు పజంటు, భద్రతా వార ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు, వందలు అధికారులు, సిబ్బంది, కార్మికులు సమావేశంలో పాల్గొన్నారు, గనులలోపనిచేసే కార్మికులు, వారి కుటుంబముల యొక్క యజమానుల యొక్క క్షేమము దృష్ట్యా రక్షణ సాధనములు వినియోగించాలని ఆయన కార్మికులకు సలహా యిచ్చారు. ప్రదర్శన మందిరంలో అంటించిన పోస్టర్లు చదివి వాటిని కార్మికులు అవగాహన చేసికోవాలనుని ఆయన చెప్పారు.

శ్రీ ఎస్. రాంప్రసాద్ వందన సమర్పణతో ప్రారంభ సమావేశం ముగిసింది.

భద్రతావారంలో పలువురు గనుల అధికారులు గనుల త్రవ్వకపు పనులలో కార్మికులు అనుసరించ వలసిన పద్ధతులను గురించి ఉపన్యసించారు. గనుల వద్ద సలహాపెట్టెలు వుంచారు. ప్రయోజన కరమైన సలహాలకు బహుమతులు ఏర్పాటు చేశారు.

భద్రత యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ, యీ వారం యిక్కడ కొన్ని నాటక ప్రదర్శనలు ఏర్పరు. ఈప్రదర్శనలలో ఉత్తీర్ణులైన వారికి బహుమతులు యిచ్చారు. ఉత్తమ సలహాలకు ఉత్తమ పరిశీలనా నివేదికలకు కూడా బహుమతులు యిచ్చారు,

కడపటి దినసమావేశానికి డిప్యూటి జనరల్ మేనేజర్ శ్రీ వి. ఎల్. కళ్యాండె అధ్యక్షత వహించారు.

# కైరోనుండి భారత సైనిక ప్రతినిధివర్గం స్వదేశ ప్రయాణం

కైరో, జూన్ 14 (రాయిటర్)

జెట్ యుద్ధ విమానాలను సంయుక్తంగా ఉత్పత్తి చేసే అంశంపై చర్చలు జరిపిన అనంతరం భారత సైనిక ప్రతినిధివర్గం కైరో నుండి న్యూఢిల్లీకి బయలుదేరినట్టు అధికారవార్తా పత్రిక అల్ అహ్రాం తేదు పేర్కొన్నది.

భారత ప్రతినిధి వర్గం ఒకపథకాన్ని సమర్పించినట్టుకూడా ఈ పత్రిక వివరించింది. దినిపత్రికారం యుద్ధ విమానాలు భారత దేశంలోనే ఉత్పత్తిఅవుతాయి. అయితే అవసరమైన యంత్రాలను కైరో ఫ్యాక్టరీలలో ఉత్పత్తి అవుతాయి.

ఇంకా కొన్ని రోజుల అనంతరం భారత ప్రభుత్వం మరల కైరో వచ్చి ఈ పథకాన్ని పునఃపరిశీలిస్తుందనికూడా అల్ అహ్రాం తెలియజేసింది.

# వరంగల్ పారిశ్రామిక కేంద్రంలో నిప్పుపుల్లల ఫ్యాక్టరీ స్థాపన

(ఆంధ్రభూమి విలేఖరి)

వరంగల్, జూన్ 14

వరంగల్‌లోని పారిశ్రామిక కేంద్రంలో (ఇండస్ట్రియల్ ఎస్టేట్) క్రిందటి శనివారంనాడు నిప్పుపుల్లల పెట్టెల ఉత్పత్తి కర్మాగారానికి జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి ప్రారంభోత్సవం చేశారు.

ఆయన ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

నిప్పుపుల్లలను పెట్టెలను తయారు చేసే ఆంధ్రప్రదేశ్‌లోని నిప్పుపెట్టెల సమాఖ్య ఫ్యాక్టరీలకు సరఫరా చేస్తున్న సంస్థ యిదొక్కటే. ఒక నయాపైసా వంతున యీ సంస్థ నిప్పుపెట్టెల ముడి సామగ్రిని సరఫరా చేస్తుంది.

ఫ్యాక్టరీ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ ప్రసాదరావు అతిథులకు స్వాగతం చెప్పి వారికి ఫ్యాక్టరీలోని వివిధ భాగాలు చూపించారు.

శ్రీ గంగా శివరాంమహాబూబియా ఇండస్ట్రీను యజమాని ప్రసంగిస్తూ యిలా అన్నారు:

సయ్యద్ యూసఫ్ అనే వ్యక్తి 1928 సంవత్సరంలో మహాబూబాబాద్ వద్ద నిప్పుపెట్టెల ఫ్యాక్టరీని నిర్మించటానికి అప్పటి నైజాంవల్ల అనుమతి పొందారు. మహాబూబాబాద్‌నకు 50 మైళ్ళ దూరంలో 'బూరుగు' చెక్కను తీయటానికి కూడా ఆయన అనుమతి పొందారు. మహాబూబియా మాచ్ ఫ్యాక్టరీ అనే సంస్థను స్థాంచి 15 సంవత్సరాలు విజయవంతంగా నిర్వహించారు. ఈ సంస్థ వింధ్యా ఫ్యాక్టరీవలె ప్రాధాన్యత వహించింది. ఇక్కడ దాదాపు వెయ్యిమంది కార్మికులుజీవిస్తున్నారు. ఇక్కడ నిప్పుపెట్టెల ఫ్యాక్టరీగాక బియ్యపు మిల్లు, పాటోఫ్రేం ప్లైవుడ్ ఫ్యాక్టరీలు కూడా ఉన్నాయి.

1947 వ సంవత్సరం భారతదేశ విభజన జరిగిన తరువాత ఫ్యాక్టరీ యజమానులు పాకిస్తాన్ వెళ్ళారు. ఆ వెనుక యీ ఆస్థిభామందు 1940లో ఫ్యాక్టరీని స్వాధీనపరచుకున్నారు. 1951 వ సంవత్సరంలో ప్రస్తుత యజమానులకు యీ ఫ్యాక్టరీని కౌలుకు యిచ్చారు. రెండు సంవత్సరాలు యీ ఫ్యాక్టరీని నిర్వహించి ఆ వెనుక అడవులలో చెక్కదొరకనందువల్ల మూసివేశారు. గవర్నమెంటువారు 1957 వ సంవత్సరం ఈ ఫ్యాక్టరీని విక్రయించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 150,000 అడుగులు బూరుగు అడవిని మంజూరు చేసినందువల్ల ఫ్యాక్టరీని ప్రారంభించటానికి వీలు కలిగింది. ఇక్కడ నిప్పుపుల్లలు పెట్టెలకు బూరుగు రేకులు తయారుచేసి నిప్పుపెట్టెల ఫ్యాక్టరీలకు సరఫరా చేస్తారు.

# ఇండియా ఆఫీసు లైబ్రరీ బదీలీ సమస్య

## బ్రిటన్ నుండి సమాధాన రాలేదని శ్రీ కబీర్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 14 (పి. టి. ఐ)

ఇండియా ఆఫీసు లైబ్రరీ తరలింపు భారత పాకిస్తాన్ దేశాలసంయుక్తంగా ఈ సంవత్సరం మార్చి 15 దిన కోరిన కోరికపై బ్రిటన్ ప్రభుత్వం ఇచ్చే సమాధానం భారత భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు కేంద్ర శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ నేడు పార్లమెంటులో జరిగిన ఒక కాంగ్రెస్ పార్టీ సమావేశంలో వెల్లండించినట్టు తెలుస్తున్నది.

ఇటీవల బ్రిటన్, సంయుక్త అరబ్ రిపబ్లిక్ రక్షణలలో తమ పర్యటనాసుభవాలను గురించి శ్రీ కబీర్ వివరించారు.

ఇండియా ఆఫీస్ లైబ్రరిని, భారత పాకిస్తాన్ దేశాలకు మధ్య పంచి ఇవ్వటానికి బ్రిటన్ వ్యతిరేకంగా ఉన్నట్టు శ్రీ కబీర్ తెలియ జేశారని కాంగ్రెస్ పార్టి ప్రతినిధి ఒకడు విలేఖరులకు చెప్పారు.

ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ ఈ గ్రంథాలయంలో మూడు లక్షల ముద్రిత గ్రంథాలు, మొగల్ కాలానికి తూర్పు ఇండియా కంపెనీ కాలానికి సంబంధించిన కొన్ని వ్రాత ప్రతులు, ఇంకా కొన్ని రికార్డులు, చిత్ర కళాఖండాలు ఉన్నాయని ఆయన చెప్పారు.

వ్రాత ప్రతులు రికార్డుల కాలూకు ఫొటో నకళ్ళను తీసుకుచేందుకు బ్రిటన్ ప్రభుత్వంఅంగీకరించటానికిసిద్ధంగాఉంది.

# జనరల్ చౌదరిని గురించి నేపాలీ పత్రికల ప్రశంస

న్యూఢిల్లీ, జూన్ 14

జనరల్ చౌధరి యిటీవలి ఆరు రోజుల నేపాల్ పర్యటనను నేపాల్ పత్రికలు గొప్పగా ప్రశంసించాయి. జనరల్ చౌదరి రాత, ఆతత్వాత నేపాల్‌లో ఆయన పర్యటన విశేషాలను ఆధికార పత్రిక "గోరాపత్ర"లో నహా నేపాల్‌లోని చాలా పత్రికలు మొదటి పుటలో పైగా పెద్ద శీర్షికలతో ప్రచురించాయి.

జూన్ 4న సంపాదకీయంలో వ్యాఖ్యానిస్తూ "స్వతంత్ర సమాచార్" అన్న పత్రిక జనరల్ చౌదరి నేపాల్ పర్యటన "నేపాల్, భారతదేశ సంబంధాలను మరింత దృఢపరచ గలదు" అని భ్రాసింది.

అంతేగాక భారతపైన్యం నిర్వహించిన పాత్రను ప్రశంసిస్తూ ఆ పత్రిక యిలా వ్రాసింది.

# భారతీయ ముస్లిమ్‌ల గెంటివేతపై పాక్ ఆరోపణలు

## కేవలం కట్టుకథలని అధికార ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ జూన్ 14 పి. టి. ఐ

అస్సాం, త్రిపురా ప్రాంతాల నుండి భారతీయ ముస్లిమ్‌లను తరిమివేయడం జరుగుతున్న దన్న పాకిస్తాన్ ఆరోపణను అధికార రీత్యా నేడిక్కడ ఖండించారు

దాదాపు అయిదు లక్షలమంది పాకిస్తానీలు ఇండియా ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశించారని. 1952 సంవత్సరం పాస్‌పోర్ట్ నిబంధనలను ఉల్లంఘించి ఇండియా ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశించి అస్సాం ప్రాంతంలో ఉంటున్న వారి సంఖ్య 3 లక్షల 50 వేలైనా ఉంటుందని అధికార వర్గాల వారు తెలిపారు.

1962 సంవత్సరంలో పాక్ మిస్లిమ్‌ల అక్రమ ప్రవేశాన్ని నిరోధించడానికి త్రిపురా పాలక యంత్రాంగ నిర్ణయించి వివరంగా పరిశీలన జరిపింది. ముగ్గురు అనధికార సభ్యులే ఈ పరిశీలన జరిపారు. ఆ ముగ్గురు సభ్యులలో ఒకరు ముస్లిమ్ న్యాయవాది. ఈ త్రి సభ్య పరిశీలనా సంఘం సిఫారసులననుసరించే అక్రమంగా ప్రవేశించిన వారికి త్రిపురా సరిహద్దుల నుండి వెళ్ళిపోవలసిందిగా నోటీసులు జారీచేయడం జరిగింది

అస్సాం ఇంకా తదితర ప్రాంతాలలో పరిశీలన సాగుతుంది.

చాలమంది తమంతట తామే వెళ్ళిపోతామని తెలియజేశారని అధికార వర్గాలవారు తెలిపారు.

కొన్ని కేసులలో విదేశస్థులు పాకిస్తానీలైనట్టు కోర్టు నిర్ణయాలు జరిగిన తరువాత అట్టి వ్యక్తులను దేశం నుండి పంపించివేయడం జరిగింది.

1968 సంవత్సరం జనవరి నుండి మార్చి మాసాంత వరకు అస్సాం ప్రభుత్వం 4487 పాకిస్తానీలను దేశం నుండి వెళ్ళిపొమ్మని ఆదేశించింది.

విదేశస్థుల చట్టం క్రింద 3884 మంది పాకిస్తానీలకు నోటీసులు జారీ చేయడం జరిగింది. వీరిలో 557 మంది పైన కోర్టులు తీర్పులు చెప్పాయి. 357 మందికి ఇంత వరకు శిక్షలు పడ్డాయి.

అస్సాం ప్రాంతం నుండి తమ ఇళ్లకు తిరిగి వెళ్ళిపోయిన పాకిస్తానీలలో అధిక భాగం ఇండియా ప్రాంతంలో తమ అక్రమ నివాసాన్ని చాలించి తమంతట తామే వెళ్ళిపోవడానికి సంసిద్ధతను తెలివినట్టు వారేనని కూడా అధికార వర్గాల వారు వివరించారు.

# సిక్కిమ్‌కు కొత్త దివాన్ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 14 (పి. టి. ఐ.)

త్వరలోనే సిక్కింలో మరో భారతీయుడు క్రొత్తగా దివాను పదవికి నియమితులు కాగలరని భావిస్తున్నారు

దివాను పదవికి ఒక భారతీయుని పేరును కాము భారత ప్రభుత్వానికి అప్పుడే సిఫారసు చేయటం జరిగిందని కూడా మహా రాజకుమార్ చెప్పారు.

ఈసూచనపై భారతప్రభుత్వ వైఖరి త్వరలోనే తెలియగలదనికూడా ఆయన అశించారు.

ప్రస్తుతం సిక్కిం దివాన్‌గా ఉన్న భారతీయుడు శ్రీ బలేశ్వర్ ప్రసాద్ పదవీ కాలం వచ్చేనెలలో అంతంకాగలదనీ అయితే ఆయనను ఆగస్టు వరకు ఈ ఉద్యోగాన్ని కొనసాగించవలసిందని కోరటం జరిగిందని మహా రాజకుమార్ వివరించారు

శ్రీ ప్రసాద్ ఉద్యోగ విరమణ జరిగిన పిమ్మట క్రొత్త దివాన్ పదవి స్వీకరించకూడదని మధ్య అట్టి వ్యవస్థ ఉండకూడదని కాము విశ్వసిస్తున్నట్టుగా కూడా మహా రాజకుమార్ చెప్పారు.

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, టిబెట్‌లో సమీకరించిన చైనా దళాలు అయిదు లక్షల అని చేసిన అంచనా "సహేతుకమైనదే అని ఆయన అన్నారు.

అయితే సిక్కిం సరిహద్దు పొడవునా సమకూడుతున్న చైనీయుల బలాలు మరీ అంత భారంగా ఉంటున్నట్టు తోచదు అని కూడా ఆయన అన్నారు.

ఇటీవల ముగ్గురు టిబెటన్లు సిక్కింలోకి శాంతికాముకులుగా ప్రవేశించారని మహా రాజకుమార్ చెప్పారు. వారిని చివరకు భారత ప్రభుత్వానికి అప్పగించారు.

ఢిల్లీలో ఉన్నకాలంలో విదేశాంగ శాఖ అధికారులతో "పరస్పర శ్రేయస్సుకు సంబంధించిన అంశాలపై" చర్చలు జరిపినట్టు ఆయన వెల్లడించారు.

మహా రాజకుమార్ ఆదివారంనాడు గాంగ్‌టాక్‌కు తిరిగి వెడుతూ ఒక కత్తా బయలు దేరారు.

# అంతర్జాతీయ కార్మిక మహాసభలో దక్షిణాఫ్రికా ప్రతినిధికి శృంగభంగం

## హామిల్టన్ ప్రసంగ సందర్భంలో వందలాది ప్రతినిధుల వాకౌట్

జనీవా, జూన్ 14 (రాయిటర్)

ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ కార్మిక మహాసభ సమావేశంలో దక్షిణ ఆఫ్రికా ప్రతినిధి ప్రసంగించ బోయే సరికి వందలాది ప్రతినిధులు అరుపులు కేకలువేస్తూ సమావేశం నుండి వాకౌట్ చేశారు.

దక్షిణాఫ్రికా ప్రతినిధిలిమ హామిల్టన్ ఉపన్యసిస్తున్నంత సేపు వాకౌట్ చేసిన ప్రతినిధులు సమావేశం జరుగుతున్న హాలు వెనుక నిలబడి "హంతకులు" "కిరాతకులు" అంటూ కేకలు వేశారు.

అమెరికా, బ్రిటన్, ఇంకా అనేక యూరోపియన్ దేశాల ప్రతి నిధులు సమావేశం హాలు నుండి కదల్లేదు.

సోవియట్ కూటమికి చెందిన ప్రతినిధులు, ఇంకా అనేకఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల ప్రతినిధులు దక్షిణాఫ్రికాజాతి విచక్షణా విధానానికి నిరసన తెలుపుతూ వాకౌట్ చేశారు,

సభ్యులు పాయింట్ ఆఫ్ ఆర్డర్లులేవదీసిన కారణంగా హామిల్టన్ నిన్నటి సమావేశంలో ప్రసంగించ లేక పోయాడు.

# మాస్కోలో ప్రపంచ మహిళా మహాసభ

## 30 మంది భారత ప్రతినిధుల పయనం

న్యూఢిల్లీ జూన్ 14 (పి.టి.ఐ.):

భారతదేశం నుండి ముప్పైమంది సభ్యులు గల మహిళాప్రతినిధి వర్గం, మాస్కోలో యీ నెల 24 వ తేదీనుండి 29 వ తేదీ వరకు జరిగే ఐదవ ప్రపంచ మహిళా కాంగ్రెసునకు వెడుతున్నారు.

భారతీయ ప్రతినిధి వర్గానికి కుమారి కపిలా ఖాండ్వాల అధ్యక్షులు. శ్రీమతి అరుణ అసఫాలి, శ్రీమతి రేణూచక్రవర్తి ఎం. పి. శ్రీమతి సుభద్రజోషి, ఎం. పి. పర్యవేక్షకులు కొండరు విద్యావేత్తలు, వైద్యులు భారతీయ ప్రతినిధి వర్గంలో పాల్గొంటారు,

ఈ సమావేశంలో చర్చించే చతుస్సూత్ర పథకాన్ని గురించి జనరల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి చక్రవర్తి వేటి సాయంత్రం పత్రికా విలేఖరులకు వివరించి చెప్పారు. భారతీయ మహిళల హక్కులు—స్త్రీలు తల్లులుగాను, కార్మికులుగాను పొరుబులుగాను పొందవలసిన హక్కులను గురించి యీ సమావేశంలో నిచేదించ దలచినట్టు ఆమె చెప్పారు.

# పంజాబ్‌లో 8 వ తరగతి వరకు ఉచిత విద్య

సిమా, జూన్ 14 (పి. టి. ఐ.)

ఎనిమిదవ తరగతి వరకు రాష్ట్రంలో ఉచిత విద్యా విధానం అమలు పరచాలని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

మెట్రిక్యులేషన్ అటుపైన తరగతులకు వెనుకబడిన జాతుల ప్రజల పిల్లలకు సంవత్సరానికి వెయ్యి రూపాయల కంటె తక్కువ రాబడివున్నవారి పిల్లలకు, ఉచితంగా విద్య నేర్పుతున్నట్టు శ్రీ బి. ఎస్. కహ్లూన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

సంవత్సరానికి ఎనిమిది వందలరూపాయలకు తక్కువ రాబడిన కలిగిన హరిజనుల పిల్లలకు మెట్రిక్ తరగతి అటుపైన తరగతుల వరకు ఉచితంగా విద్య నేర్పుతున్నట్టు కూడా ఆయన చెప్పారు.

సు 1,800లు నుండి సు 3,000లు వరకు రాబడిగల ప్రజల పాలురకు జీతము సగము తగ్గింపు చేసినట్టుప్రధాన కార్యదర్శి అన్నారు. పాలికలకుఅసలు విద్యా వేతనములేదు.

# సమితిసంక్షేమ నిధినుండి ఇండియాకు సహాయం

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, జూన్ 14 (పి. టి. ఐ)

భారతదేశంలో వచ్చే మూడుసంవత్స

# 50 లక్షల టన్నుల ఆహారధాన్యాల నిల్వలు అవసరం

## ప్రభుత్వానికి ప్లానింగ్ కమిషన్ సూచన

కళింగపట్నం జూన్ 14 (పి. టి. ఐ)

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ ప్రభుత్వానికి కొన్ని విస్తృతసూచనలు చేస్తూ 50లక్షల ఆహార ధాన్యాల శాశ్వత నిల్వలు చేసి ఉంచాలన్నారు.

ముప్పై లక్షల టన్నుల దిగుమతి, 20 లక్షల గోధుమలు శాశ్వతంగా నిల్వచేసి ఉంచడానికి గాను ధాన్యాలను కొంతమేరకు దిగుమతులద్వారా సంపాదించి నప్పటికీ అధికభాగం దేశంలోనే సేకరించాలని ఆయన సూచించారు. కొత్తగా సంబంధించినంత మేరకు కూడా అయిదు లక్షల టన్నులుశాశ్వత నిల్వగా ఉంచాలని శ్రీ శ్రీమన్నారాయణ్ స్పష్టంచేశారు.

అక్కడొక పత్రికా విలేఖరు గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ శ్రీమన్నారాయణ్ పై సూచనలు చేశారు.

ఇంతవరకు అంగీకరించిన దానికి మించి పి. యల్ 480 ఒప్పందం కింద గోధుమలు తెచ్చుకో వలసిన అవసరమిక ఉండదని కూడా ఆయన అన్నారు.

మరియు, ప్రతి విషయాలలో మూడవ ప్రణాళికా కాలం పూర్తయ్యే లోపలే ఒక్కొక్కటి వదిలి అమలు చేస్తూ నిల్వలు చేసిపెట్టాలన్న ప్లానింగ్ కమిషన్ ఆశయం పూర్తి కాగలదని ఆశాభావం ప్రకటించారు.

1975–76 సంవత్సరం వరకు దీర్ఘకాలిక వ్యవసాయాన్ని రూపొందించడంలో ప్లానింగ్ కమిషన్ నిమగ్నమై ఉందని కూడా ఆయన తెలిపారు. వ్యవసాయం మూడవ ప్రణాళిక మధ్యకాలం వరకు జరిగిన అభివృద్ధిని సమీక్షించడం జరుగుతున్నదని ఆయన తెలియ చేశారు.

దేశంలో నీళ్యం పరిస్థితి మెరుగుగానే ఉందని రేషనింగు లేదా కంట్రోళ్ళు ప్రవేశ పెట్టవలసిన అవసరం ఏమాత్రం లేదని పూర్వం రేషనింగ్ విధానాన్ని అమలు పరచడం వల్లబ్లాక్ మార్కెటు అవినీతి పెరిగిపోయాయని ఆయన అన్నారు.

## బంగారం కంట్రోలు బోర్డు సమావేశం

### పునరావాసపై వర్ణకార పక్షం అభ్యర్థనపై పరిశీలన

బొంబాయి, జూన్ 14 (పి టి ఐ)

నిరుద్యోగులైన స్వర్ణకారుల పునరావాస సమస్యతో సహా బంగారం కంట్రోలు అమలువల్ల ఉత్పన్నమైన వివిధ సమస్యలను బంగారం కంట్రోల్ బోర్డు నేడిక్కడ సమావేశమై సమీక్షించింది.

ఇటీవల ప్రధాని నెహ్రూ నివాసం ఎదుట ప్రదర్శనలు జరిపిన అఖిలభారత స్వర్ణకారుల సంఘం ప్రతినిధి నేడు మధ్యాహ్నం బోర్డు సభ్యులను కలుసుకొని స్వర్ణకారుల పునరావాసం, విషయంలో తమ కోర్కెలను నివేదించారు. కంట్రోలు ఉత్తర్వుకింద స్వర్ణకారుల రిజిస్ట్రేషన్‌కు విధించిన రుసుం తగ్గించాలనికూడా వారు అభ్యర్థించారు.

స్వర్ణకారుల పునరావాస సమస్యను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు సమగ్రంగా నివేదించడం జరిగిందనీ, ఇదివరకు అమలు జరిగిన సహాయకార్యక్రమాలు కాక తదితర రూపాలలో సహాయం చేసే విషయం పరిశీలనలో ఉన్నదని బంగారం కంట్రోలు బోర్డు అధ్యక్షుడు శ్రీ జి.వి. కోటన్ వారికి వివరించినట్టు తెలుస్తున్నది.

బోర్డు సమావేశం నేడు సాయంత్రం వరకు కొనసాగింది. రేపు బోర్డు సభ్యులు తిరిగి సమావేశమౌతారు.

## సంజీవరెడ్డి స్వర్ణోత్సవం జులై నాటికి వాయిదా

హైదరాబాదు జూన్ 14 (పి. టి. ఐ.)

జూన్ 20 వ తేదీన జరపాలనిలోగడ నిర్ణయించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి స్వర్ణోత్సవాలను జులై మొదటి వారానికి వాయిదా వేశారు.

ఈ ఉత్సవాలను జరిపే సరియైన తేదీ తరువాత ప్రకటిస్తారు. నేడిక్కడ జరిగిన సంజీవరెడ్డి స్వర్ణోత్సవ సంఘం సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సంఘం అధ్యక్షుడు, రాష్ట్రీయ పరిశ్రమల మంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు.

## జాతి పురోగతికి క్రమశిక్షణ ప్రధానం

### రాష్ట్ర గవర్నర్ శ్రీనగేశ్ ఉద్బోధ

హైదరాబాద్, జూన్ 14 (పి టి ఐ)

"భారతీయులు ఒక విశిష్టమైన జాతి కాని మనలో కొందరు తగినంతగా కష్టపడి పనిచేయలేరు. సరికాగా క్రమశిక్షణ కూడా వారిలో లుప్తమై పోతున్నది. ఇది పెద్ద లోపం. ఎందుకంటే ఏ జాతిలోనైనా అభ్యుదయ పథంలో సాగటానికి క్రమజీవనం, క్రమశిక్షణ బలం చేకూరుస్తాయి అని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎస్ ఎమ్. నగేశ్ నేడిక్కడ అన్నారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో అఖిలర్ల శిక్షణ అంతిమ ఉపన్యాసంలో గవర్నర్ ప్రసంగిస్తూ చైనీయులతో పరిరింపుల దృష్ట్యా మాత్రమే గాక, వర్తమాన క్లిష్ట పరిస్థితిలో పాకిస్తాన్, చైనాతో కలుసుకున్న పొత్తు దృష్ట్యాకూడా జాతి వేగంగా ముందుకు సాగిపోవాలి అని అన్నారు. వారి బలం పటిష్టంగా రూపొందిస్తున్న రక్షణ సామగ్రిపైనే కాక, సామర్థ్యం, సమగ్రత, పరిపాలనలో ఐక్యతలపై ఆధారపడి ఉన్నదని, విభిన్నాంశ దేశభక్తి, క్రమజీవనం, క్రమశిక్షణేనని ఆయన అన్నారు.

వేనవి సెలవులలో ప్రీ–కమిషన్ శిక్షణపొందినందుకు అఖిలర్లను గవర్నర్ అభినందించారు. "ప్లాటో స్థాయివరకూ వారికి సైనిక శిక్షణ లభించింది,

## మార్షల్ టిటోతో శ్రీ కె.కె.షా సన భాషణలు

బెల్ గ్రేడ్, జూన్ 14 (రాయిటర్)

భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.కె. షా నేడిక్కడ యుగోస్లేవియా అధ్యక్షుడు టిటోతో చాలా సేపు "సుహృద్భావం"తో కూడిన చర్చలు జరిపినట్టు యుగోస్లేవియా వర్గాలు తెలియ చేశాయి.

అయితే వారి సంభాషణలకు సంబంధించిన ఏ వివరాలు ప్రకటించలేదు. శ్రీ షా ప్రస్తుతం ఇక్కడ పదిహేను రోజులపాటు పర్యటనపై ఉన్నారు ఆయన బెల్ గ్రేడ్ సమీపంలో ఉన్న ఒక గొప్ప వ్యవసాయ ప్రాంతం వోజ్‌వోడినాను పర్యటించారు. ఆయన అక్కడ ప్రభుత్వ వ్యవసాయక్షేత్రాన్ని సహకార క్షేత్రాన్ని ప్రైవేటు యజమాన్యంలో ఉన్న వ్యవసాయ క్షేత్రాన్ని కూడా సందర్శించారు.

శ్రీ షా. ఈ ప్రాంతం ప్రధానపట్టణం అయిన నోవిఖాడ్‌లో ప్రాంతీయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ జరికా జోజ్‌కిల్‌తో కూడా సంభాషణలు జరిపారు.

## పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎక్జిక్యూటివ్ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ జూన్ 14 (పి.టి ఐ.)

పార్లమెంట్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక సంఘ సమావేశం ఈ నెల 17 వ తేదీకి వాయిదా వేసినట్టు నేడిక్కడ ప్రకటించారు. లోగడ అనుకున్న ప్రకారం ఈ సమావేశం ఈ నెల 16 వతేదీ జరుగవలసిఉంది.

# వ్యవసాయ పథకాల పెట్టుబడికి ప్రత్యేక సంస్థ ఏర్పాటు

## రిజర్వ్ బ్యాంకు ప్రకటన

బొంబాయి, జూన్ 14 పి. టి. ఐ

వ్యవసాయాభివృద్ధి పథకాలకు ఆర్థిక సహాయం సమకూర్చడానికి 25 కోట్ల మూల ధనంతో వ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థను వచ్చే జులై ఒకటో తేదీనుండి స్థాపిస్తున్నట్టు రిజర్వు బ్యాంకు నేడు ప్రకటించింది.

వ్యవసాయాభివృద్ధి సహాయ సంస్థ చట్టం గతమే మాసం నుండే అమలుకు వచ్చింది. ఆ చట్టాన్ని అనుసరించే ఈ సంస్థ ఏర్పాటు జరుగుతున్నది.

కేంద్రభూమి తనఖా బ్యాంకులు కేంద్రసహకార బ్యాంకుల ద్వారా సహాయం చేయడం సాధ్యం కాజాలని వ్యవసాయ పథకాలకు ఈసంస్థ ద్వారా సహాయం సమకూర్చడం జరుగుతుంది.

జులై 1 నుండి జూలై 31 వరకు ఈ సంస్థకై వాటాలు స్వీకరించడం జరుగుతుంది. ప్రారంభంలో 3500 షేర్లు రిజర్వు బ్యాంకు తీసుకొంటుంది 1500 షేర్లు కేంద్ర రాష్ట్రభూమి తనఖా బ్యాంకులు స్వీకరిస్తాయి. 1000 వాటాలు షెడ్యూల్డు బ్యాంకులు జీవితభీమా సంస్థ, ఇంకా ఇతర పెట్టుబడులు పెట్టే కంపెనీలు స్వీకరిస్తాయి.

## కాశ్మీర్‌పై చర్చలకు జనసంఘం వ్యతిరేకత

అలహాబాదు, జూన్ 14 (పి.టి ఐ)

కాశ్మీరుసమస్యపై ప్రత్యక్షంగాగాని, లేదా మధ్యవర్తులు సంప్రదింపులు జరపటం ద్వారాగాని చర్చలను పునః ప్రారంభించ కూడదని భారతీయ జనసంఘం నేడు పభుత్వాన్ని అర్థించింది.

ఈ సాయంత్రంతో ముగిసిన పార్టీ కార్యకర్తల రెండురోజులసమావేశంలో పాకిస్తాన్ దౌర్జన్యంతో ఆక్రమించుకున్న కాశ్మీర్ భూభాగాన్ని తిరిగి పొందాలన్న తమ సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తూ ఒక తీర్మానం చేసింది.

రాజ్యాంగంలోని 370వ సూత్రాన్ని తక్షణం తొలగించివేసి, ఆ రాష్ట్రాన్ని కూడా భారతదేశంలోని అన్ని ఇతర రాష్ట్రాల పంతలోకి తీసుకురావాలని కూడా ఆ తీర్మానంలో పేర్కొన్నది.

రాష్ట్రంలో ఉన్న అవినీతి పరిపాలనలో ఎగుడుదిగుడులను అరికట్టటానికి తగిన చర్యలు తీసుకోవాలని కూడా ప్రభుత్వాన్ని అర్థించారు. ప్రస్తుతఆత్యవసర పరిస్థితి, కాశ్మీర్ యుద్ధభూమిగా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా ఈ విషయంలో రాష్ట్రపతి పెద్ద బాధ్యత స్వీకరించవలసి ఉన్నది.

## బ్రహ్మపుత్రానది పరదలు

### దిబ్రూగఢ్ వద్ద ప్రమాద సాకూని మించి ప్రవాహం

గౌహతి, జూన్, 14 (పి. టి. ఐ)

బ్రహ్మపుత్రానదినేడు దిబ్రూగఢ్ వద్ద ప్రమాదస్థాయి ఏడు అంగుళాలమేరకు అధిగమించింది.

పైనుంచి వస్తున్న వరదనీరు మూలంగా దిబ్రూగఢ్ చుట్టూవున్న అన్ని ఉపనదులు పరవళ్ళు త్రొక్కుతూ ప్రవహిస్తున్నాయి పశ్చిమప్రాంతంలోని చేతభోవా ప్రాంతలో ఉన్న వరి పండే ప్రాంతాలలో చాలా భాగం జలమయ్యాయిఅని ఇక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తుంది.

గౌహతిదగ్గర బ్రహ్మపుత్ర ప్రమాద స్థాయికి రెండు అడుగులక్రిందగా పవహిస్తున్నది. అంతే నిన్నటికన్న ప్రవాహం రెండు అడుగులమట్టం పైకిలేచింది పట్టంలోని ఒక చిన్న రోడ్డు వంతెన కూడా విరిగినది లోకి పడిపోయింది.

నదికి ఉత్తరపు ఒడ్డు ప్రాంతంలో ఉన్న విశాల ప్రదేశాలకు అప్పుడే ఉధృతంగా వస్తున్న వరదవల్ల ప్రమాదం ఏర్పడింది. ఈ ప్రాంతాలలో అనేకచోట్ల రవాణా తంతిపాలా సౌకర్యాలుకూడా దెబ్బతిన్నాయి.

ఎగువ అస్సాం ప్రాంతంలో బ్రహ్మపుత్రానది, లోహిత్, దిహాంగ్, నోదిహింగ్‌ల వేగం తీవ్రమవుతున్నట్టు తెలుస్తున్నది.

జార్పేటలో పగ్లాదిమా, పగ్లాపోదియిల మట్టం బాగా పెరిగి కొన్ని ప్రాంతాలలో పంటపొలాలలోకి కూడా నీరు చొచ్చుకువచ్చింది.

గత మూడు రోజులుగా తీవ్రంగా కురిసినవర్షాల ఫలితంగా ఇటీవల తుఫాను భీభత్సానికి గురై వజిల్లాలగుండాప్రవహిస్తున్న నదులు వరదలుగా పారుతున్నాయని తెలుస్తున్నది.

చిటగాంగ్ నుండి అందిన సమాచారం ప్రకారం, చిటగాంగ్ కొండ ప్రాంతాల నుండి ప్రవహిస్తున్న వరదనీటిమూలంగా చిటగాంగ్ సమీప ప్రాంతాలన్ని మునిగిపోయినట్టు తెలుస్తున్నది. ఇంకా ఇతర జిల్లాలలోని పెద్ద పెద్ద ప్రాంతాలన్నిటినీ వరద వెల్లువ ముంచివేసింది.

తుఫాను బాధితులకు సహాయంచేసే కార్యక్రమం అతి కష్టంగా సాగుతున్నది.

# ఎడింబరోలో రాష్ట్రపతికి ఘన స్వాగతం

ఎడింబరోస్కాట్లండ్, జూన్14రాయిటర్

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు ఎడింబరోలోచారిత్రికరాజప్రాసాద ప్రాంగణంలోకి అడుగుపెట్టడంతో 21 ఫిరంగులు పేల్చి రాజ లాంఛన పూర్వకంగా గౌరవ వందనం సమర్పించారు.

కామన్వెల్తు పర్యటన కార్యక్రమంపైన రెండురోజుల క్రితం బ్రిటన్ కు వచ్చిన డాక్టర్ రాధాకృష్ణన్‌ను రైల్వే స్టేషన్ నుండి సలాంఛనంగా బ్రిటిష్ రాణి స్కాట్లండ్ నివాస భవనానికి తీసుకు వెళ్ళారు.

మేఘావృతమైన వాతావరణంలో పతాకాలతో అలంకరించిన స్టేషన్ నుండి కారులో వెళుతూ ఉండగా ఇండియాటీ సెంటర్ ముందు భారతీయ బాలికల బృందం కరతాళ ధ్వనులతో స్వాగతం తెలిపారు

ఎడింబరో మేయర్ స్కాట్లండ్ వ్యవహారాలశాఖ సహాయమంత్రి ఇంజినీరింగ్ కమాండర్లు రాష్ట్రపతికి స్టేషన్‌లో స్వాగతం చెప్పారు బ్రిటిష్ రాణి నివాస భవనం చారిత్రక ప్రఖ్యాత మైనటువంటి హోలీరూడ్ హౌస్‌లో రాష్ట్రపతికి బస ఏర్పాటు చేశారు.

రాష్ట్రపతి ఇక్కడికి చేరుకోవడం తోటేజరిగిన మొట్టమొదటి కార్యక్రమం ఎడింబరో యూనివర్సిటీలో ఆయనకు గౌరవపట్టా బహూకరణోత్సవం యూనివర్సిటీ ఆయనను "డాక్టర్ "ఆఫ్ లాస్" గౌరవ పట్టా ప్రకుదానం చేసింది.

యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ రాష్ట్రపతికి స్వాగతం చెపుతూ ఇండియాలో విద్యాసంస్థలతో ఎడింబరో యూనివర్సిటీ గల సంబంధాలను గురించి ప్రస్తావించారు

రాష్ట్రపతి సమాధానం చెబుతూ ఎడింబరో యూనివర్సిటీకి చెందిన విద్యా సంస్థలు భారతదేశంలో విద్యాభివృద్ధి చేసిన కృషిని ప్రస్తుతించారు,

తత్వశాస్త్రం తన అభిమాన విషయమని, సర్వ సాధారణంగా తత్వశాస్త్రం పైన స్కాటిష్ తత్వశాస్త్ర ప్రభావం విశేషంగా పడిందని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు

నిజమైన మత విశ్వాసంకల మానవుడు ప్రపంచంలో జరిగే అన్యాయాన్ని నిహింసజాలడని, యుద్ధావశాశాలను గూర్చి మాట్లాడేది నాస్తికుడేనని అనడం మాత్రమే మత విశ్వాసంకలవారు ఎక్కడున్నా తమ ప్రభుత్వాలు చేస్తున్నది తప్పని ఖండితంగా బాహాటంగా చెప్పాలని ఆయన అన్నారు.

ఆధ్యాత్మిక చింతన గలవారికి ఆత్మబలం ఉంటుందని, మూలసూత్రాలకు భిన్నమైన దానిని వారు బాహాటంగా ఖండించ గలుగుతారనికూడ ఆయన అన్నారు.


**మెడికల్ రిజిస్ట్రేషన**

గవర్నమెంట్ OF WEST BENGAL వారి మెడికల్ రిజిస్ట్రేషన్ పరీక్షలు లేకుండా సులభముగా పొందవచ్చును. వివరములకు 50 ఎన్.పి. పంపండి.

**డా. డి. హనుమంతరావు**
R. M. P.
1767 మహంకాళి స్ట్రీట్
సికింద్రాబాద్.
(R-1026)


## జిల్లా అధికారులుగా ఐ. ఎ. యస్. అఫీసర్ల నియామకం

### రాష్ట్రాలకు కేంద్రం వివరణ

న్యూఢిల్లీ, జూన్ 14 (పి టి.ఐ)

సాధారణంగా ఆరు ఏడు సంవత్సరములు సర్వీసు అయిన తరువాత ఐఎఎస్ అధికారులకు ఒక జిల్లా అఫీసరు అధికారం యివ్వాలని యూనియన్ హోంమంత్రిత్వశాఖ రాష్ట్రప్రభుత్వాలకు సూచించింది.

శ్రీ వి. టి. కృష్ణమాచారి జిల్లా పరిపాలన రాష్ట్ర అడ్మినిస్ట్రేటివు సర్వీసు అను గురించి వ్రాసిన నివేదికలో విపారను చేశారు.

రాష్ట్రంలో ఐ.ఎ.ఎస్, అధికారులను నియమించటానికి పూర్వం, వారికి కనీసం 18 నెలల వరకైనా రెవిన్యూ, సర్వే, సెటిల్‌మెంట్, లైబ్రరీ వ్యవహారాలలోల శిక్షణ యివ్వాలి.

## పక్షిపక్షాల సమైక్యతకు జనసంఘం హర్షం

అలహాబాద్, జూన్ 14 (పి. టి. ఐ)

దేశంలోని కాంగ్రెసు ప్రతిపక్షాలన్నిటి సమైక్య పరచాలనే భావంతో భారతీయ జనసంఘ్ పక్షిభవించింది:

నిన్నటి నుండి యిక్కడ జరుగుతున్న భారతీయ జనసంఘ కార్యవర్గ సమావేశంలో ప్రతిపక్షాల ఏకీకరణను గురించి యిలా తీర్మానించారు.

"దేశంలోని వివిధ జాతీయ పక్షాల ప్రముఖ నాయకులు, ప్రస్తుతం దేశం ఎదుర్కొన వలసిన ప్రమాదకర పరిస్థితుల దృష్ట్యా, సమఘటిత కృషి చేయవలసిన అగత్యాన్ని ఉద్ఘాటిస్తున్నాయి అయా ప్రముఖ సమస్యలను పరిష్కరించ టానికి శీఘ్రంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకునేటట్టు చేయాలనే సంకల్పంతో జనసంఘ్ పార్టీ ఏకీభవిస్తుంది.

జాతీయ చివత్కర పరిస్థితులలో ఇటీవల ప్రజాసోషలిస్టు పార్టీ భూపాల్ తీర్మానం దృష్ట్యా సహకార భావానికి అవకాశం లేకుండా చేసినందుకు కార్యవర్గము వారు తమ విచారం వెలిబుచ్చారు.

## సవరణ

"ఆంధ్రా హెరాల్డ్ కేసు" అనే శీర్షికలో ఈ నెల 14వ తేదీనాటి పంచికలో ప్రచురితమైన వార్త మొదటి పేరాలో "ఆంధ్రా హెరాల్డ్ ఇంగ్లీషు వార పత్రిక సంపాదకుడు శ్రీ వైద్యుల రమణారెడ్డి" అని పొరపాటున దొర్లినందుకు చింతిస్తున్నాము. ఆ పత్రిక సంపాదకుని పేరు శ్రీ వైద్యుల రమణారావు అని మనించ ప్రార్థన.

# శ్రీ బాసిరెడ్డికి ప్రభుత్వాదేశం

(1వ పేజీ తరువాయి)

కాలం రెండున్నర సంవత్సరాలుగానూ ఈ నిర్ణయం అప్పటి నుండి అమలులోకి వచ్చినట్టుగా పరిగణించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా శ్రీ బాసిరెడ్డి సవాలు చేసారు.

ముందు రాజీనామా చేయవలసిందిగా తనమీద ఆ మీదట తన పదవీకాలం రెండున్నర సంవత్సరాలు నిర్ణయించి ఆ నిర్ణయంలో పూర్వపు తేదీ నుండే అమలులోకి రావాలని ప్రభుత్వం ఆదేశించడానికి, తాను, వారి అధికార వర్గంవారి అభిమతానికి అనుగుణంగా ఒక కంపెనికి వారు ముందు సమకూర్చుకోబోయే ఆస్తులహామీపై కార్పొరేషన్ నుండి కొంత సహాయాన్ని మంజూరు చేయడానికి నిరాకరించడంమినహా మరో నబలయిన హేతువేదీ లేదని శ్రీ బాసిరెడ్డి వివరించారు.

మాజీ శాసనసభ్యుడు కడపజిల్లా పరిషత్తు అధ్యక్షుడు అయిన శ్రీ బాసిరెడ్డి ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ గౌరవ అధ్యక్షుడుగా 1962 డిసెంబర్ 12వ తేదీన నియమితులైనారు. కార్పొరేషన్ డిసెంబర్ 16వ తేదీన రిజిస్టరైన అధికారికంగా తెలకొన్నది. శ్రీయుతులు వి. రామకృష్ణ సోమయాజులు తదితర పారిశ్రామిక పేత్తలు కార్పొరేషన్‌కు అనధికార డైరెక్టర్లు నిబంధనావళికి అనుగుణంగా వదవీ కాలం పూర్తయిన వెంటనే వారు పదవీ విరమణ చేసారు. వారు పదవీ విరమణచేయడంవల్ల ఏర్పడిన ఖాళీలను అప్పటి నుండి ప్రభుత్వం తిరిగి భర్తీచేయనే లేదు.

ప్రస్తుతం శ్రీ బాసిరెడ్డి మరి ముగురు ప్రభుత్వంచేతనియమితైనవారుమాత్రమే డైరెక్టర్లుగా పని చేస్తున్నారు. వారు నలుగురు ఆర్థికశాఖ కార్యదర్శి పరిశ్రమలశాఖ కార్యదర్శి పరిశ్రమల శాఖ డైరెక్టరు మేనేజింగ్ డైరెక్టర్.

### అభిప్రాయ భేదాలు

కార్పొరేషన్ డైరెక్టర్కు, ప్రభుత్వానికి మధ్య రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనికి కార్పొరేషన్ నుంచి సహాయం చేసే విషయమై అభిప్రాయ భేదాలు ఏర్పడినవి. 120 లక్షల రూపాయల ఖరీదుగల సరఫరా చేయనున్న ప్రెంచి సంస్థకు హామీ ఇవ్వవలసిందిగా ఆ కంపెనీ సంవత్సరం క్రితం రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థనను నిరాకరించింది. కార్పొరేషన్ కూడా అదే విధంగా నిర్ణయించింది. తదుపరి ఆ కంపెనీ నిర్వాహకులు మారగా ప్రభుత్వం పూర్వపైఖరిని మార్చుకొని, కంపెనీ వ్యవస్థాపకులు ఫ్యాక్టరీ ధరలో సగభాగం షేర్లరూపంలో సేకరించిన పక్షంలో పైనపేర్కొన్న హామీ ఇవ్వవచ్చునని ప్రభుత్వం కార్పొరేషన్ సిఫార్సు చేసింది. నిర్ణీతకాలంలోగా ఈ [illegible] జాలమని కంపెనీ తిరిగి ప్రభుత్వానికి నివేదించుకోగా తాము పూర్వం విధించిన మరకును తొలగించి, హామీకోసం ఈ కంపెనీ పెట్టుకున్న దరఖాస్తును బలవరచవలసిందిగా ప్రభుత్వం అధికార డైరెక్టర్లను ఆదేశించింది.

అధ్యక్షుని అనుమతి లేకుండానే మేనేజింగ్ డైరెక్టరు ఏప్రిల్ 24 న కార్పొరేషన్ సమావేశాన్ని ఏర్పాటు చేయడమే కాక సమావేశం విషయం అధ్యక్షునికి టెలిగ్రామ్ ద్వారా తెలియచేసినట్టు శ్రీ బాసిరెడ్డి పేర్కొంటున్నారు. ఈ టెలిగ్రామ్ ఏప్రిల్ 22వ అందగా స్వల్ప వ్యవధితో తెలిపినందున సమావేశానికి హాజరు కాజాలని అధ్యక్షుడు టెలిగ్రామ్ ద్వారా సమాధానమిచ్చారు. సమావేశం ఎజెండాకూడా టెలిగ్రామ్‌లో పేర్కొనలేదు. అయితే డైరెక్టర్లుసమావేశమైనారనీ సహాయానికై ఆ కంపెనీ పెట్టుకొన్న దరఖాస్తును ఆమోదించాలని నిర్ణయించారనీ తనకు తెలిసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ విషయం తెలిసిన మీదట ఏప్రిల్ 29 న చైర్మన్ తిరిగి సమావేశాన్ని ఏర్పాటుచేసారు. పూర్వపు సమావేశం క్రమ విరుద్ధమని అంగీకరించినవిషయాన్ని రికార్డుచేయడం జరిగింది. అయినప్పటికీ ఈ సమావేశంలో ఆ కంపెనీ దరఖాస్తును ఆమోదించాలని మెజారిటీ ఓటుల నిర్ణయం గైకోవడం జరిగింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటు చేసింది అధ్యక్షుడు మాత్రమే.

ఇప్పటి కంపెనీకి 120 లక్షల రూపాయలమేరకు హామీ లభించడమే కాక. మరి 30 లక్షల రూపాయల మేరకు షేర్లకు పూచీకూడా ఇవ్వనున్నది.

## రాజీనామా చేయాలని ఆదేశం

ఆమీదట కొలది దినములకు, కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డును పునర్నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించిందని చైర్మన్ పదవికి రాజీనామా చేయవలసిందని కోరుతూ శ్రీ బాసిరెడ్డికి పరిశ్రమల శాఖ డెప్యూటీ సెక్రటరీ లేఖవ్రాశారు. రాజీనామా చేయడానికి శ్రీ బాసిరెడ్డి నిరాకరించినమీదట ఆయన పదవీకాలాన్ని రెండున్నర సంవత్సరాలుగా నిర్ణయించి, అది వెనుకటి నుండే అమలులోకి వచ్చినట్టుగా పరిగణించాలని ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

## శ్రీ బానోజీరావుకు చైర్మన్ పదవి లభించే సూచన

కాసనసభ్యుడు శ్రీ వి. వి. భానోజీరావు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులు కావడం సంభవమని తెలుస్తున్నది.


**గురుకుల్**
**రెసిడెన్షియల్ హైస్కూలు**
**ఘట్‌కేసర్**

హైదరాబాదుకు సమీపంలోవున్న ప్రభుత్వ పరిగణనపొందిన స్కూలు ఇది. యోగ్యతలు, శిక్షణపొందిన ఉపాధ్యాయులను కలిగినది. హెచ్. ఎస్. సి. తరకు హిందీ తెలుగు భాషలలో బోధన చేయబడును. సరళైన శాకాహార భోజనంతో వసతి ఏర్పాటుచేయబడును. సమంజసమైనరుసుము సీట్లు కొద్దిగానే వున్నాయి.

వివరాలకు :
శ్రీ పండిట్ నరేంద్రజీ
అర్యప్రతినిధిసభ, హైదరాబాద్
(A.A.)



**ఆఖరి వారం !**
అనుపమ వారి
**ఈడు జోడు**
జగ్గయ్య, జమున, గుమ్మడి. రమణారెడ్డి, సూర్యకాంతం, హేమలత, మణిమాల
కమల్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్ | శ్రీరామా వరంగల్
ఆటల సమయాలు : 2-30 6.00, 9 30
—పూర్ణా రిలీజ్—



**మ్యునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్**
**ప్రకటన**
**(1955 హైదరాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్ల చట్టంలోని 588 వ సెక్షను క్రింద)**

ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ఈ ప్రకటన ప్రకటించబడే తేదీనుంచి ఆరువారాల తర్వాత జరుపబడే సమావేశంలో దిగువ తెలిపిన చిత్తు నియమావళి (డ్రాఫ్ట్ బైలాస్)ని పరిశీలించడానికి మ్యునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ నిశ్చయించింది.

ఎవరైన సదరు నియమావళి విషయంలో సలహాలను ఇవ్వదలచినట్లయితేను లేక సదరు నియమావళిలో వేటికైనా ఆక్షేపణ ఉన్నట్లయితేను వాటిని వ్రాతపూర్వకంగా హైదరాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్ కమిషనరు వారికి సమావేశం జరిగేలోగా సమర్పించాలి.

**చిత్తు నియమావళి**

112వ సెక్షనుయొక్క 21వ క్లాజుతో చదువబడే 588వ సెక్షనులోని 48వ చట్టంక్రింద పూలతొట్టెలను కావాలంటు కోరేవారికి సప్లయి చేయడాన్ని క్రమబద్ధం చేసే చిత్తు నియమావళి :

1. మ్యునిసిపల్ కార్పొరేషన్ సర్సరీనుంచి పూలతొట్టెలను పొందగోరేవారు సిటీ ఇంజనీరు వారికి వ్రాతపూర్వకంగా దరఖాస్తును పంపి వంద పూలతొట్టెలకు రోజుకు రు. 10/– చొప్పున అడ్వాన్సును చెల్లించాలి.
2. వంద పూలతొట్టెలకు సెక్యూరిటీగా రు. 25/– ను అడ్వాన్సును చెల్లించమనే అధికారం సిటీ ఇంజనీరు వారికి వదిలిపెట్టబడింది. ఆ పూల తొట్టెలు సరిగా ఉన్నట్లయితే, వాటిని వాపసు చేసిన తర్వాత పైకం కూడా వాపసు చేయబడుతుంది. పూలతొట్లలో వేటికైనా నష్టం కలిగితే ఆ మొత్తాన్ని సెక్యూరిటీ మొత్తంలో నుంచి కాబట్టబడుతుంది.
3. ప్రభుత్వ శాఖలు వారు అడిగినట్లయితే పైన తెలిపిన 2వ నెంబరు క్లాజు ప్రకారం పూలతొట్టెలకు సెక్యూరిటీగా అవసరం.
4. పూల తొట్టెలను తమ స్వంత ఖర్చుమీదనే తరలించుకు పోవాలి.
5. పూల తొట్టెలను తమ స్వంత ఖర్చుమీదనే తిరిగి వాపసు చేయాలి, వాటి రక్షణ, భద్రతల విషయంలో తీసుకువెళ్ళినవారిదే బాధ్యత.

(సం) ఎమ్. లోకనాథం
ఐ. ఏ. ఎస్.
కమిషనర్

హైదరాబాద్
తేదీ ; 21–2–1968


# వ్యాపార సరళి

| కొత్తూరు సీతయ్య సుప్త | | |
|---|---|---|
| ఫోన్ : 41255 | | |
| 100 కిలోగా 9ముల తూకం | | |
| శుక్రవారం 14-6-1968 | | |
| పన్నబియ్యం కొ: | 64-00 | 74-00 |
| పన్నబియ్యం పా: | 68-00 | 75-00 |
| దొడ్డు బియ్యం | 50-00 | 52-00 |
| వరంగల్ సూపర్ ఫైన్ | 75-00 | 80-00 |
| అక్కుళ్ళు | 58-00 | 57-00 |
| 14 రెం బి: | 58-00 | 59-00 |
| ఢిల్లీ గోగాలు | 64-00 | 66-00 |
| కల్లా తొన్నలు | 42-00 | 47-00 |
| పర్వతొన్నలు | 82-00 | 88-50 |
| కప్పి – 2 రకం | 83-50 | 87-50 |
| పసుపు | 145-00 | 148-00 |
| పెద్ద కందులు | 64-00 | 58-00 |
| ఎర్ర కందులు | 58-00 | 60-50 |
| పెసలు | 42-00 | 45-00 |
| మినుములు | 70-00 | 79-25 |
| పెసగలు | 44-50 | 46-00 |
| ఉలవలు | 81-00 | 82-00 |
| నెల్లం | 95-00 | 103-00 |
| మిర్చి | 220-00 | 810-00 |
| చింతపండు కొ: | 48-00 | 80-00 |
| ఉల్లిగడ్డ | 28-00 | 27-50 |
| గోధుమలు బ: | 60-00 | 68-00 |
| మక్క గోధుమలు | 50-00 | 54-00 |
| కుసుమలు | 47-00 | 48-00 |
| నువ్